ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
నల్లగొండ fb.com/vaartha
PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
28-9-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 239 పేజీలు : 10+4 వెల : 6.50


అక్టోబర్ 28న సింగరేణి ఎన్నికలు 6లో

17వ రోజుకు అంగన్వాడీల సమ్మె 7లో

## ప్రధాని పర్యటనలో స్వల్ప మార్పులు

**హైదరాబాద్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడి తెలంగాణ పర్యటనలో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. అక్టోబరు 1వ తేదిన రాష్ట్రంలో పర్యటించనున్నారు. అక్టోబరు 1వ తేదిన మధ్యాహ్నం 1.30గంటలకు శంషాబాద్ విమానశ్రయానికి మోడి చేరుకోనున్నారు. అక్కడి నుంచి 1.35గంటలకు హెలికాప్టర్‌లో మహబూబ్‌నగర్ బయలుదేరుతారు.

మధ్యాహ్నం 2.05కి అక్కడికి చేరుకుని 2.15 నుంచి 2.50గంటల వరకు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 3గంటలకు బిజెపి సమరభేరి సభాస్థలికి చేరుకుని 4గంటల వరకు అక్కడే ఉంటారు. సభావేదిక నుంచి తెలంగాణలో ఎన్నికల శంఖారావాన్ని మోడి పూర్తించనున్నారు. సభ అనంతరం హెలికాప్టర్‌లో తిరిగి శంషాబాద్ చేరుకుని అక్కడి నుంచి విమానంలో ఢిల్లీకి వెళ్లనున్నారు. మొదటి షెడ్యూల్ ప్రకారం బేగంపేటకు చేరుకుని అక్కడి నుంచి మహబూబ్‌నగర్ వెళ్లనున్నట్లు బిజెపి నేతలు వెల్లడించారు.



అహ్మదాబాద్‌లోని సైన్స్ సిటీలో బుధవారం ప్రధాని మోడీకి చాయ్ అందజేసిన రోబో

**రోబో 'చాయ్'**

## గ్రూప్-1 ప్రిలిమ్స్ మళ్లీ జరపాల్సిందే

### పరీక్ష రద్దు సబబే అన్న హైకోర్టు డివిజన్ బెంచి

**మొదటిసారి బయోమెట్రిక్ పెట్టి రెండోసారి ఎందుకు చేయలేదు?**

ఇష్టానుసారం వ్యవహరిస్తే ఎలా?

పరీక్షల నిర్వహణలో టిఎస్‌పిఎస్సీ విఫలం

కమిషన్‌ను ప్రక్షాళన చేయాలని పలువురి డిమాండ్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్27:** తెలంగాణ హైకోర్టులో ప్రభుత్వానికి మరోసారి చుక్కెదురైంది. గ్రూప్-1 పరీక్ష రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అప్పీలుకు వెళ్లిన విషయం తెలిసిందే. దీనిపై బుధవారంనాడు విచారణ చేపట్టి హైకోర్టు డివిజన్ బెంచ్... గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దు సబబేనని స్పష్టం చేసింది. గ్రూప్-1 కేసులో సింగిల్ జడ్జి తీర్పును సమర్థించిన హైకోర్టు డివిజన్ బెంచ్... మళ్లీ పరీక్ష నిర్వహించాల్సిందేనని కమిషన్‌కు ఆదేశాలుమ జారీ చేసింది. బయోమెట్రిక్ పెట్టకపోవడానికి తగిన కారణాలను టిఎస్‌పిఎస్సీ చూపలేదని హైకోర్టు తెలిపింది. మొదటిసారి బయోమెట్రిక్ పెట్టి.. రెండోసారి ఎందుకు పెట్టలేదని ప్రశ్నించింది. 8 నెలల్లో ఎందుకు నిర్ణయం మారిందని నిలదీసింది.రాజ్యాంగబద్ధ సంస్థ ఇష్టానుసారం ఎలా వ్యవహరిస్తుందని ఆడిగింది. ఈ నేపథ్యంలో టిఎస్‌పిఎస్సీ అప్పీలను కొట్టివేస్తూ సింగిల్ జడ్జీ తీర్పును సమర్థిస్తూ... గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. కాగా జూన్‌లో నిర్వహించిన గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేస్తూ ఈనెల 23న హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈతీర్పును సవాల్‌చేస్తూ హైకోర్టుడివిజన్ బెంచ్‌ను టిఎస్‌పిఎస్సీ ఆశ్రయించింది. దీనిపై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. పరీక్షల నిర్వహణలో టిఎస్‌పిఎస్సీ విఫలం అయిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. టిఎస్‌పిఎస్సీ రూల్స్ పాటించలేదని, పరీక్షనుసరిగా నిర్వహించలేకపోయిందని మండిపడింది. ఈ మేరకు ప్రభుత్వ పిటీషన్‌ను కొట్టివేస్తూ.. ప్రిలిమ్స్‌ను ≫2

# గణేశ మహానిమజ్జనం నేడే



హైదరాబాద్ నక్లెస్ రోడ్డు ప్రాంతంలో బుధవారం జోరుగా సాగుతున్న నిమజ్జనాలు

### 40 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు

ఉద్రిక్తతకు అవకాశం గల ప్రాంతాలలో సాయుధుల మోహరింపు

పిఒపి విగ్రహాలకు ట్యాంక్‌బండ్ వద్ద అనుమతి లేదన్న అధికారులు

11 రోజులు ఘనంగా సాగిన వేడుకలు నేటితో ముగింపు

**హైదరాబాద్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** జంట నగరాలతో పాటు శివార్లలో గురువారం జరగనున్న గణేష్ నిమజ్జనోత్సవానికి పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏ ర్పాటు చేసింది. ట్రై కమిషనరేట్ల పరిధుల్లో 40 వేల మంది పోలీసులను బందోబస్తు కోసం రంగంలో దించారు. దీంతో పాటు సున్నిత, అతి సున్నిత ప్రాంతాలలో సాయుధ బలగాల ను మోహరించగా డ్రోన్లతో పహారా కోసం ప్రత్యేకంగా డ్రోన్ బృందాల ను నియమించారు. హైదరాబాద్‌లో తొలిసారిగా పిఒపి విగ్రహాలకు ట్యాంకుబం డ్‌లో నిమజ్జనం చేసేందుకు హైకోర్టు ఆదేశాల మేరకు అనుమతిని నిరాకరించారు. దీంతో అప్పర్ ట్యాంక్‌బండ్‌లో పెద్ద విగ్ర హాల ప్రవేశాన్ని పోలీసులు ముందుగానే ని షేధం విధించారు. కాగా నిమజ్జనం సాఫీగాసాగేందుకు వీలుగా టెక్నాలజిని వాడుతున్న పోలీసు శాఖ ట్రై కమిషనరేట్లలో ఆరు లక్షలకు పైగా సిసి కెమెరాల సేవలను వాడుకుంటున్నారు. హైదరాబాద్‌లో గణేష్ ఉత్సవాలు గురువారంతో ముగియనున్నాయి. ఈ నెల 18వ తేదీన మొదలైన గణేష్ వేడుకలు ధూంధాంగా కొనసాగుతుండడం తెలిసిందే. హై దరాబాద్‌తో పాటు సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధుల్లో మూడు లక్షల వరకు విగ్రహాలు ప్రతిష్ఠించడం విదితమే. ఇందులో ఇప్పటి వరకు చిన్న విగ్రహాలతో పాటు ఓ మోస్తరు ఎత్తు కలిగిన విగ్రహాలు రెండు లక్షల వరకు వుండగా వీటిలో 90 శాతం ఇప్పటికే ట్యాంక్‌బండ్‌తో పాటు ఆయా ప్రాంతాలలో గల చెరువులు, కుంటలు, బల్దియా ఏర్పాటు చేసిన కృత్రిమ కొలవుల్లో నిమజ్జనం అయ్యాయి. మిగతా విగ్రహాలు గురువారం నిమజ్జనం కానున్నాయి. ఇందులో మెజారిటీ విగ్రహాలు భారీవే కావడం గమనార్హం. కాగా గురువారం జరిగే నిమజ్జనం కోసం ట్యాంక్‌బండ్‌తో పాటు శివార్లలోని చెరువులు, కుంటల వద్ద ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి కాగా ఈ సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఏర్పాట్లు చేశారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా మెజారిటీ విగ్రహాలు ట్యాంక్‌బండ్‌లోనే నిమజ్జనం అవుతుండడంతో ఇక్కడ అదనపు బలగాలను మోహరించారు. హైదరాబాద్ వరకు వస్తే 28 వేల మంది పోలీసులు బందోబస్తులో వుండగా సైబరా బాద్, రాచకొండ పరిధుల్లో మరో 12 వేల మంది వున్నారు. గణేష్ ఉత్సవాల కోసం పోలీసు, పౌర విభాగాలు ≫2

**హైదరాబాద్‌లో పకడ్బందీగా ట్రాఫిక్ ఏర్పాట్లు** 3లో

## కర్ణాటకకు రండి పథకాల అమలు చూపిస్తాం 7లో

కెసిఆర్, కెటిఆర్, హరీష్, కవితలకు భట్టి ఆహ్వానం

తెలంగాణ వార్‌రూమ్‌ను ప్రారంభించిన మాణిక్

## 'క్వాష్'పై 'సుప్రీం' విచారణ 3కు వాయిదా



**ఐఆర్ఆర్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్ రేపటికి వాయిదా**

**విజయవాడ,సెప్టెంబర్27,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై విచారణను సుప్రీం కోర్టు అక్టోబరు3కు వాయిదా వేసింది.దీనికి ముందు సుప్రీం కోర్టులో అనుహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి.బుధవారం చంద్రబాబు స్పెషల్ లీవ్ పిటిషన్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్వీఎన్‌భట్టీ ధర్మాసనం ముందుకు వచ్చింది.చంద్రబాబు న్యాయవాది సిద్దార్ లూథ్రా అత్యవసంంగా విచారణ చేపట్టాలని ధర్మాసనంకు తెలిపారు.ఈ కేసును విచారించేందుకు జస్టిస్ ఎస్వీ ఎన్‌భట్టి విముఖతను వ్యక్తం చేసారు.నాట్ బిఫోర్‌మీ అంటూ వ్యాఖ్యానించారు.మరో బెంచికి ఈ కేసు మరో బెంచి బదిలీ అయింది,.ఈ విషయాని ్న లూథ్రా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ దగ్గర ప్రస్తావించేందుకు వెళ్ళారు.సీజెఐ ధర్మాసనం కేసును విచారించడానికి అంగీకరించింది.లూథ్రా ధర్మాసనం ఎదుట తన వాదన విన్పిస్తూ కేసు ఈ రోజు లిస్టయినా వాదనలు జరుగలేదని సీజెఐ దృష్టికి తీసుకుని వెళ్ళారు,ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండా అరెస్ట్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని లూథ్రా వాదించారు.17ఏను అనుసరించి గవర్నర్ అనుమతి లేకుండా చంద్రబాబు అరెస్ట్ చేయకూడదన్నారు.17ఏను సవరణ చేయక ముందు ఈ స్కామ్ జరిగిందని సీఐడీ న్యాయవాది లాయర్ రంజిత్ వాదించారు,విచారణ దశలో ఉండగా ఈ కేసును ఎలా క్వాష్ చేస్తామని సిజెఐ చంద్రబాబు న్యాయవాదిని ప్రశ్నించారు.మీరు ఈ కేసులో చంద్రబాబుకు బెయిల్ కోరుకుంటున్నారా? అని ప్రశ్నించారు.తాము బెయిల్ కోరడం లేదని లూథ్రా తెలిపారు.కేసును త్వరగా లిప్ట్ చేయాలనుకుంటున్నామని సీజెఐకి తెలిపారు.చంద్రబాబును సీఐడీ కస్టడీ అడుగుతుందని,దానిలోంచి మినహాయింపు ఇవ్వడంతో పాటు,కేసు క్వాష్ చేయాలని కోరారు.అయితే కేసును ధర్మాసనం విచారిస్తుందని,వారం రోజుల తరువాత విచారణ జరుగుతుందని సీజెఐ స్పష్టం చేసారు.ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ధర్మాసనం ఈ కేసును మరో బెంచికి బదిలీ చేసింది.కోర్టుకు ఇంచుమించు వారం రోజుల శెలవులున్నందున వచ్చే మంగళవారం విచారణ ≫2

# సమఉజ్జీల సమరోత్సాహం!

**హైదరాబాద్, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపిక ఇద్దరు ఔత్సాహిక అభ్యర్థులు సమ ఉజ్జిలు ఉన్న చోట ఎంపిక కసరత్తు అధిష్ఠానంకు అనిశ్చితికిగా మారింది. 27 నియోజకవర్గాల్లో సమ ఉజ్జీలు పోటీ పడుతున్నారు. ఢిల్లీలో స్క్రీనింగ్ కమిటీ వారం రోజుల క్రితం మూడురోజుల పాటు ఈ జఠిల సమస్య పరిష్కారంకు కూలంకశంగా సమీక్షచేసింది. అయినా ఇద్దరు సమఉజ్జీలు పోటీపడే నియోజక వర్గాల్లో ఒక్కరిని గుర్తించలేక సందిగ్ధలో మళ్ళీ మెరుపు సర్వే చేయాలనే నిర్ణయానికి వచ్చారు. సెప్టెంబర్ 29న మెరుపు సర్వే ఫలితాలు సమ ఉజ్జీల భవితవ్యం తేల్చుతుంది. దీనికి తోడు స్క్రీనింగ్ కమిటీలో సభ్యులు కూడా ఇద్దరిలో ఎవరో ఒకరివైపు మద్దతు తెలుపుతుండటంతో ఏకాభిప్రాయం కుదరడంలేదు. స్క్రీనింగ్ కమిటి అభ్యర్థుల ఎంపికకు ప్రధానంగా పార్టీకి అభ్యర్థి చేసిన సేవలు, ఆయనకు ప్రజల్లో ఉన్న ఆదరణ, సామాజికసమీకరణాలు, పోటీలో వుండే ఇతర పార్టీల అభ్యర్థులతో సమానంగా ఎన్నికల బరిలో నిలబడగలిగే సామర్థ్యం మూల్యాంకనం చేయాల్సి వుంటుంది. ఈ ప్రామాణికాలు పాటించాలంటే స్క్రీనింగ్ కమిటీలో సమన్వయం ఉంటే సజావుగా సాగుతోంది. కానీ స్క్రీనింగ్ కమిటీలో ఏకాభిప్రాయం లేకపోవడంతో ఇక స్రీన్కింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్ మెరుపు సర్వే పనిముట్టుతో అభ్యర్థులను ఎంపిక చేయడానికి సన్నద్ధమైనారు.అభ్యర్థుల ఎంపికు ఏఐసిసి గతంలో సర్వేల చేసినా వాటిపై అనేక మందికి అనుమానాలు వున్నాయి. దీనితో తాజాగా మెరుపు సర్వేలతో అభ్యర్థులను ఎంపిక చేయాలని మురళీధరన్ నిర్ణయించారు. మురళీధరన్ మెరుపు సర్వేలు అనేక మంది సీనియర్‌నాయకులను కూడా ఇబ్బంది పాలుచేస్తున్నది. నల్లగొండ జిల్లాలోని ఓ మాజీ మంత్రి తన ఇద్దరు పిల్లలకు టికెట్లు ఇప్పించుకోలేకఅలిగినారు. సూర్యపేటలో మాజీమంత్రి రామిరెడ్డి దామోదర్ రెడ్డి పటేల్ రమేష్‌రెడ్డి మధ్య టగ్‌ఆఫ్‌వార్ నడుస్తున్నది. మాజి టిపిసిసి అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య వ్యతిరేకంగా కొమ్మూరి ప్రతాపరెడ్డికి అనుకూలంగా సర్వేఫలితాలు తయారైనాయి. నాగర్‌కర్నూల్‌లో నాగంజనార్ధన్‌రెడ్డి కుమారుడి, కూచుమళ్ళ రాజశేఖర్‌రెడ్డి మధ్య పోటీ వుంది.మిర్యాలగూడలో కె.రఘువీరారెడ్డి, బి.లక్ష్మారెడ్డిమధ్య పోటీవుంది.ఎల్‌బి నగర్‌లోమల్‌రెడ్డి రామిరెడ్డి, మధుయాష్కీ, అంబర్‌పేట మోతే రోహిత్, నూతి శ్రీకాంత్‌గౌడ్, జూబ్లీహిల్స్‌లో అజారుద్దీన్ పి.విష్ణువర్ధన్‌రెడ్డి, మేడ్చల్ హరివర్ధన్ జంగయ్య ఖైరతాబాద్ రోహన్‌రెడ్డి, విజయారెడ్డి మధ్య నర్సాపూర్ గాలి అనీల్‌రెడ్డి, రాజిరెడ్డి, వనపర్తి మేఘరెడి-చిన్నారెడ్డి, హుస్నాబాద్ పొన్నం ప్రభాకర్ ప్రవీణ్‌రెడ్డి ఇలా 27 నుంచి 31 నియోజకవర్గాల్లో ఇద్దరేసి బలమైన అభ్యర్థులు టికెట్లుకోరుకుంటున్నారు. ఎవరికివారు తగ్గేదేలేఅంటున్నారు. అక్టోబర్ మొదటివారం సిఈసి పరిశీలనచేసి ఒక్కరుమాత్రమే పోటీలోవున్న నియోజకవర్గాలతో పాటు ఈ నియోజవర్గాల జాబితా విడుదల చేసే అవకాశం వుంది.



**ఎంపిక ప్రక్రియలో అపశ్రుతి**

మెరుపు సర్వేతో అభ్యర్థుల ఎంపిక

27 సీట్లలో ఇద్దరేసి బలమైన అభ్యర్థులు

## టెట్ ఫలితాలు విడుదల

### పేపర్-1లో 36.89%, 2లో 15.30% ఉత్తీర్ణత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్27:** అభ్యర్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న తెలంగాణ టెట్ ఫలితాలు బుధవారం ఉదయం విడుదలయ్యాయి. టెట్ కన్వీనర్ రాధారెడ్డి టెట్ ఫలితాలను విడుదల చేశారు. అభ్యర్థులు వెబ్‌సైట్ ద్వారా ఫలితాలను చూసుకోవచ్చు. కాగా ఈనెల 15న రాష్ట్ర వ్యాప్తంగా 2,052 కేంద్రాల్లో టెట్ పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దాదాపు 4,78,055 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. కాగా, పేపర్-1కు 2.26 లక్షలు(84.12) మంది అభ్యర్థులు హాజరయ్యారు. పేపర్-2కు 1.90 లక్షల మంది(91.11 శాతం) హాజరయ్యారు. పరీక్షలు సెప్టెంబర్ 15న జరుగగా సెప్టెంబర్ 20న టెట్ ప్రాథమిక కీని విడుదల చేశారు. సెప్టెంబర్23 వరకు అభ్యర్థుల నుంచి అభ్యంతరాలు స్వీకరించారు. బుధవారం ఫలితాలను వెల్లడించారు. పేపర్-1కు హాజరైన అభ్యర్థుల్లో 36.89 శాతం మంది అర్హత సాధించగా... పేపర్-2లో కేవలం 15.30శాతం మంది మాత్రమే ఉత్తీర్ణత పొందారు. పేపర్2 మాథ్స్,సైన్స్ విభాగంలో 18.66 శాతం, సోషల్ స్టడీస్ విభాగంలో 11.47 శాతం మంది అర్హత సాధించారు. కాగా, టెట్ సర్టిఫికెట్ కాల పరిమితి జీవితాంతం ఉంటుంది. 2022 జూన్‌లో నిర్వహించిన టెట్ పేపర్-1లో 32.68శాతం,పేపర్-2లో 49.64 శాతం మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు. 2016మే నెలలో నిర్వహించిన టెట్‌లో పేపర్-1లో 54.45 శాతం,పేపర్-2లో 25. 04శాతం,2017 జూలై నెలలో నిర్వహించిన టెట్ పేపర్-1లో 57.37శాతం, పేపర్-2లో 19.51 శాతం ఉత్తీర్ణత సాధించారు. కాగా, డిఎస్సీ మార్కుల్లో.. అభ్యర్థులు టెట్‌లో సాధించిన 20 మార్కులను వెయిటేజ్ ఇస్తారు. టెట్ పేపర్-1లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు 1 నుంచి ఐదో తరగతి వరకు బోధించే ఎస్జీటీ ≫2

## తెలంగాణ నేల మునుగుతున్నా.. ఎపికి పట్టదా?

పోలవరం బ్యాక్ వాటర్‌పై ఆగ్రహం

కోర్టుధిక్కరణకు పాల్పడుతున్న ఎపి

**కేంద్ర జలసంఘానికి తెలంగాణ సర్కార్ లేఖ**

**హైదరాబాద్, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త:** పోలవరం బ్యాక్‌వాటర్‌తో తెలంగాణకు చెందిన 954 ఎకరాల భూమి ముంపుకు గురవుతున్నా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నది. ముంపు కారణంగా జనవాసాల్లో ప్రజలు జంతుజాలం అనేక ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ ఈ ఎన్ సి మురళీధర్ కేంద్ర జల సంఘానికి లేఖ రాసి తక్షణమే పోలవరం బ్యాక్ వాటర్ వల్ల సమస్యలు తలెత్తకుండా చూడాలని కోరారు. పోలవరంపై తొమ్మిది అభ్యంతరాలు ఎత్తి చూపినా ఒక్క దానిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పందించడంలేదని ఆయన లేఖలో పేర్కొన్నారు. సిడబ్ల్యుసి పిపిఎ సమావేశాలో ఇచ్చి హామిలు కూడా అమలుచేయడలేదని తెలంగాణ అభ్యంతరాలను పెడచెవినపెడుతున్న ఎపి సర్కార్‌ను సహజ న్యాయ సూత్రాలకు అనుగుణ్యంగా నడుచుకొనేలా మార్గ నిర్ధేశం చేయా లని మురళీ కోరారు.సుప్రీం కోర్టుకు కేంద్రం నివేదించినట్లు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవడంలేదని కంటితుడుపు చర్యలు సరివని ఆయన పేర్కొన్నారు. మరోవైపు మంగళవారం తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి తనంతట తాను 90 టిఎంసిల నీరు కేటాయించుకున్నదని ఎపిప్రభుత్వం కేంద్రజలసంఘం చైర్మన్‌కు లేఖ రాసింది. తెలంగాణకు 90 టిఎంసిల నీరు కేటాయిం చుకునే హక్కు లేదని ఏపి ప్రభుత్వం తెలిపింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో ఎగువ రాష్ట్రాలకు మళ్ళించే 45 టిఎంసిలు పూర్తిగా తెలం గాణకు దక్కుతాయని అనడం కోర్టు దిక్కరణ అని ఆంధ్రప్రదేశ్ జలవన రులశాఖ ఈ ఎన్ సి చీఫ్ సి.నారాయణరెడ్డి ఆరోపిస్తూ లేఖరాశారు. దీనికి ప్రతిగా బుధవారం పోలవరం బ్యాక్‌వాటర్‌విషయంలో తమఅభ్యంతారాలు వినతులను పట్టించుకోవడంలేదని తెలంగాణ ఆక్షేపిస్తూ లేఖా యుద్ధంకు దిగింది.



ప్రపంచ పర్యాటక దినం సందర్భంగా బుధవారం న్యూఢిల్లీలో అవార్డు అందుకుంటున్న రాష్ట్ర పర్యాటక శాఖ ముఖ్యకార్యదర్శి శైలజా రామయ్యర్. పెంబర్తి, చంద్లాపూర్ గ్రామాలకు లభించిన అవార్డులు.



బుధవారం ఇండోర్‌లో జరిగిన 'స్మార్ట్ సిటీల సమ్మేళనం' కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ముకు చిత్రపటాన్ని బహూకరిస్తున్న మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్‌సింగ్

# గ్రూప్-1 ప్రిలిమ్స్ మళ్లీ జరపాల్సిందే

>> మళ్లీ నిర్వహించాలని తీర్పు వెల్లడించింది. ఈసారి అభ్యర్థుల నుంచి బయోమెట్రిక్ తీసుకోవాలని తెలిపింది. ఇదిలా ఉండగా, గతేడాది అక్టోబర్ 16న తొలిసారి ప్రిలిమ్స్ నిర్వహించగా... ప్రశ్నపత్రాల లీకేజీ కుంభకోణం వెలుగు చూడటంతో ఈ పరీక్షను టిఎస్ పిఎస్సీ రద్దు చేసింది. మళ్లీ ఈ ఏడాది జూన్ 11న ప్రిలిమ్స్ నిర్వహించగా... ఈ పరీక్షను కూడా రద్దు చేస్తున్నట్లు తాజాగా హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాలు ఇచ్చింది. దీంతో గ్రూప్-1 ప్రిలిమ్స్ రెండుసార్లు రద్దు అయింది.

**సిబిఐతో దర్యాప్తు చేయించాలి: బల్మూరి వెంకట్**

గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దు చేస్తూ డివిజన్ ఇచ్చిన తీర్పుపై ఎన్ఎస్‌యుఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ స్పందించారు. గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. నిరుద్యోగులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ భరోసా కల్పించలేదని ఆయన ఆరోపించారు. గ్రూప్1 పరీక్షను టిఎస్‌పిఎస్సీ పారదర్శకంగా నిర్వహించలేదని విమర్శించారు. టిఎస్‌పిఎస్సీని రద్దు చేసి... కొత్త బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గ్రూప్-1 నిర్వహించాలని కోరారు. నిరుద్యోగులకు న్యాయం జరిగేంత వరకు కాంగ్రెస్ పోరాటం సాగిస్తుందని హామీ ఇచ్చారు. అర్హత గల నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చే వరకు అండగా ఉంటామని పేర్కొన్నారు. టిఎస్ పిఎస్‌పై సిబిఐ దర్యాప్తునకు ప్రభుత్వం ఎందుకు నిరాకరిస్తోందని ప్రశ్నించారు. మొదటిసారి పేపర్ లీకేజీతో గ్రూప్1 పరీక్ష రద్దు అయిందని... మళ్లీ రెండోసారి కూడా పారదర్శకంగా నిర్వహించక గందరగోళానికి గురి చేశారని కాంగ్రెస్ నేత బల్మూరి వెంకట్ విమర్శించారు.

టిఎస్‌పిఎస్సీ బోర్డుపై నమ్మకం లేక 50వేల మంది రెండోసారి పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు. గ్రూప్1 ప్రిలిమ్స్‌లో అర్హత సాధించలేదని అభ్యర్థులు ఎవరూ కోర్టును ఆశ్రయించలేదన్నారు. బయోమెట్రిక్ లేకుండా పరీక్ష నిర్వహించారని... అయినా టిఎస్‌పిఎస్సీ పట్టించుకోలేదని వాపోయారు. కేవలం యూత్ కాంగ్రెస్ నాయకుడు నర్సింగ్‌ను అభ్యర్థులు అప్రోచ్ అవ్వడంతోనే... కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. తమ తరఫున న్యాయవాది గిరిధరరావు పూర్తి ఆధారాలను అందజేశారని... సింగిల్ జడ్జ్ వద్ద వాదనలు వినిపించడంతో ఏకీభవించి పరీక్షను రద్దు చేశారన్నారు. ఈ విషయంపై సిఎం కెసిఆర్ మీడియా ముందుకు వచ్చిన మాట్లాడాల్సి ఉన్న... ఆ పని చేయలేదన్నారు. డివిజన్ బెంచ్‌కు అపీల్‌కు వెళ్లారు... కానీ మూడోసారి గ్రూప్-1 ప్రిలిమ్స్ నిర్వహించాలని హైకోర్టు సర్కార్‌కు ఆదేశించిందన్నారు. ఇప్పటికైనా టిఎస్ పిఎస్సీ ప్రక్షాళన చేసి పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలని కోరారు.

# టెట్ ఫలితాలు విడుదల

>> పోస్టులకు... పేపర్2లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు 6 నుంచి 8వ తరగతి వరకు బోధించే స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాలకు అర్హులు. కాగా, డిఎస్సీ నోటిఫికేషన్ కూడా విడుదలైంది. నవంబర్ 20 నుంచి 30 వరకు ఉపాధ్యాయ నియామక పరీక్ష జరగనుంది.

ఈ నేపథ్యంలో డిఎస్సీకి సంబంధించి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. అక్టోబర్ నెల 21 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంది.

## లెవీ గడువు పెంచాలని కేంద్రానికి తెలంగాణ లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** గత ఏడాదికి సంబంధించిన లెవీ బియ్యం ఇచ్చే గడువును పొడిగించాలని కేంద్రాన్ని తెలంగాణ సర్కార్ కోరింది. ఈ మేరకు కేంద్ర ఆహార, వినియోగదారుల మంత్రిత్వ శాఖకు లేక రాసింది. లెవీ బియ్యం సరఫరా చేసే గడువు ఈ నెలాఖరుతో ముగుస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని రైస్ మిల్లర్ల నుండి గడువు పొడిగింపుపై రాష్ట్ర సర్కార్‌పై వత్తిడి వస్తోంది. దీంతో లెవీ బియ్యం గడువును మరో మూడు నెలల పాటు అంటే డిసెంబరు నెలాఖరు వరకూ పొడిగించాలని ఆ లేఖలో విజ్ఞప్తి చేసింది. కాగా గత వానాకాలం సీజన్‌లో 65 లక్షల టన్నుల ధన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం సేకరించింది. వీటిని కష్టమ్ మిల్లింగ్ నిమిత్తం రాష్ట్రంలోని రైస్ మిల్లర్లకు అప్పగించింది. ఈ ధాన్యాన్ని కష్టమ్ మిల్లింగ్ చేసిన తదుపరి 67 శాతం బియ్యం వచ్చింది. ఇందులో 43.64 లక్షల టన్నుల బియ్యాన్ని మిల్లర్లు సీఎంఆర్ కింద ఇవ్వాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకూ 20.27 లక్షల టన్నుల బియ్యాన్ని మాత్రమే కేంద్రానికి అప్పగించారు. అదేవిధంగా గత ఏడాది యాసంగి సీజనులో మిల్లర్లకు 66.84 లక్షల టన్నుల ధన్యాన్ని మిల్లింగ్ నిమిత్తం అప్పగించింది. ఇందులో రికవరీ శాతం రేటు 67 శాతం కింద 44.79 లక్షల టన్నుల బియ్యం అప్పగించాల్సి ఉంది. కానీ ఇంత వరకూ 5 లక్షల టన్నులు మాత్రమేసరఫరా చేశారు. గత ఏడాది ఈ రెండు సీజన్లకు సంబంధించిన లెవీ గడువు ముగుస్తుండటంతో దీన్ని పొడిగించాలని లేఖ రాసింది.

## దేశంలో కరోనా తాజా కేసులు 47

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గం టల్లో దేశవ్యాప్తంగా 47 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49, 98,650కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66,153మంది కోలుకోగా 466 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,031కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది.

```
SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:27/09/23

DAY - SINGAM SERIES  Dr No:206
1st Prize Rs.100000/- 944138
2nd Prize Rs.7000/- 44042
3rd Prize Rs.3500/-
07894 14492 34053 42668 46360
47492 49797 59811 61618 68977
4th Prize Rs.200/-
1522 2584 2690 3321 3876 4827 7799
8310 9054 9266
5th Prize Rs.100/-
2546 3378 5165 5306 5398 6488 7813
8166 8369 8774
6th Prize Rs.50/-
0011 1845 3050 4652 5738 6968 9173
0049 1851 3062 4724 5741 7109 9197
0065 1879 3218 4888 5751 7215 9292
0170 1898 3441 5108 5866 7241 9452
0296 2084 3653 5147 5958 7440 9460
0436 2138 3816 5154 6230 7450 9634
0497 2280 3911 5208 6394 7803 9711
0557 2705 3914 5248 6483 7809 9763
0610 2713 4145 5324 6555 8507 9794
0978 2851 4238 5383 6596 8585 9817
1022 2862 4289 5474 6707 8604
1072 2889 4470 5571 6725 8625
1103 2891 4473 5585 6905 8992
1446 3009 4533 5621 6918 9067
1623 3020 4564 5655 6928 9164

DAY - KUIL SERIES  Dr No:206
1st Prize Rs.100000/- 429288
2nd Prize Rs.7000/- 35241
3rd Prize Rs.3500/-
02228 17535 28610 31450 32326
33535 42218 45729 56869 90567
4th Prize Rs.200/-
2652 3101 3574 4268 6788 8321 8427
8936 9063 9273
5th Prize Rs.100/-
0182 0386 1322 1926 3481 4501 6197
8384 8842 9966
6th Prize Rs.50/-
0073 1788 3404 5796 6791 7904 9174
0390 1990 3946 5859 6905 7955 9259
0438 2025 4243 5868 6995 8226 9318
0532 2263 4254 5881 7126 8262 9416
0534 2290 4382 5990 7220 8277 9458
0543 2317 4466 6046 7224 8365 9666
0724 2654 4473 6199 7258 8404 9718
0829 2718 4639 6214 7311 8519 9954
0977 2804 4785 6223 7465 8520 9961
1205 2855 4881 6333 7484 8555 9963
1293 2870 5039 6335 7561 8665
1310 2943 5066 6345 7582 8683
1587 3126 5255 6382 7623 8717
1688 3308 5545 6491 7628 8903
1730 3390 5657 6751 7829 8938
```

```
ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:27/09/23

DAY - ROSA SERIES  Dr No:206
1st Prize Rs.100000/- 847990
2nd Prize Rs.7000/- 24253
3rd Prize Rs.3500/-
42358 49887 56569 66117 66736
71982 75369 81394 84933 89563
4th Prize Rs.200/-
2656 3696 4339 5144 8288 8542 8793
8799 9966 9971
5th Prize Rs.100/-
0145 1417 2515 2889 3333 4135 7536
7949 9290 9478
6th Prize Rs.50/-
0407 1188 2798 4269 6076 7424 8987
0552 1295 2887 4297 6119 7780 9030
0564 1345 3137 4351 6150 7925 9050
0566 1378 3169 4445 6205 7962 9203
0599 1387 3482 4684 6223 7964 9264
0627 1665 3575 4697 6442 8025 9438
0751 1696 3602 5061 6445 8158 9442
0760 1724 3605 5120 6464 8221 9646
0762 1795 3744 5152 6535 8324 9847
0769 1868 3760 5197 6591 8346 9892
0831 2034 3772 5262 6628 8467
0952 2309 3966 5272 6815 8607
0995 2405 4063 5522 6831 8742
1061 2508 4087 5670 7227 8860
1074 2773 4218 6006 7250 8953

DAY - DEAR SERIES  Dr No:206
1st Prize Rs.100000/- 579566
2nd Prize Rs.7000/- 94516
3rd Prize Rs.3500/-
01924 02303 05832 55310 60107
65527 70011 72550 82211 84899
4th Prize Rs.200/-
1614 3509 4090 4165 5286 5453 5806
6593 9267 9772
5th Prize Rs.100/-
1171 2825 5574 5729 6118 6178 6895
7648 8511 9937
6th Prize Rs.50/-
0004 1542 2669 4297 5906 7466 9222
0007 1546 2779 4310 5945 7475 9272
0047 1707 2946 4336 6062 7527 9542
0149 1805 3266 4458 6111 7654 9567
0558 1952 3276 4489 6221 7675 9568
0736 2004 3358 4676 6348 7807 9625
0763 2020 3515 4892 6529 8284 9640
0921 2181 3558 5078 6681 8319 9667
0961 2238 3724 5098 6686 8596 9808
1123 2326 3738 5116 6749 8651 9854
1188 2353 3919 5145 6918 8666
1228 2410 3956 5252 6938 8700
1287 2465 3981 5332 6941 8760
1414 2508 4169 5494 7108 8765
1529 2561 4223 5774 7416 9105
```

```
THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:27/09/23

DAY - THANGAM SERIES  Dr No:206
1st Prize Rs.100000/- 317650
2nd Prize Rs.7000/- 02509
3rd Prize Rs.3500/-
05591 21718 58850 64956 69462
74777 83326 92253 95682 98355
4th Prize Rs.200/-
0396 1122 1777 2001 3986 4696 5807
6830 8304 9639
5th Prize Rs.100/-
3011 4524 4795 6387 6446 6483 6694
6719 8887 9005
6th Prize Rs.50/-
0104 2017 2991 4831 6344 7752 8788
0159 2058 3218 4843 6351 7787 8972
0195 2115 3335 4924 6462 7805 9047
0328 2243 3447 4993 6754 7955 9273
0406 2329 3594 5008 6825 7969 9287
0492 2366 3727 5331 6865 7999 9401
0602 2435 3764 5560 6869 8123 9587
0692 2660 4155 5586 6900 8250 9690
0706 2692 4171 5666 6967 8289 9781
0863 2745 4221 5761 7324 8391 9855
1201 2848 4455 5838 7423 8416
1513 2881 4517 6045 7428 8509
1616 2922 4523 6077 7551 8540
1737 2961 4556 6247 7557 8548
1843 2964 4661 6251 7693 8641

DAY - VAIRAM SERIES  Dr No:65
1st Prize Rs.50000/- 218603
2nd Prize Rs.7000/- 75132
3rd Prize Rs.3500/-
07366 12593 14624 28754 34483
38716 39252 66572 75337 92666
4th Prize Rs.200/-
0124 0660 1158 2379 2599 3221 4273
4541 4795 7996
5th Prize Rs.100/-
2227 2358 2370 3307 4903 5548 5663
6263 6891 8763
6th Prize Rs.50/-
0017 1241 2951 4516 5993 8042 9475
0044 1441 3103 4569 6356 8139 9536
0047 1486 3185 4748 6426 8180 9581
0140 1669 3242 4760 6474 8345 9657
0172 1742 3337 4834 6624 8597 9732
0415 1766 3504 4859 6684 8663 9803
0491 1795 3625 5042 6878 8705 9861
0560 1796 3762 5329 6941 8852 9871
0787 2178 3824 5399 7245 8930 9875
0910 2222 3835 5560 7334 9163 9982
1010 2265 4001 5582 7416 9213
1057 2350 4016 5619 7623 9223
1189 2474 4063 5852 7683 9280
1193 2521 4271 5863 7707 9342
1229 2662 4507 5919 7929 9463
```

```
NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:27/09/23

DAY - NALLANERAM SERIES  Dr No:206
1st Prize Rs.50000/- 228132
2nd Prize Rs.7000/- 28676
3rd Prize Rs.3500/-
11459 19001 20180 25088 25840
44115 55037 64825 75981 79408
4th Prize Rs.200/-
0428 1484 1862 2638 2941 4010 4655
6755 7965 8510
5th Prize Rs.100/-
0210 1888 2550 2726 3694 4578 5847
7727 9525 9863
6th Prize Rs.50/-
0069 1401 2860 4579 6174 7337 9005
0108 1408 2981 4611 6320 7460 9185
0111 1535 3145 4743 6400 7674 9443
0236 1579 3213 5236 6518 8035 9610
0326 1778 3408 5471 6703 8102 9654
0334 1898 3434 5476 6789 8143 9656
0349 2002 3460 5514 6977 8152 9795
0465 2046 3474 5527 7072 8252 9802
0471 2250 3660 5583 7123 8474 9821
0516 2311 3873 5588 7175 8482 9929
0749 2391 4182 5655 7181 8550
0944 2562 4250 5683 7187 8617
1004 2614 4264 5931 7189 8826
1100 2812 4347 5954 7251 8851
1352 2830 4449 5970 7323 8990

DAY - MANI SERIES  Dr No:65
1st Prize Rs.50000/- 386985
2nd Prize Rs.7000/- 59004
3rd Prize Rs.3500/-
10415 17461 21125 40000 50462
58011 59308 60858 74047 82624
4th Prize Rs.200/-
1885 1919 2757 4202 4463 4600 4633
5669 7222 8600
5th Prize Rs.100/-
0589 0742 3048 3944 4000 4543 5029
5525 7994 8203
6th Prize Rs.50/-
0118 2279 3528 4987 6202 7408 8691
0278 2516 3669 5011 6345 7413 8782
0352 2541 3913 5069 6661 7465 9024
0788 2601 4003 5126 6719 7674 9278
0943 2648 4028 5222 6796 7774 9314
1195 2680 4101 5416 6920 7813 9439
1442 2803 4119 5493 7006 7963 9538
1480 2821 4538 5503 7060 7977 9720
1573 2960 4619 5556 7084 8054 9893
1624 3145 4664 5597 7086 8347 9926
1829 3203 4695 5923 7114 8467
2056 3258 4721 6004 7115 8505
2093 3269 4782 6141 7244 8510
2094 3326 4803 6145 7249 8525
2145 3419 4892 6194 7386 8572
```

```
KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:27/09/23

DAY - KUMARAN SERIES  Dr No:206
1st Prize Rs.50000/- 736445
2nd Prize Rs.7000/- 28292
3rd Prize Rs.3500/-
12779 16850 34019 55748 61930
70995 84676 86018 87683 88601
4th Prize Rs.200/-
0883 1562 4428 6203 6998 7736 8694
9075 9127 9490
5th Prize Rs.100/-
1110 2912 4704 5056 5450 6080 7563
8518 8799 9114
6th Prize Rs.50/-
0120 1880 3724 4979 6515 7737 9222
0183 1916 3725 5130 6566 7756 9290
0607 1920 3744 5199 6737 7858 9325
0651 1970 3765 5262 6864 8044 9657
0744 2061 3784 5359 6910 8123 9685
0784 2256 3814 5556 7216 8152 9690
0833 2264 3839 5591 7234 8153 9767
0984 2269 3840 5693 7322 8264 9835
1232 2716 3853 5756 7373 8492 9931
1312 3079 3931 5758 7472 8527 9995
1376 3085 4362 5844 7523 8584
1408 3245 4466 6126 7573 8682
1450 3352 4475 6254 7616 8710
1652 3368 4598 6311 7648 8854
1792 3412 4668 6396 7732 8988

DAY - VISHNU SERIES  Dr No:206
1st Prize Rs.50000/- 564341
2nd Prize Rs.7000/- 38916
3rd Prize Rs.3500/-
01464 10768 11511 15300 20918
26393 30650 30986 44857 52822
4th Prize Rs.200/-
2474 3360 4024 6402 6625 6687 6820
7901 9273 9614
5th Prize Rs.100/-
0395 1889 1929 2209 2656 3924 6267
6602 8189 8398
6th Prize Rs.50/-
0058 1222 2645 4671 6017 7536 8199
0123 1236 2762 4713 6048 7612 8202
0232 1397 3025 4740 6090 7821 8393
0343 1565 3079 4750 6247 7829 8407
0492 1647 3440 4886 6252 7883 8437
0596 1688 3465 4894 6254 7891 8446
0850 1753 3776 4920 6311 7939 8961
0853 1813 3902 4963 6388 7952 9040
0866 1823 4082 4974 6409 8011 9581
0895 1840 4198 5145 6424 8067 9957
0945 1869 4349 5400 6600 8072
0975 1953 4359 5430 6641 8089
1102 1970 4528 5498 6957 8111
1110 2439 4565 5683 7224 8149
1155 2530 4645 5821 7346 8162
```

```
SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:27/09/23

SWARNALAXMI SERIES  Dr No:206
1st Prize Rs.50000/- 965482
2nd Prize Rs.7000/- 98440
3rd Prize Rs.3500/-
19291 21198 32479 43142 43795
54230 54407 76233 76738 87329
4th Prize Rs.200/-
1315 1736 2659 2958 3797 4301 4788
6070 7641 9180
5th Prize Rs.100/-
0241 5090 5549 5707 5897 7063 7468
8700 9540 9626
6th Prize Rs.50/-
0080 1026 2641 4382 5975 7865 9008
0206 1270 2877 4622 6029 8060 9087
0276 1311 2887 4659 6106 8106 9164
0319 1536 2912 4669 6294 8189 9359
0362 1590 2924 4792 6456 8247 9504
0544 1663 2976 4819 6516 8347 9665
0611 1898 2985 5063 6873 8539 9741
0623 2153 2999 5195 6936 8556 9837
0701 2242 3275 5354 7056 8571 9913
0740 2301 3287 5432 7120 8604 9945
0785 2416 3483 5525 7144 8606
0841 2422 3953 5527 7151 8676
0954 2439 4184 5545 7287 8722
0998 2456 4232 5566 7381 8781
1018 2556 4255 5944 7637 8915

DAY - LION SERIES  Dr No:65
1st Prize Rs.50000/- 153704
2nd Prize Rs.7000/- 97763
3rd Prize Rs.3500/-
18449 29714 31595 31921 42837
64172 64792 75538 86219 86929
4th Prize Rs.200/-
3326 4451 5830 5889 6204 6622 6725
6762 7799 8942
5th Prize Rs.100/-
1006 1129 2047 2242 2521 2554 4739
4773 6574 9016
6th Prize Rs.50/-
0075 1964 3610 4674 6131 7740 8906
0186 2147 3663 4680 6143 7762 9012
0463 2349 3694 4705 6147 7872 9039
0779 2389 3749 4733 6158 7938 9079
0916 2414 3791 4858 6244 8019 9226
1016 2501 3798 5016 6317 8053 9460
1022 2652 3911 5076 6421 8054 9473
1063 2694 3934 5162 6444 8111 9556
1223 2718 4142 5263 6598 8248 9576
1364 2747 4146 5267 6751 8345 9759
1424 2831 4188 5280 6754 8372
1483 2880 4305 5296 6879 8418
1786 2946 4426 5386 7291 8601
1826 3195 4477 5417 7330 8693
1929 3386 4579 5514 7646 8863
```

# గణేశ మహానిమజ్జనం నేడే

>> నెలన్నరగా ఏర్పాట్లు చేయడం విశేషం. ట్యాంక్‌బండ్‌లో గురువారం నాటి చివరి రోజు నిమ జ్జనంలో 25 వేల విగ్రహాలు వచ్చే వీలుందని అధికారులు అంచనా వేయసాగారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం పిఒపి విగ్రహాలకు టా ్యంక్‌బండ్‌లో నిమజ్జనానికి అనుమతి లేనందున నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ మార్గలలో ఏర్పాటు చేసిన కృత్రిమ కొలనుల్లో నిమజ్జనానికి ఏర్పాట్లు చేశారు. దీంతో పాటు జంట నగరాలు, శివార్లలో బల్దియా ఆధ్వర్యంలో 150 వరకు కృత్రిమ నీటి కొలనులు ఏర్పాటు చేయడంతో ఇక్కడ కూడా పెద్ద సంఖ్యలో విగ్రహాలను నిమజ్జనం చేయసాగా రు. గణేష్ నిమజ్జనం ప్రధాన ఊరేగింపు బాలాపూర్ రాచకొండ పరిధిలో వుండగా అక్కడి నుంచి ట్యాంక్‌బండ్ వరకు వున్న 19 కిలోమీటర్ల మార్గంలో 500కు పైగా సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. ఇక గణేష్ బందోబస్తు కోసం నగరంలోని అన్ని మార్గాలు కలిపి 120 కిలో మీటర్ల దూరంగా నిర్ణయించారు. ఈ క్రమంలో అన్నిచోట్ల పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. నిమజ్జనంలో ఈసారి ప్రజల భాగస్వామ్యం, స్వచ్ఛంద సేవకుల సేవలను పెంచారు. ఇక గణేష్ విగ్రహాల తరలింపు సవ్యంగా సాగేందుకు సిసి కెమెరాలను, టెక్నాలజినివ వాడుతున్నారు. దీనివల్ల ముఖ్యమైన విగ్రహాల వద్ద జరిగే అన్ని కార్యక్రమాలను బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ రూం నుంచి నిరంతరం పరిశీలించేం దుకు వీలుంటుంది. బందోబస్తు కోసం రంగంలో దిగిన 28 వేల మంది పోలీసులను జోన్ల వారిగా కేటాయించారుమని, నగరం లో 18 జంక్షన్లను కీలకమైనవిగా గుర్తించారు. ఇక్కడ సాయుధ బలగాలను మొహరించారు. ఇదే సమయంలో జంట నగరాలు, శివార్లలో బందోబస్తును నిరంతరం ప ర్యవేక్షించేందుకు ఆరు లక్షలకు పైగా సిసి కెమెరాల సేవలను వాడుకోనున్నారు. కాగా గురువారం నాటి నిమజ్జనంలో ట్యాంక్‌బండ్‌లో మొత్తం మీద 25 వేల విగ్రహాలు నిమజ్జం అయ్యే వీలుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక నిమజ్జనం వేళ డిజెలను నిషేధిం చగా, మద్యం తాగి ఎవరూ రావద్దని, ఇలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఇదే సమయంలో పేలుడు పదార్థాలను గుర్తించేందుకు ప్ర త్యేకంగా శిక్షణ పొందిన జాగిలాలను, ఆపదలో వున్న వారిని రక్షించేందుకు గజ ఈతగాళ్లను రంగంలో దించారు. ఎవరికైనా ఏమైనా జరిగితే వెంటనే వైద్య సేవలందిం చేందుకు పలుచోట్ల అంబులెన్స్‌లు సిద్ధంగా వుంచారు. ఆక తాయిల భరతం పట్టేందుకు షీ బృందాలను రంగంలో దించారు. ఖైరతాబాద్ వినాయక విగ్రహం ఈసారి కూడా త్వరగానే నిమజ్జనం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకున్నారు.

**రెండు రోజుల పాటు మద్యం, కల్లు అమ్మకాలు బంద్**

ఇదిలావుండగా గణేష్ నిమజ్జనం పురస్కరించుకుని జంట నగరాలు, శివార్లలో రెండు రోజుల పాటు మద్యం, కల్లు అమ్మకాలను నిలిపివేస్తూ సర్కారు ఆదేశాలు జారీ చేసింది. గురువారం ఉదయం ఆరు గంటల నుంచి శుక్రవారం సాయంత్రం ఆరు గంటల వరకు మద్యం, కల్లు అమ్మకాలు చేయరాదు. మద్యం దుకాణాలు, కల్లు కాంపౌండ్లు, బార్ అండ్ రెస్టారెంట్లు, పబ్‌లు, మిలటరీ క్యాన్‌టీన్లు, స్టార్ హోటళ్లకు కూడా ఈ నిషేధం వర్తిస్తుందని సర్కారు జారీ చేసిన ఉత్తర్వులో వుంది.



బుధవారం అహ్మదాబాద్‌లోని రోబోటిక్స్ గ్యాలరీని సందర్శించిన ప్రధాని మోడీ

# ప్రధానికి 'రోబో' చాయ్

## అహ్మదాబాద్‌లోని రోబోటిక్స్ గ్యాలరీలో అపురూప సన్నివేశం

**గాంధీనగర్, సెప్టెంబరు27:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ తన సొంతరాష్ట్రం గుజరాత్‌లో పర్యటిస్తున్నారు. వైబ్రంట్ గుజరాత్ సమ్మిట్ 20వ వార్షికోత్సవం సందర్భంగా అహ్మదాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రోబోటిక్స్ గ్యాలరీని ఆయన వీక్షించారు.

ఈ సందర్భంగా ఆ గ్యాలరీలో ప్రదర్శించిన ఓ రోబో మోడీకి చాయ్ ఇచ్చింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను ప్రధాని సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. గుజరాత్ సైన్స్ సిటీలో రోబోటిక్స్ గ్యాలరీ ఎంతగానో ఆకట్టుకుంది. రోబో మాకు చాయ్ ఇచ్చిన ఫొటోను మిస్ అవ్వొద్దు అని మోడీ ఆ ఫొటోలకు క్యాప్షన్ ఇచ్చారు. ఈ గ్యాలరీలో అధునాతన రోబోలను ఆసక్తిగా తిలకించిన ప్రధాని వాటిని తన ఫోన్లో ఫొటోలు తీసుకున్నారు. 2003లో గుజరాత్‌కు మోడీ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ వైబ్రంట్ గుజరాత్ తొలి సదస్సు జరిగింది. నాటి సంగతులను మోడీ ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఈ తొలి సదస్సు జరిగినప్పుడు అప్పటి కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులెవరూ సమావేశాలకు రాలేదు. నేను అభివృద్ధి గురించి ఆలోచిస్తే వారు రాజకీయాలు చూశారు అంటూ పరోక్షంగా కాంగ్రెస్‌ను విమర్శించారు.

# 'క్వాష్'పై 'సుప్రీం' విచారణ 3కు వాయిదా

>> జరిగే అవకాశాలున్నాయి. కాగా అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చం ద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో విచారణ ఈ నెల 29 వాయిదా పడింది.ఆ రోజు మధ్యాహ్నం ఈ కేసుపై విచారణ జరుగుతుంది.ఈ చంద్రబాబు బెయిల్ పిటీషన్‌పై బుధవారం జరిగిన విచారణలో సీఐడీ తరపున ఏజీ శ్రీరామ్ వాదనలు విన్పించారు.చంద్రబాబుకు ముందస్తు బెయిల్ ఇవ్వడం సరికాదని,అలా చేస్తే ఆయన సాక్ష్యాధారాలను తారుమారు చేసే అవకాశం ఉందని వివరించారు.రాజధాని నగరానికి సంబందించిన మాస్టర్ ప్లాన్ డిజైనింగ్, ఇన్నర్ రింగ్ రోడ్డు ,దాన్ని అనుసంధానించే రహదారుల ఎలైన్‌మెంట్‌లో అక్రమాలు చోటు చేసుకున్నాయని వైకాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే ఆళ్ళ రామ కృష్ణారెడ్డి 2022 ఏప్రిల్ 27న ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అదే ఏడాది మే 9న సీఐడీ పలువురిపై కేసు నమోదు చేసింది.చంద్రబాబును మొదటి నిందితుడిగా పేర్కొంది. ఈ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని చంద్రబాబు హైకోర్టులో నిటిషన్ వేసారు.చంద్రబాబు తరపున వర్చువల్‌గా సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్ద లూథ్రా ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు పూర్వాపరాలను హైకోర్టు దృష్టికి తెచా ్చరు. రాజకీయ కారణాలతోనే కేసు నమోదు చేసారని వివరించారు.తమ క్లయింట్‌ను ఇతరులపైన ఉద్దేశం పూర్వకంగానే సీఐడీ కేసులు నమోదు చేస్తోందన్నారు.ఈ కేసులో చంద్రబాబుకు ముందస్తు బెయిల్ ఇవ్వాల్సి న అవసరాన్ని వివరించారు.అయితే ఈ కేసును వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది.

**ఎసిబి కోర్టులో 4కు వాయిదా**

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు బెయిల్.ఆయనను కస్టడీకి కోరుతూ సీఐడీ దాఖలు చేసిన పిటిషన్లను విజయవాడ ఏసీబీ న్యాయస్ధానం అక్టోబరు4వ తేదికి వాయిదా వేసింది.వీటితో పాటు చంద్రబాబును అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు,ఫైబర్‌నెట్ కేసుల్లో పీటీ వారెంట్లుపై విచారణకు అనుమతిని కోరుతూ సీఐడీ దాఖలు చేసిన పిటిషన్లను అదే రోజుకు వాయిదా వేసింది.చంద్రబాబు స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ అయ్యారు.ఆయన ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలు రిమాండ్‌లో ఉన్నారు.అక్టోబర్5 వరకు ఆయనకు ఏసీబీ విజయవాడ కోర్టు రిమాండ్‌కు ఆదేశించింది.ఈ కేసులో చంద్రబాబును ఈ నెల24,25 తేదిలో సీఐడీ కస్టడీలో ఉంచి విచారించారు.కస్టడీలో ఆయన సహకరించలేదని,మరో అయిదు రోజులు కస్టడీకి అవకాశం ఇవ్వాలని సీఐడీ ఏసీబీ కోర్టులో పిటిషన్ వేసింది.అదే సమయంలో చంద్రబాబుకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ ఆయన తరపు న్యాయవాదులు ఏసీబీ కోర్టు పిటిషన్ వేసారు.ఈ పిటిషన్‌లపై ఏసీబీ కోర్టు విచారణ చేపట్టాల్సి వుంది.ఈ నెల 4వ తేదిన విచారణ జరుగుతుంది.చంద్రబాబు కేసులో క్వాష్‌ను కోరుతూ సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్ వచ్చే నెల 3న విచారణకు వస్తుంది

# నిమజ్జన కేంద్రాల వద్ద రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్27:** వినాయక చవితి పర్వదినం ప్రారంభం నుంచి నేటి వరకు వాడవాడనా గణేష్ మండపాల ఏర్పాటు,పూజా కార్యక్రమాలతో గణేష్ నవరాత్రి ఉత్స వాలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరిగాయని, ఈ సందర్భంగా దైవ ప్రార్థనలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసిందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొంటున్న వినాయక నిమజ్జన కార్యక్రమానికి హైదరాబాద్ సహా పలు ప్రధాన నిమజ్జన కేంద్రాల వద్ద రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేసిందని సిఎం తెలిపారు.

వర్షాల నేపథ్యంలో తగు స్వీయ జాగ్రత్తలు పాటిస్తూ,నిమజ్జనం కార్యక్రమంలో ఆనందోత్సా హాలతో పాల్గొని, క్షేమంగా ఇంటికి చేరుకోవాలని సిఎం కెసిఆర్ సూచించారు. వినాయక నిమజ్జనం,మిలాద్ ఉన్ నబీ పండుగలు ఒకే రోజు రావడం దైవేచ్ఛ అని సిఎం అన్నారు. ఈ నేపథ్యంలో,ఆధ్మాత్మిక వాతావరణంలో పండుగలు జరుపుకుంటూ తెలంగాణ గంగా జమున తెహజీబ్‌ను మరోసారి ప్రపంచానికి చాటాలని సిఎం కెసిఆర్ రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు.

## వారం - వర్జ్యం

**28-9-2023, గురువారం**
**శ్రీ శోభకృత్‌నామ సంవత్సరం,**
**దక్షిణాయనం, భాద్రపద మాసం,**
**వర్షఋతువు, శుక్లపక్షం**
చతుర్దశి సా.6.49, పూర్వాభాద్ర రా.1.48, వ.ఉ.10.10-11.35, దు.ఉ.9.58-10.46, 2)మ.2.46-3.34, శుభసమయం - ఉ.5.10-5.45, రాహుకాలం - మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** శుభకార్య ప్రసంగాలను సాగిస్తారు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు.

**వృషభం :** తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటారు. అయినప్పటికీ సానుకూల ఫలితాలను సాధిస్తారు.

**మిథునం :** ఆరోగ్యపరమైన జాగ్రత్తలు అవసరం. ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది.

**కర్కాటకం :** కుటుంబ సమస్యలు వృత్తిమీద ప్రభావం చూపకుండా జాగ్రత్తలు తీసుకుంటారు.

**సింహం :** చర్చలు ప్రయాణాలు ఫలిస్తాయి. ముఖ్యమైన ఒప్పందాలలో కొన్ని మార్పులు చోటు చేసుకుంటాయి.

**కన్య :** హక్కుల కోసం న్యాయ పోరాటాన్ని సాగిస్తారు. సనాతన సాంప్రదాయ విషయాల మీద ఆసక్తిని కనబరుస్తారు.

**తుల :** కోపతాపాలకు దూరంగా ఉండండి. విలువైన సమాచారాన్ని సకాలంలో అందుకుంటారు.

**వృశ్చికం :** వృత్తి,ఉద్యోగ వ్యాపారాల పరంగా మీ స్థాయి యధాతథంగా ఉంటుంది. సంతాన విద్యా అవసరాలపైన దృష్టిని సారిస్తారు.

**ధనుస్సు :** విదేశీ విద్యా, ఉద్యోగ వ్యవహారాలు సానుకూల పడతాయి. ఎగుమతి, దిగుమతి వ్యాపారస్తులకు అనుకూలం.

**మకరం :** ఆర్థిక వెసులుబాటు లభిస్తుంది. స్తంభించిన కార్యక్రమాలలో కదలిక ఏర్పడుతుంది.

**కుంభం :** కటుంబ విషయాలలో గోప్యత అవసరం. వాహనాలకు రిపేర్స్ తప్పక పోవచ్చు.

**మీనం :** పెద్దగా ఉపయోగం లేని ప్రయాణాలను చేస్తారు. వ్యవసాయ రంగంలోని వారికి అనుకూలం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## విద్యుత్ నియంత్రణ మండలి కార్యదర్శి పోస్టుకు నోటిఫికేషన్

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (టీఎస్ఈఆర్సీ) కార్యదర్శి పోస్టును భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ కార్యదర్శి పోస్టును కాంట్రాక్టు లేక డిప్యూటేషన్ ప్రాతిపదికన భర్తీ చేయనుంది. ఇందుకు అర్హతలను పేర్కొంటూ ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి డిగ్రీ చదివి ఉండాలి. అలాగే 20 ఏళ్ల పాటు ఇంజనీరింగ్ ఏదా 15 ఏళ్ల పాటు అడ్మినిస్ట్రేటివ్ అనుభవం కలిగి ఉండాలని స్పష్టం చేసింది. ప్రభుత్వ సంస్థలు లేదా విద్యుత్ నియంత్రణ మండళ్లలో పనిచేస్తున్న వారిని అదనపు అర్హతగా పరిగణలోకి తీసుకుంటామని వెల్లడించింది. ఇక ఈ పోస్టుకు ఎటువంటి వయోపరిమితికి సంబంధం లేకుండా నియామకం ఉంటుందని పేర్కొంది. అర్హతలు, ఆసక్తి కలిగిన వారు అక్టోబరు 16వ తేదీ లోగా హైదరాబాద్ రెడ్‌హిల్స్‌లోని కమిషన్ కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేసింది.

## తెలంగాణలో మరో మూడు రోజుల పాటు వర్షాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఇప్పటికే ఏర్పడిన అల్పపీడనం స్థిరంగా కొనసాగుతోంది. దీనికి తోడు ఉపరితల ఆవర్తనం నెలకొని ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉపరితల గాలులు పశ్చిమ దిశ నుండి వీస్తాయని చెప్పింది. వీటి ప్రభావంతో తెలంగాణలో మరో మూడు రోజుల పాటు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. ఈ నెల 30వ తేదీ వరకూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే వీలుందని పేర్కొంది. మరోవైపు హైదరాబాద్‌లో ఆకాశం మేఘావృతమై ఉంటుందని, కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని వివరించింది. పలు చోట్ల ఉరుములు, మెరుపులతో జల్లులు పడతాయని పేర్కొంది. కాగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో బుధవారం చెదురుమదురు వానలు పడ్డాయి. ప్రధానంగా రాష్ట్రంలోని మహబూబాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో అక్కడక్కడా ఒక మోస్తరు వర్షాలు కురిశాయి.



సమాచార శాఖ అధ్వర్యంలో

## కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘనంగా నివాళులు

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి కొండా లక్ష్మణ్‌బాపూజీ నిరంతరం తపించారని, అందరికీ ప్రేరణగా నిలిచారని సమాచార పౌరసంబంధాల శాఖ డైరక్టర్ బి రాజమౌళి అన్నారు. లక్ష్మణ్‌బాపూజీ 108వ జయంతి సందర్భంగా మాసాబ్‌టాంక్‌లోని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తొలితరం ఉద్యమకారునిగా అందరికీ ప్రేరణగా నిలిచారని కొనియాడారు. అనేక అటుపోట్లను ఎదుర్కొని తెలంగాణ ఉద్యమానికి మద్దతుగా పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ అదనపు డైరక్టర్ నాగయ్యకాంబ్లే, మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వరావు, జాయింట్ డైరక్టర్ శ్రీనివాసులు, ఆర్ఐఈ రాములు,జయ రామ్మూర్తి, డిప్యూటీ డైరక్టర్ మధుసూధన్,వెంకటేశ్వర్లు, రాజారెడ్డి, హష్మీ,ప్ర పసాదరావు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# గణేశ నిమజ్జనోత్సవాలకు పక్కాగా ట్రాఫిక్ ఏర్పాట్లు

నేటి ఉదయం ఆరు గంటల నుంచి రేపు ఉదయం

పది గంటల వరకు ప్రధాన ఊరేగింపు మార్గాల్లో సాధారణ వాహనాలపై నిషేధం

ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్, ఎన్టీఆర్‌మార్గ్ ప్రాంతాల్లో ఆంక్షలు

హెల్ప్‌లైన్ కోసం 040-27852482, 8712660600, 9010203626 నంబర్ల ఏర్పాటు




**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** జంట నగరాలలో గురువారం జరగనున్న గణేష్ నిమజ్జనోత్సవాలకు ట్రాఫిక్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. నిమజ్జనం రోజున నగరంలోని అనేక ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నందున ప్రజలు పోలీసులకు సహకరించాలని సిటీ కొత్వాల్ ఆనంద్ బుధవారం విడుదల చేసిన ఒక ప్రటకనలో కోరారు. ప్రతీయేటా జరిగే విధంగా ఈసారి కూడా బాలాపూర్ నుంచి ట్యాంక్‌బండ్ వరకు 19 కిలోమీటర్ల దూరం ప్రధాన ఊరేగింపు వుండగా , ఈ ఊరేగింపు మార్గంలో వున్న చాంద్రాయణగుట్ట, అలియాబాద్, నాగుల్‌చింత, చార్మినార్, మదినా, అఫ్జల్‌గంజ్, మోజం జాహి మార్కెట్, అబిడ్స్, బషీర్‌బాగ్, లిబర్టి, అంబేద్కర్ విగ్రహం చౌరస్తాల వద్ద ట్రాఫిక్ ఆంక్షలు నిమజ్జనం సమయంలో అమలు చేయనున్నారు. ఇదే సమయంలో సికింద్రాబాద్ నుంచి వచ్చే మరో ఊరేగింపు కర్బలా మైదాన్, కవాడిగూడ, ముషీరాబాద్, ఆర్టీసీ చౌరస్తా, నారాయణగూడ చౌరస్తా, హిమాయత్‌నగర్ చౌరస్తా, లిబర్టి మీదుగా ట్యాంక్‌బండ్ వరకు వుండనుంది. దీం తో పాటు తూర్పు మండలం నుంచి వచ్చే ఊరేగింపు రామాంతపూర్, శివం రోడ్ , ఓయు మార్గం, శంకర్‌మఠ్, ఫీవర్ ఆసుపత్రి, బర్కత్‌పురా, నారాయణగూడ, లిబర్టి మీదుగా ట్యాంక్‌బండ్‌కు వరకు రానుంది. సైదాబాద్, దిల్‌సుక్‌నగర్‌ల నుంచి వచ్చే మరో ఊరేగింపు నల్లగొండ చౌరస్తా, అంబర్‌పేట్, మూసారంబాగ్, అంబర్‌పేట్ ల మీదుగా నారాయణగూడ వద్ద ప్రధాన ఊరేగింపులో కలవనుంది. పశ్చిమ మండల పరిధిలోని టోలిచౌకి నుంచి వచ్చే ఇంకో ఊరేగింపు రేతిబౌలి, మొహదీపట్నం, మాసాబ్‌ట్యాంక్, లక్‌డికాపూల్ మీదుగా సచివాలయం, ఎన్టీఆర్ మార్గ్ వద్ద ప్రధాన ఊరేగింపులో చేరనుంది. ఎర్రగడ్డ నుంచి వచ్చే మరో ఊరేగింపు పంజాగుట్ట, ఖైర తాబాద్, లక్‌డికాపూల్, సచివాలయం మీదుగా ఎన్టీఆర్ మార్గ్ వద్ద ప్రధాన ఊరేగింపులో చేరనుంది. పశ్చిమ మండల పరిధిలోనే గల మంగల్‌హాట్ , సీతారాంబాగ్, గోషామహల్ నుంచి వచ్చే ఇంకో ఊరేగింపు మోజంజాహి మార్కెట్ వద్ద పధాన ఊరేగింపులో కలవనుంది. కాగా నిమజ్జనం తిలకించేందుకు వచ్చే వారు అత్యవసర స మయాల్లో హెల్ప్‌లైన్ కోసం ఏర్పాటు చేసిన 040-27852482, 8712660600, 9010203626 నంబర్లకు ఫోన్ చేయాలని కొత్వాల్ ఆనంద్ కోరారు. నిమ జ్జనం రోజున సందర్శకులు సొంత వాహనాల్లో కాకుండా మెట్రో రైలులో ప్రయాణించడం మంచిదని ఆయన తెలిపారు. నిమజ్జనం కోసం పెద్ద సంఖ్యలో ట్రాఫిక్ పోలీ సులను నియమించారు. వీరంతా 24 గంటల పాటు విధుల్లో వుండేలా ఏర్పాట్లు చేశారు. ఇక నిర్వాహకులు నిమజ్జన కార్యక్రమాన్ని తొందరగా పూర్తి చేయాలని కొతా ్వల్ కోరారు. ఇక నిమజ్జనం రోజున ఊరేగింపు జరిగే మార్గాలలో గురువారం ఉదయం ఆరు గంటల నుంచి శుక్రవారం ఉదయం పది గంటల వరకు సాధారణ వాహ నాలకు అనుమతి వుండదు. ఇదే సమయంలో ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ మార్గ్ ప్రాంతాలలో గురువారం ఉదయం ఆరు గంటల నుంచి శుక్రవారం సాయంత్రం వరకు ఆంక్షలు అమలు చేయనున్నారు. పరిస్థితులను బట్టి ఈ ఆంక్షలను ముందుగానే తొలగించడం లేదా పొడిగించడం చేస్తారు. ఇక శంషాబాద్ విమానాశ్రయానికి వె ళ్లేవారు, అక్కడి నుంచి వచ్చే వారు ట్యాంక్‌బండ్ పరిసరాలలోని మార్గాలకు బదులు వేరే మార్గాలను ఎంచుకోవాలని కొత్వాల్ కోరారు. దీంతో పాటు సికింద్రాబాద్ రై ల్వే స్టేషన్‌కు వెళ్లేవారు అక్కడి నుంచి వచ్చే వారు నిమజ్జన ఊరేగింపు మార్గాలు కాకుండా వేరే మార్గాలలో వెళ్లాలని కమిషనర్ కోరారు. కాగా ట్యాంక్‌బండ్‌లో నిమజ్జ నం కోసం వచ్చే వాహనాలు నిమజ్జనం ముగిసిన తరువాత నెక్లెస్ రోడ్, ఖైరతాబాద్ ఫ్లై ఓవర్, ఖైరతాబాద్ చౌరస్తా, తెలుగుతల్లి విగ్రహం, గోషాల, బండ మైసమ్మ, ఇందిరా పార్క్ ప్రాంతాల మీదుగా వెళ్లాల్సి వుంటుంది.

### ట్రాఫిక్ మళ్లింపు వివరాలు

ఇక నిమజ్జనం సందర్భంగా దక్షిణ మండల పరిధిలో కేశవగిరి, ఓల్డ్ కర్నూల్ రోడ్, ఇంజన్‌బౌలి, సిటీ కాలేజి వరకు వాహనాలు అనుమతిస్తారు. తూర్పు మండల పరిధిలో చంచల్‌గూడ చౌరస్తా, మూసారాంబాగ్ చౌరస్తా, తోప్‌ఖానా చౌరస్తా, ఏఆర్ పెట్రోల్ బంక్, సెంట్రల్ జోన్ పరిధిలో చాపెల్ రోడ్, స్కైలైన్ రోడ్, కవాడిగూడ మార్గంలో గల పలు ప్రాంతాలలో ఆంక్షలు వుంటాయి. ఉత్తర మండల పరిధిలో నెక్లెస్ రోడ్‌లో వాహనాలను పూర్తిగా అనుమతించరు. అంతర్ రాష్ట్ర వాహనాలను ని మజ్జనం రోజున 30 గంటల పాటు జంట నగరాలలో అనుమతించరు. ఈ వాహనాలు అవుటర్ రింగ్ రోడ్డు మీదుగా రాకపోకలు సాగించాల్సి వుంటుంది. అంత రాష్ట్ర, సిటీ ఆర్టీసీ బస్సులు తమకు కేటాయించిన ప్రాంతాల నుంచే రాకపోకలు సాగించాల్సి వుంటుంది. ప్రైవేటు బస్సులు కూడా ఈ నిబంధనలను పాటించాల్సి వుంటుంది.

### పార్కింగ్ కేంద్రాల వివరాలు...ఆర్టీసి బస్సుల మార్గాలు

కాగా నిమజ్జనం కోసం వచ్చే సందర్శకులు తమ వాహనాలను ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్, ఎంఎంటిఎస్ స్టేషన్, ఎన్టీఆర్ స్టేడియం, లోయర్ ట్యాంక్‌బండ్ రోడ్, పబ్లిక్ గార్డెన్స్, రంగారెడ్డి జిల్లా జెడ్‌పి కార్యాలయం, నిజాం కాలేజి, బుద్ధ భవన్, గోసేవా సదన్ వద్ద నిలిపేందుకు అనుమతిస్తారు. కాగా ట్యాంక్‌బండ్ వద్ద ని మజ్జనం కోసం వచ్చే వాహనాలు తిరుగు ప్రయాణంలో డిబిఆర్ మిల్స్, కవాడిగూడ, ముషీరాబాద్, విద్యానగర్‌ల మీదుగా వెళ్లాల్సి వుంటుంది.

### ఆయా ప్రాంతాల్లో నిమజ్జనానికి ఏర్పాటు చేసిన కృత్రిమ కొలనుల వివరాలు

సంజీవయ్య పార్క్, జలవిహార్, పివి నరసింహారావు మార్గ్, రాజన్న బావిల వద్ద బేబీ పాండ్స్ ఏర్పాటు చేశారు. దీంతో పాటు ఎన్టీఆర్ స్టేడియం, ఐ మాక్స్ థియేట ర్, మారెడ్‌పల్లి, చిలకలగూడల వద్ద గ బల్దియా గ్రౌండ్స్, అంబర్‌పేట్ ప్లే గ్రౌండ్స్, ఆజాద్‌నగర్, మూసారాంబాగ్ కృష్ణ తులసినగర్ పార్క్, కుల్సుంపురా, నాం పల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లలో పోర్టబుల్ రబ్బర్ ట్యాంకులు ఏర్పాటు చేశారు. దీంతో పాటు సైదాబాద్‌లోని ఏక లవ్య నగర్, గౌలిపురాలోని బతుకమ్మబావి, పివి నరసింహా రావు ఎక్స్‌ప్రెస్ హైవే కింది భాగంలో పిల్లర్ నంబర్ 54 వద్ద, చింతల్‌బస్తీ, గుడిమల్కాపూర్‌లోని అన్నపూర్ణ దేవాలయం, ధోబీఘాట్. ఎన్టీఆర్ స్టేడియం, అంబర్‌పేట్ డంపింగ్ యార్డ్, చిలకలగూడ మున్సిపల్ స్టేడియంలలో ఎగ్జావేషన్ వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేశా రు. వీటిని కూడా ఆయా ప్రాంతాల ప్రజలు నిమజ్జనం కోసం వాడుకోవాలని కమిషనర్ ఆనంద్ కోరారు.

'మిలాద్ ఉన్ నబీ' సందర్భంగా

## ముస్లింలకు సిఎం కెసిఆర్ శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 27:** 'మిలాద్ ఉన్ నబీ' పండుగ (సెప్టెం బర్ 28)ను పురస్కరించుకుని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. అల్లాహ్ ప్రపంచ శాంతి స్థాపన కోసం మహమ్మద్‌ను చివరి ప్రవక్తగా నియమించాడని ముస్లింలు భావిస్తారని, మహ్మద్ ప్రవక్త జన్మదినోత్సవమైన మిలాద్ ఉన్ నబీ ముస్లింలకు అత్యంత పవిత్రమైన రోజని సిఎం కెసిఆర్ అన్నారు. మహమ్మద్ ప్రవక్త బోధనలైన శాంతి,కరుణ,ధార్మిక చింతన, దాతృత్వం, ఐకమత్యం, సర్వ మానవ సమానత్వం ప్రపంచమంతా వెల్లివిరియాలని సిఎం కెసిఆర్ ఆకాంక్షించారు. ముస్లిం మైనారిటీ ప్రజల సామాజిక ఆర్థిక ఆధ్యాత్మిక అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు సత్ఫలితాల నిస్తున్నాయని సిఎం తెలిపారు. తెలంగాణలో గంగా జమున తహజీబ్ పరిరక్షణకు తమ కృషి కొనసాగుతూనే ఉంటుందని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు.



## మిలాద్- ఉన్- నబీ శుభాకాంక్షలు తెలిపిన ఎపి సిఎం జగన్

**విజయవాడ, సెప్టెంబరు27 ప్రభాతవార్త ప్రతినిధి :** మహ్మద్ ప్రవక్త జన్మదినం మిలాద్-ఉన్-నబీ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. సమస్త జనం సంక్షేమాన్ని మహ్మద్ ప్రవక్త ఆకాంక్షించారని జగన్ అన్నారు. మిలాద్ -ఉన్- నబీ ప్రాధాన్యతను ప్రస్తావించారు. కరుణ, సామరస్యత, సోదరభావం పెంపొందించుకోవాలన్న మహ్మద్ ప్రవక్త బోధనలు మానవాళిని ధర్మమార్గంలో నడిపేందుకు స్ఫూర్తిని కలిగిస్తాయన్నారు. ఇస్లాం సంప్రదాయాలు ఆదర్శ జీవన విధానాన్ని ప్రోత్సహి స్తాయని వ్యాఖ్యానించారు.

## గేరు మార్చినా ఉపయోగం లేదు

### అన్నిరంగాల్లో రాష్ట్రం సర్వనాశనం

### టిడిపి సీనియర్ నేత కళావెంకట్రావు

**అమరావతి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రజలంతా వైఎస్సార్సీ అరాచక, దౌర్జన్య,మోసపూరిత పాలన పట్ల ఉగ్రులై నిన్ను భరించలేం జగన్‌రెడ్డీ..అని అంటుంటే... సిఎం జగన్ మాత్రం 'ఆంధ్రాకు మళ్లీ జగనే ఎందుకు కావాలి' అనే కార్యక్రమం చేపట్టటం సిగ్గుచేటని టిడిపి సీనియర్‌నేత, మాజీ మంత్రి కళా వెంకట్రావు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో విధ్వంసం, విద్వే షంతో అన్ని రంగాలను నాశనం చేసి అన్నివర్గాల ప్రజలను సమస్యల వలయంలోకి నెట్టారన్నారు.
నిన్నగాక మొన్న ఇండియా టుడే సీఓటర్ నిర్వహిం చిన సర్వేలో వైఎస్సార్సీకి 3 స్థానాలకు మించి రావన్న విషయం బట్టబయలైందని అన్నారు. ఇపుడు 175 స్థానాల్లో గెలువబోతూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూ ప్రజలను మభ్యపెట్టటానికి జగన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారన్నారు. జగన్‌రెడ్డి అరాచకాలను, అప్రజాస్వామిక నిర్ణయాలను నిరసిస్తూ వైఎస్సార్సీ శ్రేణులు టిడిపిలోకి చేరుతు న్నారని అన్నారు. సర్పంచ్‌లు టిడిపిలోచేరుతుంటే వారిని కిడ్నాప్ చేయటానికి యత్నించారన్నారు.. రాష్ట్రానికి జగన్ రెడ్డి పాలన ఒక యమగండంగా మారిందన్నారు. ఎందుకు జగన్ ఆంధ్రాకు కావాలో ఆయన చెప్పా లన్నారు. 2.13 లక్షల ఉద్యోగాలను ఇవ్వకుండా యువతను మోసం చేసినందుకా? కమీషన్ల కోసం పరిశ్రమల్ని తరిమేసి యువతకు ఉపాధి లేకుండా చేసినందుకా? అని ప్రశ్నించారు.

# ఒవైసి, బిజెపి కారణంగానే మతఘర్షణలు

### కాళేశ్వరంలో రూ. 49 కోట్ల అవినీతి కాగ్ ధ్రువీకరణ

### రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లో మతఘర్షణలకు ఓవైసి, బిజెపి కారణమని అసదుద్దీన్ తండ్రి సలావుద్దీన్ బిజెపి నేత ఆలె నరేంద్ర లు కారణమని తెలంగాణ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ ఆరోపించారు. బుధవారం గాంధీ భవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ దేశంలో మతసామరస్యం రెచ్చగొట్టింది వీళ్ళిద్దరు అని ఆయన అన్నారు.కాళేశ్వరంలో 49వేల కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని కాగ్ ధృవీకరణ చేసిందని మధుయాష్కీ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నీతి నిజాయితీ కలిగిన పార్టీ అని ఆయన పేర్కొన్నారు. విభజన చట్టంలో హైదరాబాద్ రాజధాని చేర్చింది కాంగ్రెస్ పార్టీ కారణంగానే అని ఆయన అన్నారు.
కొండా లక్ష్మణ్ బాపూజీకి బిఆర్ఎస్ నివాళ్ళు అర్పించలేదు. కెటిఆర్ సతీమణి ఎక్కడనుంచి వచ్చింది అని ఆయన ప్రశ్నించారు. ఏటా 2లక్షల ఉద్యోగాలు ఇస్తాము నిరుద్యోగ భృతి చెల్లిస్తాము రాహూల్ గాంధీ వరంగల్ సభలో పెట్టినట్లు రెండు లక్షల రూపాయల అప్పు ప్రతిఒక్కరికి మాఫీ చేస్తాము అని ఆయన ఖరాఖండిగా తెలిపారు.

## ఆసియా గేమ్స్‌లో స్వర్ణ పతకం సాధించిన ఈషాసింగ్ టీమ్‌కు సిఎం కెసిఆర్ అభినందనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 27:** చైనాలో జరుగుతున్న ఆసియా గేమ్స్ 2023లో మహిళల 25 మీటర్ల పిస్టల్ టీం ఈవెంట్(షూటింగ్)లో తెలంగాణ బిడ్డ ఈషా సింగ్ టీం స్వర్ణ పతకం సాధించడం పట్ల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈషా సింగ్ టీం 1759 పాయింట్లతో భారత్‌కు గోల్డ్ మెడల్ సాధించి,టీమ్ స్పిరిట్‌ను చాటిందని సిఎం అన్నారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అమలు చేస్తున్న పటిష్ట కార్యాచరణే జాతీయ,అంతర్జాతీయ క్రీడా వేదికల్లో తెలంగాణ క్రీడాకరులు కనబరుస్తున్న ప్రతిభకు నిదర్శనమని సిఎం అన్నారు. తెలంగాణ క్రీడాకారులు రానున్న రోజుల్లో మరెన్నో పతకాలు సాధించి,తెలంగాణ ఖ్యాతిని జగద్విత౦ చేయాలని సిఎం ఆకాంక్షించారు.

# మణిపూర్‌లో రాజ్యమే హింసను ప్రేరేపిస్తోంది

### హక్కుల సంఘం సీనియర్ నేత ప్రొ.హరగోపాల్

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** మణిపూర్‌లో రాజ్యమే హింసను ప్రేరేపిస్తోందని, హింసకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని పౌర హక్కుల సంఘం సీనియర్ నాయకుడు ప్రొఫెసర్ జి.హరగోపాల్ ఆరోపించారు. సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలే హింసకు పూనుకున్నాయని, క్రిష్టియన్లు, హిందువుల మధ్య ఘర్షణలను సృష్టించాయని ఆరోపించారు. బుధవారం ఎన్ఎస్ఎస్‌లో రాష్ట్ర పౌర హక్కుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఆర్థిక వ్యవస్థ, రాజ్యాంగ వ్యవస్థలో సంక్షోభం నెలకొనడం వల్లనే మణిపూర్‌లో అల్లర్లకు కారణమని, మణిపూర్‌లో జరుగుతున్న దుర్మార్గాన్ని అర్థం చేసుకోవాలని, దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఎడిటర్స్ గిల్డ్‌పైన పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని హరగోపాల్ డిమాండ్ చేశారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, జి.నారాయణరావు, సీనియర్ నాయకుడు డి.సురేష్‌కుమార్ మాట్లాడుతూ మణిపూర్ మారణకాండకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాల న్నారు. ప్రజల మధ్య వైరుధ్యాలను పరిష్కరించాల్సిన న్యాయ స్థానాలు మణిపూర్ ప్రజల మధ్య చిచ్చురేపుతున్నాయని ఆరోపించారు.



మణిపూర్‌లో పర్యటించిన సందర్భంగా తీసిన ఫొటోలను ప్రదర్శిస్తున్న హరగోపాల్ తదితరులు

## బిసిలకు కాంగ్రెస్ 60 అసెంబ్లీ సీట్లు కేటాయించాలి

### మాణిక్‌రావు ఠాక్రేకు జాజుల వినతి

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల్లో బిసిలకు 60 సీట్లు కేటాయించాలని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మాణిక్‌రావు ఠాక్రేను కోరారు. ఈమేరకు బుధవారం పలువురు బిసిసంఘాల ప్రతినిధులతో కలిసి గాంధీభవన్‌లో ఠాక్రేతో భేటీ అయ్యారు. ఈసందర్భంగా రాష్ట్రంలో బిసివాదం బలంగా ఉన్న నియోజవర్గాలు, అభ్యర్థుల బలాబలాలపై ఠాక్రేకు వివరించారు. అనంతరం శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ బిసిలకు 60 సీట్లు కేటాయిం చడంతోపాటు కర్ణాటక తరహాలో ఇక్కడ కూడా బిసి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ చేసిన ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌ను తెలంగాణలో కచ్చి తంగా అమలు చేయాలని ప్రతి ఉమ్మడి జిల్లాను యూనిట్‌గా తీసుకుని టికెట్లు కేటాయించాలన్నారు.

## నగరవనాలన్నీ వచ్చే ఎన్నికల్లోపు పూర్తిచేసి ప్రజలకు అంకితం

### ఎపి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**మంగళగిరి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మొదలు పెట్టిన నగరవనాలన్నీ వచ్చే ఎన్నికల్లోపు పూర్తిచేసి ప్రజలకు అంకితం చేయడం జరుగుతుందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళగిరి తాడేపల్లి రోడ్డు మార్గంలో ఎయిమ్స్ ఆస్పత్రికి సమీపంలో ప్రజలకు ఆహ్లా దాన్ని అందించేందుకు 20హెక్టార్ల విస్తీర్ణంలో అటవీశాఖ నిర్మించిన నూతన ఏకో పార్కును బుధ వారం ఉదయం రాష్ట్ర ఎనర్జి,ఎన్విరాన్‌మెంట్, ఫారెస్టు, సైన్స్ అండ్ టెక్నాలజీ, మైన్స్ అండ్ జియాలజీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు, శాసన సభ్యులు ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవిలతో కలసి ప్రారంభించారు. అనంతరం మీడియాతో మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ వినూ త్నంగాపట్టణాలకు దగ్గరలోఉన్న అటవీ ప్రాంతంలో ఆహ్లాదకర నిర్మాణాచే చేసి వాటికి నగరవనాలని పేరు పెట్టడం జరుగుతుందన్నారు. ఈ నగరవనాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడమే కాకుండా ఆరోగ్యాన్ని పరిరక్షించే విధంగా కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టడం జరిగిందన్నారు.
ఈ కోవలోనే ఈరోజు మంగళగిరి ఏకోపార్కును ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఏకో పార్కునందు రూపొందించిన ఎంట్రన్స్ ఆర్చ్, పిల్లలు ఆడుకునే స్థలం, వాకింగ్ ట్రాక్, విశ్రాంతిగది, సిట్టింగ్ బెంచీలు, ఓపెన్‌జిమ్, యోగా సెంటర్, పిల్లలకు అద్భం చర్ ప్లే జోన్,కొండపైకి నడిచి వెళ్ళేందుకు ఏర్పాటు చేసిన దారిని మంత్రి పెద్దిరెడ్డి పరిశీలించి చాలా అందంగా రూపుదిద్దడం జరిగిందని సంతోషాన్ని వ్యక్త పరిచారు.

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL -II**
At: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad
**O.A. No. 464 OF 2023**
**BETWEEN:**
**Kotak Mahindra Bank Ltd. ... Applicant**
**And**
**Mr. Illa Srinivas Rao & Ors ...Defendants**
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
1. **Mr. Illa Srinivas Rao,** S/o. Illa Krishna Murthy Aged Major, Occ: Business, R/o. H. No. 1/B, MIGH, Opp. Goutami Acadamy, Sanjeeva Reddy Nagar, Hyderbada District - 500 038.
2. **Mr. Boyapati Venkat Rao,** S/o. Anantharamulu, Aged about 45 years, Occ: Business R/o. Flat No. 201, Raghava Residency, Balaji Nagar, Nizampet Road, Hyderabad District - 500 090
3. **Mr. Nerati Nagesh,** S/o. N Ramulu, Aged about 31 years, Occ: Business, R/o. Anthampet, Nalgonda District - 508245..
**...Defendants**
Please take the summons in the above **O.A. No.464/2023** filed by the applicant for Recovery of money of **Rs. 24,82,395.09/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vaartha"** Daily Newspaper and posted the matter to **06.11.2023.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **06.11.2023** at 10.30a.m at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad – 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day **20th of September, 2023.**
(By order of the Court)
**Signature of the Officer**
**Authorised to issue summons**

# బిఆర్ఎస్ ఆరిపోయే దీపం..

- కెసిఆర్ ప్రభుత్వాన్ని పాతరేసే రోజు దగ్గరలోనే..
- కుమ్మెరలో రైతు ఆత్మహత్య ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే
- బాధిత కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి
- బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్
- ప్రధాని మోడీ బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలన



బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెరలో మీడియాతో మాట్లాడుతున్న బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** కేసీఆర్ పాలన ఆరిపోయే దీపమని, కేసీఆర్ ప్రభుత్వాన్ని బొందపెట్టే రోజు అతి దగ్గరలోనే ఉన్నాయని బీజేపీ ఎన్నికల నిర్వాహణ కమిటీ అధ్యక్షుడు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం ఆయన పాలమూరు జిల్లాలో పర్యటించారు. భూత్పూర్ మండలంలోని అమిస్తాపూర్ వద్ద బీజేపీ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న రైతు అల్లాజి కుటుంబాన్ని పరామర్శించారు.
ఈ సందర్భగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆయన కొడుకు కేటీఆర్ ప్రపంచ ప్రఖ్యాతి పొందిన ప్రధాని నరేంద్రమోడీని నైతిక విలువలు లేకుండా విమర్శించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడడానికి కేంద్రంలో బీజేపి సర్కార్ పుణ్యమేనని స్పష్టం చేశారు. బీజేపి సహకారంతో అధికారం చేపట్టిన కేసీఆర్ నేడు నోటికి అడ్డుఅదుపూ లేకుండా మాట్లా డుతున్నాడని విమర్శిం చారు. మోడీ గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో భారతదేశాన్ని ప్రపంచ పటంలో అగ్రగామిగా నిలిపారని పేర్కొన్నారు. జీ-20దేశాల శిఖరాగ్ర సమావేశాలు సమర్థవంతంగా నిర్వహించి, చంద్రయాన్-3 చంద్రుని దక్షిణ ధ్రువంపైకి పంపి భారత విజయపతాకాన్ని ఎగురవేయింపజేసిన ఘనుడు, మహామేధావి ప్రధాని నరేంద్రమోడీ అని పేర్కొన్నారు. పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా వట్టెం రిజర్వాయర్ భూనిర్వాసితుడైన కుమ్మెర గ్రామానికి చెందిన అల్లాజికి ఎకరాకు రూ.2లక్షలకు పరిహారం నిర్ణయిస్తే ఆవేదన చెంది ఆత్మహత్య చేసుకున్నాడని, కానీ ఇది ప్రభుత్వ హత్య అని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఎక్కడైనా రూ.2లక్షలకు ఎకర పొలం దొరకడం సాధ్యమేనా అని ప్రశ్నించారు. ప్రాజెక్టుల నిర్మాణానికి భూసేకరణ అవసరమే కానీ వాటికి అర్భాటాలు చేసేందుకు భూమిని సేకరించడం న్యాయం కాదని, స్థానిక ఎమ్మెల్యే అధికారులు న్యాయ స్థానాన్ని కూడా మోసం చేశారని ఆరోపించారు. అల్లాజి కుటుంబానికి న్యాయం జరిగే వరకు బీజేపీ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పూర్తి బాధ్యత వహించి బాధిత కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలన్నారు.
రైతుల ఆత్మహత్యలకు కారణమైన కల్వకుంట్ల పాలనకు చరమగీతం పాడాలని, రూ.5 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి రాష్ట్రం వెళ్లిపోయిందని, నిధులు లేక నిలిచిపోయిన అమలు కానీ పథకాల పేరిట ఆశ చూపి మరోసారి గద్దె నెక్కేందుకు దొర సిద్ధమయ్యారని,దీనిని తెలంగాణ ప్రజలు గమనించి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి మరోసారి మోసపోవద్దన్నారు. ఈటల వెంట జాతీయ బీసీ మాజీ కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారి, బీజేపీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దిలీప్‌చారి, ఎగ్గని నర్సింహులు, సుదర్శన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, కొండ మణెమ్మ, నాగేష్, సతీష్ మాదిగ, సుధాకర్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి ఉన్నారు.

వార్త

ఏమీ తెలియని అమాయకులకు మౌనమే సగం బలం.

- సాధి

# ప్రజారోగ్యాన్ని కాటేస్తున్న కల్తీపాలు!

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడంలేదు. దేశంలో రాను రాను కల్తీ పెరుగుతున్నది. తాగేనీటిలో కల్తీ, పప్పులో కల్తీ, చివరకు ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ అన్నింటికి మించి పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ, ఇదీఅది అనితేడా లేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా పాలల్లో కల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకం చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, పొగమంచులా అంతటా విస్తరిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపుస్థాయిలో కల్తీ జరుగుతున్నది. దీనిని అరికట్టేందుకు చట్టాలు ఉన్నాయి. ఆ చట్టాలు అమలుచేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీ ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. ఒక్క భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఈ కల్తీ మానవ జీవనానికి సవాల్‌గా మారుతున్నా భారత్‌లో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నదనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇదేదో మూడోకంటికి తెలియకుండా జరగడంలేదు. బహిరంగ వ్యాపారమే. పాలల్లోనే కాదు పాల ద్వారా తయారయ్యే నెయ్యి, ఇతర తీపిపదార్థాలు, బట్టర్ లాంటివి కూడా కల్తీమయం అయిపోతున్నాయి. మొన్న హైదరాబాద్‌లో కేజీల కొద్దీ కల్తీనెయ్యి పట్టుబడింది. కొందరిని అరెస్టు చేశారు. వారు ఎంతోకాలంగా పాల ఉత్పత్తులను కల్తీ చేస్తూ అమ్ముకుంటున్న విషయం దర్యాప్తులో బయటపడింది. ఇక ఉత్తర భారతదేశంలో అనేక ప్రాంతాల్లో పాలల్లో కల్తీ ప్రమాదకరస్థాయికి చేరుకుందని చెప్పొచ్చు. భారతదేశానికి సంబంధించి ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దేశప్రజలకు విక్రయించే పాలల్లో అరవైశాతంపైగా కల్తీవేనన్న వాస్తవాన్ని సాక్షాత్తు జాతీయ ఆహార భద్రత ప్రమాణాల మండలి ఏనాడో వెల్లడించింది. ఈ దురాఘాతాలను నివారించడంలో విఫలమవుతున్న అధికారగణంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలున్నాయి. యేడాదియేడాదికి పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వినియోగం అంతకంతకు పెరుగుతుంటే ఉత్పత్తులు ఆ స్థాయిలో జరగడంలేదు. ప్రస్తుత లెక్కల ప్రకారం చూసినా దేశవ్యాప్తంగా ముప్పైశాతంపైగా లోటు కన్పిస్తున్నట్లు అధికారవర్గాలే అంగీకరిస్తున్నాయి. వర్షాకాలంలో కొంత ఉత్పత్తి పెరిగినా ఎండాకాలం వచ్చేసరికి గణనీయంగా పడిపోతున్నది. ఉత్పత్తికి, వినియోగానికి ఉన్న వ్యత్యాసాన్ని భర్తీ చేసేందుకు పెద్దఎత్తున కల్తీకి పాల్పడుతున్నారు. బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో తనిఖీలు చేస్తే పాలల్లో భారీ ఎత్తున కల్తీ బయటపడింది. ఇక గ్రామాల నుంచి నగరాలకు వచ్చే పాలఅమ్మకందార్లు ఎక్కడపడితే అక్కడ ఏ నీళ్లంటే ఆ నీళ్లను పాలల్లో కలుపుతున్నారు. ఫ్లోరైడ్ తదితర రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. పాల ఉత్పత్తులను పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా సఫలీకృతం కావడంలేదు. గతంలో కూడాభారీ ఎత్తున చిన్న సన్నకారు రైతులకు సమృద్ధిగా పాలు ఇచ్చే సంకరజాతి ఆవులను, గేదెలను సరఫరా చేశారు. అందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో గిట్టుబాటుకాక ఎనభై శాతం మంది రైతులు పాడిపశువులను అమ్ముకున్నారు. గ్రామాల్లో పాలఉత్పత్తి గణనీయంగా పడిపోయింది. ఫలితంగా గ్రామాల నుంచికాకుండా పట్టణాల నుంచి నగరాల నుంచి గ్రామాలకు పాలు సరఫరా అయ్యే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. మహాత్ముడు కూడా వ్యవసాయ అనుబంధ రాబడి పెంచితే తప్ప కోట్లాది గ్రామీణ పేద ప్రజలపరిస్థితి మెరుగుపడదని ఎన్నోసార్లు వక్కాణించారు. పాల ఉత్పత్తి అందుకు ఒకమార్గం. కానీ పరిస్థితులు అందుకు భిన్నంగా మారిపోయాయి. చిన్న, సన్నకారు రైతుల్లో అధికశాతం పాల ఉత్పత్తికి మంగళం పాడారనే చెప్పొచ్చు. మధ్యతరగతి, పెద్దరైతులు కూడా పాడిపరిశ్రమ పట్ల పెద్దగా శ్రద్ధచూపడం లేదు. గతంలో ఎన్నో భూములు విస్తారంగా ఖాళీగా ఉండేవి. అటు ప్రభుత్వ భూములు, ఇటు పెద్దల బీడుభూములు ఎన్నోపశువులు మేపుకోవడానికి ఉపయోగించుకునేవారు. భూముల డిమాండ్ పెరగడంతో ఎక్కడికక్కడ భూముల చుట్టూ పటిష్టమైన కంచెలు ఎవరికివారు వేసుకున్నారు. దీంతో పశువులు మేయడానికి భూములు లేకుండాపోయాయి. భూములు లేనివారు పశువులను పెంచుకునే అవకాశాలు తగ్గిపోయాయి. పెద్ద రైతులేమో ఆవైపు దృష్టిపెట్టడం లేదు. కూలీల సమస్య తీవ్రరూపం దాల్చడంతో అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. దీంతోగ్రామాల్లో పాడిపరిశ్రమ పతనం అంచునకు చేరిందని చెప్పొచ్చు. ఇక ప్రైవేట్ సంస్థలు నిర్వహిస్తున్న పెద్ద పెద్ద డయిరీల్లో అధికశాతం నష్టాల ఊబిలో కూరుకుపోయి కొన్నిమూతపడినా, మరికొన్ని అదే బాటలో పయనిస్తున్నాయి. ప్రభుత్వాల నుండి ప్రోత్సాహకాలు అంతంతమాత్రంగానే ఉండడంతో అసలు పాడిపరిశ్రమ మనుగడ సాగించగలదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి పాడిపరిశ్రమను ప్రోత్సహించకపోతే రాబోయే రోజుల్లో స్వచ్ఛమైన పాలు దొరకడం ప్రశ్నార్థకమే.

దేనిని విశ్వసించాలి, దేనిని కోరాలి, దేనిని విధిగా నిర్వహించాలన్న మూడు విషయాలను ముక్తి సాధకుడు ముఖ్యంగా తెలుసుకోవాలి.



థామస్ అక్వినాస్

మేధావులు తమ మేధను చదువుకోవడానికి ఉపయోగించే లాంతరులా కాక, అందరికీ దారి చూపే లైట్‌హౌస్‌గా ఉపయోగించాలి.



హెచ్.డబ్ల్యు. బీచర్

## ప్రజావాక్కు



### ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవలికాలంలో పశుసంపద గణనీయంగా పెరుగుతోంది. ప్రస్తుతం 30లక్షలకుపైగా కుటుంబాలు పశుపోషణపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్నారు. వ్యవసాయం చేయడంవల్ల వచ్చే ఆదాయం పెట్టిన పెట్టుబడి ఖర్చులకే సరిపోతుండడం వల్ల ఇతర ఆదాయ మార్గాలను కర్షకులు ఎంచుకుంటున్నారు. అయితే పశుసంపద పెరుగుతున్న దానికి అనుగుణంగా మానవ వనరులు పెరగడం లేదు. వైద్యసిబ్బంది కొరత వల్ల రాష్ట్రంలోని అనేక గ్రామాల్లో పశువైద్య శాలలు మూతపడే దశకు చేరుకున్నాయి. ప్రభుత్వం పశుసంపద అభివృద్ధికి పలు పథకాలను అమలు చేస్తోంది. ఇందులో భాగంగా గొర్రెలు, మేకలువంటి వాటిని అందచేస్తోంది. గొర్రెలపంపిణీ తర్వాత వాటి సంఖ్య పెరుగుతూ వస్తోంది. కానీ వీటి పెరుగుదలకు అనుగుణంగా పశువైద్యసిబ్బంది పోస్టులను భర్తీ చేయడం లేదు. ప్రస్తుతం పశువైద్య శాఖలో 255కిపైగా సిబ్బంది నియామకాలను చేపట్టాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### బెట్టింగ్ మత్తులో యువత

క్రికెట్ క్రీడలో అసామాన్యమయిన క్రీడాకారులను గుర్తించి దేశానికిఅందించడమే కాకుండా వారిలోని నైపుణ్యానికి పదును పెట్టి వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచిందని చెప్పడంలో అతిశయోక్తిలేదు. అయితే ఇది నాణానికి ఒకవైపు మాత్రమే. ఫ్రాంచైజ్‌ల తరపున ఆడుతున్న కొంతమంది ఆటగాళ్లు కొన్ని సందర్భాల్లో గెలుపుకోసం ఆరాటంలో ఒకరిపై ఒకరు రాగద్వేషాలను ప్రదర్శిస్తూ తమమధ్య దూరాన్ని పెంచుకుంటున్నారు. దేశం కోసం కలిసికట్టుగా ఆడే అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఈ పరిస్థితి కొనసాగితే చాలా ప్రమాదం. బెట్టింగ్ మత్తులో పడుతున్న యువత తమ బంగారు భవిష్యత్తును చేతులారా నాశనం చేసుకుంటున్నారు.

-ఆర్. ప్రకాశరావు, విశాఖపట్నం

### రైతు మెచ్చే పాలన కావాలి

రైతు అనేవాడు ఈ దేశానికి వెన్నెముక లాంటి వారు. రైతులేనిదే ఏ రాజ్యం, దేశం మనుగడ సాగించలేదు. రైతు మంచి పాడిపంటలతో పదికాలాలపాటు సుభిక్షంగా ఉంటేనే ఏదేశమైన, రాష్ట్రమైన, సుఖ, సంతోషాలతో వర్ధిల్లుతుంది. అలాకాకుండా రైతుల జీవితాలు ఒకవేళకష్టాల, నష్టాల ఊబిలో కూరుకుపోయి వారు తీవ్రదారిద్ర్యాన్ని అనుభవిస్తే మాత్రం అదిఏదేశానికైనా, ఏరాష్ట్రానికైనాఎనలేని అరిష్టమే.

- బి.మధు, నంద్యాలజిల్లా

### క్రీడాకారుల పట్ల వివక్ష తగదు

చైనాలో సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ 8వరకు జరగనున్న 19వ ఆసియా క్రీడలలో పాల్గొననున్న అరుణాచల్‌ప్రదేశ్‌కు చెందిన క్రీడాకారులకు అతిథ్య చైనా ప్రభుత్వం అక్రిడిటేషన్లు, వీసాలు నిరాకరించినట్లు వార్తలు వస్తున్నాయి. అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలను తమ భూభాగంలోనివిగా చెప్పుకుంటున్న చైనా ఉద్దేశ్యపూర్వకంగానే అరుణాచల్‌ప్రదేశ్ క్రీడాకారులుఆసియా క్రీడలలో పాల్గొనకుండా అడ్డుపడినట్లు తెలుస్తుంది. ఇది అంతర్జాతీయ క్రీడా నియమాలకు విరుద్ధం. ఇరుదేశాల మధ్య భూభాగ సమస్యలను దౌత్యస్థాయిలో పరిష్కరించుకోవాలి. అంతేకానీ సమస్యను క్రీడలతో ముడిపెట్టడం సమంజసం కాదు. చైనా వైఖరిని క్రీడాభిమానులు ఖండిస్తున్నారు. ఆసియా ఒలింపిక్ మండలి చొరవ తీసుకొని భారత్‌కు చెందిన అరుణాచల్‌ప్రదేశ్‌క్రీడాకారులను ఆసియాక్రీడలలో పాల్గొనేలా చూడాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### విద్యాలక్ష్మి పథకం అవసరం

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ డిపార్ట్‌మెంట్, సాంఘిక సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న ఎస్సీ బాలికలకు ఉచితమైన కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజులు, హాస్టల్ వసతి, పుస్తకాలు, దుస్తులు ఉచితంగా అందించి కేజీ టు పిజి విద్యా ఆధ్వర్యంలో నూతన సంక్షేమ పథకాన్ని విద్యా సంస్కరణలో భాగంగా ప్రవేశపెట్టాలి. దీంతో బాలికల విద్యకు ప్రోత్సాహం లభిస్తుంది. పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

### హోటళ్లలో నాణ్యతాలోపం

రాష్ట్రంలో చాలా హోటళ్లలో నాణ్యత ఉండటంలేదు. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఆహార పదార్థాల నాణ్యత ఉండేలా చూడాల్సిన అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారు. పట్టించుకునే నాథుడే లేడనే ధీమాతో హోటల్ యాజమాన్యం యథావిధిగా నాణ్యత పాటించడం లేదు. ప్రభుత్వ నియమం ప్రకారంహోటల్ యజమానులు వారు అందించే ఉత్పత్తులు సేవ, మెనూ, ధర ట్యాగ్‌ను పోస్ట్‌చేయాలి. అయినప్పటికీఇది సక్రమంగా అమలు చేయబడటం లేదు. వారు అందించే ఆహార నాణ్యతలో కూడా ఎటువంటి మెరుగుదల లేదు. చాలా మంది ప్రయాణికులు గత్యంతరం లేక హోటళ్లకు వెళుతున్నారు. కల్తీ ఆహారం తిని ప్రయాణికులు జబ్బుల పాలవుతున్నారు. ప్రభుత్వం ప్రమాణాలు పాటించని హోటళ్లపై కొరడా ఝుళిపించాలి.

-పి.శివసాయి, నల్గొండజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలి

**విదేశీ పోర్టుఫోలియో పెట్టుబడులు దేశ ఆర్థిక వ్యవస్థలను ఎలా దెబ్బతీస్తాయో 80,90 దశకంలో ఆగ్నేయాసియా దేశాల ఆర్థికవ్యవస్థల పతనం చూస్తే తెలిసిపోతుంది. ఇన్ని దశాబ్దాల అనుభవం ఉన్నా ప్రభుత్వాలు విదేశీ పెట్టుబడుల కోసం ఎగబడుతూ చేయని పనిలేదు. దేశీయ ఆర్థికవ్యవస్థ బలోపేతానికి దేశీయ పొదుపు కీలకం అని సౌత్ కమిషన్ ఏనాడో స్పష్టంగా చెప్పింది. అయినా మన పాలకుల తీరు మారట్లేదు. ప్రజలకు నాణ్యమైన విద్యను ఆరోగ్యాన్ని కల్పించడం, పోషకాహార కల్పన, యువతకి నైపుణ్యాల మెరుగుదల కల్పన వంటివి ప్రభుత్వ తక్షణ ప్రాధమ్యాలు. దేశ పాలకులు వాటిపై దృష్టిపెడితేనే దేశంలో ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయి.**

పి.సతీష్

దేశ రాజధాని ఢిల్లీ వేదికగా 18వ జి-20 సమావేశాలను కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించింది. ఇందుకోసం రూ.900 కోట్లు బడ్జెట్‌గా అనుకున్నప్పటికీ దాదాపు రూ. నాలుగువేల కోట్లకు పైగా ఖర్చు చేసింది. ముగింపు ప్రసంగంలో భాగస్వామ్య దేశాలకు కృతజ్ఞతలు చెప్పిన ప్రధాని మోడీ ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తుకు సంబంధించిన విజన్‌పై చేస్తోన్న కృషికి జి-20 వేదికగా మారడం తనకు సంతోషాన్నిచ్చిందన్నారు. జి-20 సమావేశాలకు విచ్చేసిన అతిథులకు బంగారు పళ్లెంలో వడ్డించారని పత్రికలలో వార్తలు వచ్చాయి. మరోవైపు మనదేశ ప్రజలు నిరుద్యోగం, చాలీచాలని వేతనాలు, కుటుంబ బడ్జెట్‌ను ధ్వంసం చేస్తున్న ఆకాశాన్నంటే ధరల లాంటి సమస్యలతో సతమతమవుతున్నారనేది చేదు వాస్తవం. కుటుంబాల పొదుపు సగానికిసగం పడిపోయిందని ప్రజల కొనుగోలు శక్తి నానాటికీ తీసికట్టుగా మారిందనే విషయాన్ని తాజాగా ఆర్థిక గణాంకాలు చెప్తున్నాయి. మనదేశం బ్రిటన్‌ను దాటి ఐదోవ ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని తెగ సంబరపడిపోతున్నారు. అయితే బ్రిటన్ ప్రజల తలసరి ఆదాయం 49,400 డాలర్లు కాగా, మనదేశ ప్రజల తలసరి ఆదాయం సుమారు 2,500 డాలర్లు. అంటే తలసరి ఆదాయం విషయంలో మనకు, బ్రిటన్‌కు దాదాపు 20 రెట్లుతేడా! మనదేశ ఆర్థిక వ్యవస్థ బ్రిటన్‌ను మించిపోతే మనదేశ ప్రజలకు ఏం ఒరిగింది?ప్రపంచ దేశాల్లో తలసరి ఆదాయం విషయంలో మనదేశస్థానం 138. జి-20దేశాల్లో ఇండియా స్థానం18. ఆకలి సూచికలు, మానవాభివృద్ధి సూచికలు, స్వేచ్ఛ, ప్రజల జీవన ప్రమాణాలు ఇలా ఎందులో చూసినా జి-20 దేశాల్లో మన స్థానం తీసికట్టుగానే ఉంది. 1980లో ఇండియా, చైనా ఆర్థిక వ్యవస్థలు సమాన స్థాయిలో ఉంటే నేడు చైనా ఆర్థికవ్యవస్థ మన కంటే ఐదురెట్లు ఎక్కువ. చైనా ప్రస్తుతం ప్రపంచంలో 2వస్థానంలో ఉంది. ఎన్ని ప్రతికూలతలు ఎదుర్కొన్నా చైనా ఇప్పటికీ ప్రపంచానికే గ్రోత్ ఇంజిన్‌గా ఉంది. దీనికి ప్రధాన కారణం చైనా ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వరంగ పాత్ర గణనీయం. ఫార్చ్యూన్ 500 కంపెనీలలో చైనాప్రభుత్వరంగ సంస్థలు గణనీయమైన సంఖ్యలో ఉంటే, మనదేశానికి చెందిన ఎల్‌ఐసి, ఎస్‌బిఐ వంటి అతి కొద్ది ఆర్థికసంస్థలే స్థానం సంపాదించాయి. అమెరికా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్, ఇజ్రాయెల్ వంటి దేశాలు శాస్త్ర సాంకేతిక రంగాల్లో వారి దేశ జిడిపిలలో నాలుగుశాతంపైగా నిధులు ఖర్చుపెడుతుంటే మనదేశం కేవలం 0.65శాతం నిధులు ఖర్చుపెడుతోంది. పేటెంట్స్ కోసం దరఖాస్తులు చేసే విషయంలో ప్రపంచంలో చైనా మొదటిస్థానంలో ఉంటే అమెరికా, జపాన్‌లు తరువాతి స్థానాల్లో ఉన్నాయి. ఈ విషయంలో మన పరిస్థితి వర్ణనాతీతం. ప్రపంచ ఆకలిసూచిలో మనదేశ స్థానం నానాటికీ దిగజారిపోతుంది. 121 దేశాల జాబితాతో వెలువడిన ప్రపంచ ఆకలి సూచీలో భారత్ 107వ స్థానంలో ఉంది. ఒకపక్కన మల్టీ డైమన్షనల్ పావర్టీ సూచికలు తగ్గాయని దాదాపు 13.5 కోట్ల మంది గత ఐదేళ్ల కాలంలో దారిద్ర్యరేఖపైకి ఎగబాకారని ప్రభుత్వ పెద్దలు చెప్తున్నారు. మరొకపక్క దాదాపు 80కోట్ల మందికి గరీబ్ కళ్యాణ్ యోజన పేరుతో ఐదు కిలోల బియ్యం లేదా గోధుమలు, సంక్షేమ పథకాల రూపంలో ఇస్తున్నామని, దీంతో పేద ప్రజలకు పెద్ద లబ్ధి చేకూరుతోందని పత్రికలలో, టీవీ ప్రకటనలలో ప్రచార హోరు గుప్పిస్తున్నారు. 80కోట్లమంది ప్రభుత్వం ఇస్తున్న ఐదు కేజీల తిండిగింజల కోసం ఎదురు చూసే పరిస్థితి ఉంటే వారు ఎలా పేదరికం నుంచి బయటపడినట్లు? ప్రభుత్వలెక్కల ప్రకారం చూసినా దేశంలో 21 శాతంపైబడి కోట్ల పేదలు ఉండడం గమనార్హం. 2019-21 జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే ప్రకారం సగానికిపైగా మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారు. వారికి సరైన పోషకాహారం లేకపోవడంవల్లే ఇలా జరుగుతోంది. ప్రజాపంపిణీ వ్యవస్థలో పది కోట్ల మంది ప్రజలకు భాగస్వామ్యం లేదు. ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో 14



శాతం మందికి సంవత్సర కాలంలో సగటు పని దినాల్లో పనిచేసే అవకాశం లేకుండాపోయింది. ప్రఖ్యాత లేగాటమ్ ప్రాస్పెర్టీ సూచికల ఆధారంగా 167 దేశాల్లో మనదేశం 103వ స్థానంలో ఉంది. ఆరోగ్య కల్పన విషయంలో 112వ స్థానంలో, విద్యలో 106వ స్థానంలో, వ్యక్తిగత స్వేచ్ఛ విషయంలో 112వస్థానంలో ఉంది. 2014లో మనదేశం రూ.58.6 లక్షల కోట్ల అప్పును కలిగి ఉంటే 2023 నాటికి అది రూ. 155.6లక్షల కోట్లు దాటింది. 2014 నాటికి సగటు ప్రతీ భారతీయునిపై రూ. 43,124 అప్పు ఉంటే అది రూ. 1,09,373 అయింది. అప్పుల్లో మునిగిపోతోన్న ఆర్థిక వ్యవస్థ తారాజువ్వలా ముందుకు ఎలాపోతున్నట్లు? నిరుద్యోగ సమస్య నేడు చాలా జటిలంగా మారింది. యువకుల్లో నిరుద్యోగిత తారాస్థాయికి చేరింది. వియత్నాం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో లేబర్ పార్టిసిపేషన్ 70 శాతం నుండి 80 శాతం ఉంటే, మనదేశంలో అది గరిష్టంగా 54 శాతం మాత్రమే. ప్రభుత్వరంగ సంస్థల డిపార్ట్‌మెంట్ ఇచ్చిన అధికారిక గణాంకాల ప్రకారం2014 నుండి ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలలో రెండు లక్షల డెబ్భై వేల పర్మినెంట్ ఉద్యోగులు తగ్గిపోయారు. ఈ సంస్థలు గత తొమ్మిదేళ్లలో రూ.2.49 లక్షల కోట్లరూపాయల లాభం ఆర్జించాయి. అదే కాలంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు లక్షల్లో పెరిగారు. సంస్థలు లాభసాటిగా ఉన్నా నియామకాలు జరగడం లేదన్నది సుస్పష్టం. భారతదేశంలో ఆదాయాల వ్యత్యాసం మును ఎన్నడూ చూడని దారుణ స్థితిలో ఉంది. దేశవ్యాప్తంగా ప్రజల కొనుగోలుశక్తి పడిపోతుండడం, నిరుద్యోగం పెరుగుతుండడంపై ప్రతిపక్షాలతోపాటు పలువురు ఆర్థిక నిపుణులు కేంద్ర ప్రభుత్వాన్ని కొంతకాలంగా హెచ్చరిస్తూనే ఉన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెంచడానికి చర్యలు తీసుకోవాలని చేసిన సూచనలను, ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి వడ్డీ రేట్లు పెంచడమే మార్గం కాదని, ప్రత్యామ్నాయ చర్యలను చేపట్టాలని సూచనలు ఇస్తూనే ఉన్నారు. దేశ ఆర్థికాభివృద్ధి తిరోగమనంలో ఉన్నప్పటికీ కార్పొరేట్ వర్గాలకు చెందిన పైస్థాయి బిలియనీర్ల సంఖ్య ప్రతి యేడాది గణనీయంగా పెరుగుతోంది. వీరి సంపదలోని ఈ అనూహ్య పెరుగుదల ఏ విధమైన ఉత్పత్తి క్రమం నుంచి వచ్చిందికాదు. దేశ సహజ వనరులను, దేశ సంపదను ప్రభుత్వమే కార్పొరేట్‌శక్తులకు తాయిలాలుగా ఇస్తోంది. దేశంలో బడా కార్పొరేట్ సంస్థ చేతుల్లో దేశంలోని పోర్టుల్లో 25 శాతం, సిమెంట్ ఉత్పత్తుల్లో 45 శాతం, స్టీల్ పరిశ్రమలో 33శాతం, టెలికాంలో 60శాతం, బొగ్గు ఎగుమతుల్లో 45 శాతం కేంద్రీకృతమై ఉన్నాయి. దేశం సంపద ప్రైవేట్ గుత్త సంస్థల చేతుల్లో కేంద్రీకృతం కారాదని, ప్రభుత్వం అలాకాకుండా చర్యలు తీసుకోవాలని రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల్లో 39వ అధికరణలో స్పష్టంగా పొందుపరిచారు. మరి సంపద కేంద్రీకృతం అవుతుండడం రాజ్యాంగ ఉల్లంఘన కాదా?కేంద్ర ప్రభుత్వానికి 2014 నుండి ఇప్పటిదాకా పెట్రోల్, డీజిల్ అమ్మకంపై వచ్చిన ఆదాయం రూ.26లక్షల కోట్ల రూపాయల పైమాటే. మనదేశంలో సగటున 26 కోట్ల కుటుంబాలున్నాయని అంచనా. అంటే కేవలం పెట్రోల్, డీజిల్ ధరల రూపేణా ప్రతికుటుంబంపై పడిన అదనపు భారం లక్ష రూపాయలు పైమాటే. కేంద్ర ప్రభుత్వానికి విపరీతంగా వస్తున్నపరోక్ష పన్నుఆదాయంతో ధరలనియంత్రణచేపట్టలేదా? ఒకపక్క ద్రవ్యలోటు పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా అమ్మేస్తున్నారు. మరొకపక్క బడాబాబులు బ్యాంకులకు బకాయిపడ్డ లక్షల కోట్లు పారుబకాయిలను మాఫీ చేస్తున్నారు. గత 9ఏళ్లలో బ్యాంకులకు బకాయిలు పడిన పెద్దల 14.56 లక్షల కోట్ల పారుబకాయిలను మాఫీచేసికేవలం 15శాతం మాత్రమే వసూలు చేయగలిగారు. మూడేళ్లలో ప్రభుత్వరంగ బ్యాంకులను 12కి కుదించారు. 2021-22లో ఎఫ్‌డిఐ రూపేణా రూ.4.37 లక్షలకోట్లు మనదేశ ఆర్థిక వ్యవస్థలోకి ప్రవేశిస్తే 2022-23 సంవత్సరంలో మనదేశంలోకి విదేశీ పెట్టుబడులు భారీగా తగ్గి రూ. 3.67 లక్షల కోట్లు మాత్రమే వచ్చాయి. అస్థిరమైన విదేశీ పెట్టుబడుల కోసం అర్రులు చాస్తున్నారు. విదేశీ పోర్టుఫోలియో పెట్టుబడులు దేశ ఆర్థిక వ్యవస్థలను ఎలా దెబ్బతీస్తాయో 80,90 దశకంలో ఆగ్నేయాసియా దేశాల ఆర్థికవ్యవస్థల పతనం చూస్తే తెలిసిపోతుంది. ఇన్ని దశాబ్దాల అనుభవం ఉన్నా ప్రభుత్వాలు విదేశీ పెట్టుబడుల కోసం ఎగబడుతూ చేయని పనిలేదు. దేశీయ ఆర్థికవ్యవస్థ బలోపేతానికి దేశీయ పొదుపు కీలకం అని సౌత్ కమిషన్ ఏనాడో స్పష్టంగా చెప్పింది. అయినా మన పాలకుల తీరు మారట్లేదు. ప్రజలకు నాణ్యమైన విద్యను ఆరోగ్యాన్ని కల్పించడం, పోషకాహార కల్పన, యువతకి నైపుణ్యాల మెరుగుదలకల్పన వంటివి ప్రభుత్వ తక్షణ ప్రాధమ్యాలు. దేశ పాలకులు వాటిపై దృష్టి పెడితేనే దేశంలో ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయి. చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఊతం ఇవ్వడంద్వారా ఉపాధి కల్పన పెరుగుతుంది. వ్యవస్థను గాడిలో పెట్టె నిర్ణయాలు తీసుకోకపోతే ప్రజల జీవితాలు ఇంకా దుర్భరంగా మారే ప్రమాదం ఉంది. ●

# ఎన్ని చట్టాలు తెచ్చినా మహిళలకు రక్షణ కరవే!

బుగ్గన మధుసూదనరెడ్డి

మన కేంద్ర ప్రభుత్వం ఎన్ని నిర్భయ, దిశ చట్టాలు తీసుకువచ్చినా మహిళలపై అత్యాచారాల పరంపర మాత్రం దేశంలో నిత్యకృత్యంగా మారడం అత్యంత దురదృష్టకరం. ప్రతిరోజు ఏ పేపర్, ఏన్యూస్ ఛానల్ చూసినా దేశంలోని ఏదోఒక రాష్ట్రంలో మహిళలపై చిన్నారులపై అఘాయిత్యాలు జరిగిన దుర్వార్తలే మన కంట కనపడుతూ ఉంటాయి. ముఖ్యంగా బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ వంటి పలు ఉత్తరాది రాష్ట్రాలలో అయితే మహిళలపై అత్యాచారాలు శృతిమించిపోతున్నాయి. అక్కడి రాష్ట్రాలలో మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయడం పోలీసు డిపార్ట్‌మెంట్ వారికి సైతం కూడా శక్తికి మించిన భారంగా పరిణమించి లా అండ్ ఆర్డర్ అనేది కూడా ఒక్కొక్కసారి అక్కడ అదుపు తప్పుతుండటం అత్యంత ఆందోళనకరమైన పరిణామం. మనదేశంలో మహిళలు అన్ని రంగాలలో తమదైన శైలిలో దూసుకుపోతున్నప్పటికీ వారి మాన ప్రాణాలకు మాత్రం మనదేశంలో రక్షణ కరవు అవుతుండడం గగన కుసుమంగా పరిణమిస్తుండడం మనదేశంలో ఏర్పడినఅత్యంత ప్రమాదకర పరిస్థితికి అద్దంపడుతున్నది. ఇందుకు ప్రధాన కారణాలను ఒక్కసారి మనం మననం చేసుకోవాల్సివస్తే నిందితులకు, రేపిస్ట్‌లకు సత్వరమే కఠిన శిక్షలు అమలు చేయకపోవడం, చట్టంలోని లొసుగులను వారికి అనుకూలంగా మలుచుకుంటుండడం కూడా ఇలా విచ్చలవిడిగా మహిళలపై అత్యాచారాలు, వేధింపులు, అఘాయిత్యాలు ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోవడానికి సాక్షిభూతంగా నిలుస్తున్నాయి. మనదేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు లభించి దాదాపు 76 సంవత్సరాలు పూర్తి అయినా ఇంకా మహిళలు పట్టపగలు కూడా ఒంటరిగా బయటకు వెళ్ల లేని దౌర్భాగ్యస్థితి మనదేశంలో రాజ్యమేలుతున్నది అనే మాట ఎవరు కాదనలేని పచ్చియదార్థం. అహింసావాది, మన జాతిపిత మహాత్మాగాంధీ సెలవిచ్చినట్లు అర్థరాత్రి నడిరోడ్డున మహిళలు ఎలాంటి భయం, భీతిలేకుండా స్వేచ్ఛగా సంచరించినప్పుడే మన భారతదేశానికి నిజమైన స్వాతంత్ర్యం లభించినట్లు. కానీ మనదేశంలో అర్థరాత్రి మాట దేవుడెరుగు కనీసం ఏదైనా పని నిమిత్తం ముఖ్యంగా నగరాలలోని మహిళలు పట్టపగలు సైతం బయటకు వెళ్లలేని సందిగ్ధావస్థలో నేటి మహిళలు కొట్టుమిట్టాడుతున్నారు. అనే విషయం అక్షర సత్యం. ఏదిఏమైనా మన మహిళాలోకానికి అత్యంత పూర్తిస్థాయిలో రక్షణ కల్పించినప్పుడే ఏ పాలకులు అయినా, పోలీసు న్యాయవ్యవస్థ అయినా తమ కర్తవ్యాన్ని, బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వర్తించినట్లు లెక్క. కానీ మహిళల రక్షణ విషయంలో మనదేశంలో అలాంటి ఆరోగ్యకరమైన పరిస్థితి కనుచూపుమేరలో కూడా కానరావడం లేదు అనేది పచ్చి యదార్థం. ఏమైనా ఎప్పుడైతే మనదేశంలో మహిళలపై నిత్యం ఏదో ఒక ప్రదేశంలో జరుగుతున్న అఘాయిత్యాలు అత్యాచారాలు, వేధింపులు కొంతలో కొంతైన తగ్గుముఖంపడతాయో అప్పుడే మనదేశం పూర్తిస్థాయిలో అభివృద్ధిపథంలో దూసుకుపోయినట్లు లెక్క. కనీసం రాబోయే కాలంలోనైనా మనదేశంలోని మహిళలు ఎలాంటి ఇబ్బందులు వేధింపులు, హింసలకు గురికాకుండా తమ మానాన తాము స్వేచ్ఛగా జీవించే వాతావరణాన్ని కల్పించేలా మన పాలకులు, న్యాయ, పోలీసు వ్యవస్థ చాలా తీవ్రస్థాయిలో కృషిసల్పాలని మనమంతా మనసా, వాచా, కర్మణా హృదయపూర్వకంగా కోరుకుందాం. ●



# రిజర్వేషన్‌ల అమలులో జాప్యమెందుకు?



డాక్టర్ సంగని మల్లేశ్వర్

భారతదేశంలో మొదటిసారి బ్రిటిష్‌కాలంలో 1931లో కులగణన జరిగింది. జనాభాలో ఏ కులం ఎందరు ఉన్నారనేది అప్పుడే పక్కాగా తేలింది. ఆ లెక్క ప్రస్తుత పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లను కలుపుకుని ఉంటుంది. కానీ ఆ తరువాత ఏ ప్రభుత్వమూ కులాలవారీగా జనాభాను లెక్కపెట్టలేదు. దేశంలోనిమెజార్టీ వర్గాలైన ఒబిసిప్రజలు కులగణన చేయాలని దశాబ్దాలుగా డిమాండ్ చేస్తున్నారు. స్వతంత్ర్య భారతదేశంలో మొదటి జనాభా లెక్కల సేకరణ 1951లో జరిగింది. ఓబిసిల జనగణన విషయంలో మాత్రం నవభారతంలో కులతత్వం సమసిపోతుందనే ఒక ఆదర్శపూర్వక భావనతో నాటి ప్రభుత్వం కులగణకు ద్రోహం చేసింది. 2014లో బిసివర్గాల జనాభా లెక్కలు సేకరిస్తామని బిజెపి గతంలో హామీనిచ్చి గద్దెనెక్కి కమిటీ పేరుతో కాలయాపన చేసింది. ఎన్నికల ముందు 2018లో పార్లమెంట్ వేదికగా నాటి హోంశాఖ మంత్రి 2021లో జరగనున్న జనాభా లెక్కలలో బిసి జనగణన సైతం చేపడతామని మొండి చెయ్యి చూపించారు. దీనివల్ల వారి సామాజిక, ఆర్థిక స్థితిగతులు తెలిసి ప్రభుత్వ నిధులు, సంక్షేమ పథకాల విషయంలో తమకు దామాషా ప్రకారం దక్కాల్సినవాటా విషయంలో తమకు రిజర్వేషన్ల కోటా తేలాలంటే తమ జనాభా లెక్కలు తేలితేనే సాధ్యమవుతుందని నేడు దేశవ్యాప్తంగా బిసి వర్గాలు డిమాండ్‌ను ముందుకు తెస్తున్నాయి. నరేంద్రమోడీ గొప్పగా చెప్పుకున్న సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అర్థం ఇదేనని సైతం వారు గుర్తు చేస్తున్నారు. బిసిలు తమ జనాభాలో సగం వంతు మాత్రమే రిజర్వేషన్లు పొందుతున్నారు. 92 ఏళ్ల నాటి డేటా ఆధారంగానే ఒబిసిలకు ఆర్థిక, సామాజిక ఫలితాలు అందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 1980లో వెలుగు చూసిన మండల్ కమిషన్ నివేదిక ఎస్సీ, ఎస్టీ లాగా ఇతర వెనుకబడిన తరగతుల వారు సైతం అనేక రకాల వివక్షకు గురవుతున్నారని, ఆ వర్గాలకు విద్యావకాశాల్లో, ప్రభుత్వ ఉద్యోగాలలో సమప్రాతినిధ్యం ఇంకా దక్కలేదని తేల్చిచెప్పింది. 1990లో విశ్వనాథ్ సింగ్ ప్రభుత్వ మండల్ కమిషన్ నివేదికని ఆమోదించడంతోపాటు బిసి వర్గాలకు విద్యావకాశాలు, ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్స్ సౌకర్యం కల్పించింది. 1931 నాటి జనాభా లెక్కలనే ప్రాతిపదికగా తీసుకుని బిసి రిజర్వేషన్లను 27శాతంగా నిర్ణయించింది. బిసిల రిజర్వేషన్ సక్రమంగా అమలు కావాలంటే రాబోయే జనాభా లెక్కల్లో విధిగా బిసి వర్గాల జనాభా లెక్కలు సైతం సేకరించాలని మండల్ కమిషన్ సిఫార్సు చేసింది. దానికనుగుణంగా 1996లో నాటి దేవగౌడప్రభుత్వం 2001లో జరగనున్న జనాభా లెక్కల్లో బిసిల జనాభా లెక్కలు తేల్చాలని పార్లమెంటులో ఏకగ్రీవ తీర్మానంద్వారా ప్రకటించింది. ఆనాడు అధికారంలోఉన్న వాజ్‌పేయి నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం, ఆర్‌ఎస్‌ఎస్ ఆదేశాలకు అనుగుణంగా మా ప్రభుత్వం బిసిజనగణన చేపట్టబోదు అంటూ నిర్మొహమాటంగా తోసిపుచ్చింది. ఆ కారణంగా స్వతంత్ర్య భారతదేశంలో చేపట్టాల్సిన మొట్టమొదటి బిసి జనగణన అటకెక్కింది. 2011లో యూపిఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు బిసిల జనగణనకు ప్రయత్నం జరిగినప్పటికీ కారణాలేమిటో కానీ ఆ గణన సరిగా జరగలేదని వివరాలను దాచిపెట్టింది. పైగా తప్పుల తడకగా ఉన్నదని ప్రభుత్వమే అంగీకరించడం వెనుక బిసిలుఅంటే అగ్రవర్ణాలకు ఎంతటి వ్యతిరేకతఉన్నదో అర్థంచేసుకోవచ్చు. 2014లో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఒబిసి డేటా బయటకు రాకుండా నాటి నుంచి నేటివరకు పాలకులు జాగ్రత్తపడ్డారు. 2021లో జనాభా లెక్కలు కొవిడ్ కారణంగా ఆగిపోయాయని చెప్పే కేంద్ర ప్రభుత్వం కొవిడ్ తగ్గినా జనాభా లెక్కలు మాత్రం మొదలు పెట్టలేదు. ఒబిసిల గణాంకాలు తేలితే ఆర్థిక, సామాజిక, రాజకీయంగా రిజర్వేషన్లు పొందుతారని కుట్రతో జనగణన చేయడం లేదనే విమర్శ ఉంది. ఈ దేశంలో పులులకు, సింహాలకు సైతం లెక్కలు ఉంటాయి. మా బిసివర్గాల జనాభా ఎంతో తేల్చడానికి అభ్యంతరం ఏమిటి? అంటూ ఒబిసి సమాజం ప్రశ్నిస్తున్నది. ఓట్లు మావి సీట్లు మీకా? అంటూ మెజార్టీ ప్రజల మనోగతాన్ని తెలియచేస్తున్నారు. ఎన్నికల కాలం వచ్చేసరికి నేడు దేశంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు బిసి జనగణనకి మద్దతుగా దంబాచారం చేస్తున్నాయి. తెలంగాణ, ఎపి, బీహార్, ఒడిశా, రాష్ట్రాల అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానాలు ఆమోదించాయి. అధికారంలో లేనప్పుడు బిజెపి సైతం స్వయంగా బిసి జనగణనకు మద్దతునిచ్చి, ఒబిసిగా చెప్పుకునే నరేంద్రమోడీ ప్రధానిగా ఎలాంటి కదలిక లేకపోవడాన్ని మెజార్టీవర్గాల ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. 1953లో ఏర్పర్చిన కాకా కాలేల్కర్ కమిషన్ఇచ్చిన రిపోర్టు ఏమైనవప్పటికీ రాష్ట్రప్రభుత్వాలు రిజర్వేషన్లు పెంచుకోవడమనేది స్పష్టంగా చెప్పడం జరిగింది. దాని ఆధారంగా తమిళనాడు ప్రభుత్వం 50శాతం పైగా అమలుచేస్తుంది. సామాజిక వివక్షకు గురైన తమకు సామాజిక న్యాయం అందించాలని ఒకవైపు బిసి వర్గాలు ఉద్యమిస్తుంటే వారి ఉమ్మడి ప్రయోజనాలను దెబ్బతీసేలా అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్స్ఇచ్చి పుండుమీద కారం చల్లినట్లు చేసింది. ఈ పరిణామాలతో మరింత ఆగ్రహించిన బడుగులు జనాభాలో మేమెంతో మాకంతా శాతం వాటా ప్రభుత్వపథకాలలో నిగ్గుతేల్చాలని నిలదీస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతర్వాత ఒబిసిల జనగణన చేయాలని, అసెంబ్లీ సాక్షిగా తీర్మానం చేసింది. ఇటీవల పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రానికి లేఖరాశారు. అధికారికంగా మాత్రం స్వతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జనాభా లెక్కల్లో కేవలం ఎస్సీ, ఎస్టీల లెక్కలే వేస్తున్నారు తప్ప ఒబిసిలను పరిగణనలోకి తీసుకోవడం లేదు. బిసి జనాభా ఇంతా అని తేలితే దానికితగ్గట్టు చట్టసభల్లో ప్రాతినిధ్యంకోసం రాజకీయ రిజర్వేషన్ డిమాండ్ వస్తుంది కాబట్టి, దాన్ని నివారించడానికి ఈ జనగణన చేపట్టడం లేదు. ఏ ప్రాతిపదిక కింద ఒసిలకు పదిశాతం రిజర్వేషన్ ఇచ్చారు? నిజంగానే శాస్త్రీయంగా ఏదైనాకమిషన్ నివేదిక ఉందా?1993లోనే సుప్రీంకోర్టు జనాభా దామాషా ప్రకారం చూపగలిగితే పెంచుకోవచ్చని స్పష్టం చేసింది. చిత్తశుద్ధిఉంటే రాజ్యాంగ సవరణ ద్వారా ఎప్పుడో సవరించేవాళ్లు. కాంగ్రెస్, బిజెపిలు అధికారంలో ఉండి ఒబిసిల రిజర్వేషన్లకు మొదటి నుండి అడ్డంకులు సృష్టిస్తున్నాయి. ●

# జడ్జిల నియామకాల్లో ఇంత జాప్యమా?

## కేంద్రంపై సుప్రీంకోర్టు అసహనం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** దేశవ్యాప్తంగా న్యాయమూర్తుల నియామకాల్లో జరుగుతున్న జాప్యంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. గతేడాది నవంబర్ నుంచి సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సులు 70 వరకు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించింది. వాటిని ఇన్నాళ్లు ఎందుకు పెండింగ్‌లో ఉంచారని కేంద్రాన్ని ప్రశ్నించింది. న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సుధాంశు ధూలియాలతో కూడిన సుప్రీం కోర్టు బెంచ్ ఈ సమస్య పరిష్కారానికి అటార్నీ జనరల్ కార్యాలయాన్ని చొరవ తీసుకోవాలని పేర్కొంది. దీనికి అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి ఏడు రోజుల సమయం అడిగారు. దీనిపై జస్టిస్ సంజయ్ కిషన్ స్పందిస్తూ 'నేను ఎన్నో చెప్పాలనుకున్నాను. కానీ నేను నియంత్రించుకుంటున్నాను. సమస్య పరిష్కారానికి అటార్నీ జనరల్ ఏడు రోజులు మాత్రమే సమయం అడిగారు. నేను ఇప్పటికి మౌనంగా ఉంటున్నారు. వచ్చేసారి ఇక ఊరుకోను. అటార్నీ జనరల్ కార్యాలయమే కేంద్రం దగ్గరున్న పెండింగ్ సిఫార్సుల సమస్యను పరిష్కరించాలి. ఎందుకంటే న్యాయమూర్తుల కొరత అన్నది అతి పెద్ద సమస్య' అని జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ కుండబద్దలు పెట్టారు. జడ్జీల నియామకం జాప్యం అవుతున్న కొద్దీ చాలా మంది లాయర్లు తమ దరఖాస్తుల్ని వెనక్కి తీసుకుంటున్నారని, అత్యంత ప్రతిభ కలిగిన లాయర్లు న్యాయమూర్తుల పదవుల్లోకి రాకుండా ఉండడం ఆందోళన కలిగించే అంశమని అన్నారు. కిందటి వారం వరకు 80 సిఫార్సులు పెండింగ్‌లో ఉన్నాయి. ఆ తర్వాత 10 మంది నియామకం జరిగింది. ఇప్పుడు పెండింగ్‌లో 70ఉన్నాయి. వాటిలో 26 న్యాయమూర్తుల బదిలీలకు సంబంధించినవి. ఒక సమస్యాత్మక హైకోర్టుకు సంబంధించిన ప్రధాన న్యాయమూర్తి నియామకం కూడా ఇంకా పెండింగ్‌లో ఉంది' అని జస్టిస్ కౌల్ వివరించారు. న్యాయమూర్తుల నియామకం అంశంలో కేంద్రం ఎందుకు మీనమేషాలు లెక్కిస్తుందో అర్థం కావడం లేదన్నారు.

# నెల్సన్ మండేలా మనవరాలు కేన్సర్‌తో మృతి



**దక్షిణాఫ్రికా, సెప్టెంబరు 27:** జాతి వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన నల్లజాతి సూరీడు, దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడు నెల్సన్ మండేలా మనవరాలు జోలెకా మండేలా(43) చనిపోయారు. రచయిత, ఉద్యమకారిణి అయిన జోలేకా రొమ్ము కేన్సర్‌తో పోరాడుతూ కన్నుమూశారు. కేన్సర్ చికిత్స కోసం ఈ నెల 18న జోలేకా మండేలా ఆసుపత్రిలో చేరారు. ఊపిరితిత్తులతో పాటు ఆమె శరీరంలోని ప్రధాన భాగాలకు కేన్సర్ కణాలు వ్యాపించాయి. దీం తో సోమవారం సాయంత్రం ఆమె కన్నుమూశారు. ఇన్ని రోజు లు ఆమెను జాగ్రత్తగా చూసుకున్న వైద్య బృందానికి ధన్య వాదాలు అని ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు వెలువడింది. 1980 లో జన్మించిన జోలేకా మండేలా తన చివరి శ్వాసవరకు రచయితగా, ఆరోగ్య సంరక్షణ కార్యకర్తగా, న్యాయం కోసం ప్రజాగళం వినిపించిన ఉద్యమకారిణిగా పనిచేశారు. జోలేకామండేలాకునలుగురు పిల్లలున్నారు. తనకు కేన్సర్ సోకడంతో దానికి సంబంధించిన చికిత్స, తన చిన్నతనంలో లైంగిక వేధింపులు, డ్రగ్స్‌కు అలవాటు తదితర అంశాలపైఇటీవలే డాక్యుమెంట్‌లో పేర్కొన్నారు.జోలేకామండేలా మృతిపట్ల నెల్సన్ మండేలా ఫౌండేషన్ సంతాపం తెలిపింది. 32 యేళ్ల వయసులో తొలిసారి ఆమెకు కేన్సర్ సోకడంతో చికిత్స చేయించుకున్నారు. అనంతరం 2016లో మళ్లీ కేన్సర్ తిరగబెట్టడంతో ఆమె మృతి చెందారు.



# పెళ్లి వేడుకలో అగ్నిప్రమాదం

## ఇరాక్‌లో 100 మందికిపైగా సజీవదహనం

**మొసూల్, సెప్టెంబరు 27:** ఇరాక్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఓ పెళ్లి వేడుకలో పేల్చిన బాణసంచా కారణంగా ఘోర అగ్నిప్రమాదం చోటు చేసుకొని 100మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఇరాక్‌లోని నినెవెహ్ ప్రావిన్స్‌లో మంగళవారంరాత్రి ఈ దుర్ఘటన జరిగింది. స్థానిక కథనాల ప్రకారం, హామ్‌దానియా ప్రాంతంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం రాత్రి పెళ్లి వేడుక జరుగుతుండగా ఉన్నట్టుండి మంటలురేలరేగాయి. చూస్తుండగానే అవి హాల్ అంతా వ్యాపించాయి. దీంతో ఈ వేడుకలో పాల్గొన్న అతిథులు, కుటుంబసభ్యులు అందులో చిక్కుకుపోయారు. సమాచారమందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ దుర్ఘటనలో 114 మంది ప్రాణాలు కోల్పోయినట్లు నినెవెహ్ ప్రావిన్స్ ఆరోగ్యశాఖ వెల్లడించింది. మరో 150 మంది గాయపడ్డారు. క్షతగాత్రుల్లో కొంతమంది పరిస్థితి విషమంగా ఉంది. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ప్రమాదానికి గల కారణాలపై స్పష్టతరాలేదు. అయితే పెళ్లి వేడుకలో పేల్చిన బాణసంచా కారణంగానే ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు స్థానిక వర్గాలు పేర్కొన్నాయి. వేడుక జరుగుతున్న సమయంలో కొందరు టపాసులను పేల్చారు. ఈ క్రమంలోనే పాండ్రీయలకు మంటలు అంటుకున్న క్షణాల్లో వ్యాపించినట్లు సదరు వర్గాలు తెలిపాయి. ఘటన సమయంలో వధూవరులు స్టేజీపై డ్యాన్స్ చేస్తున్నారు. ప్రమాదంలో వారు కూడా గాయపడినట్లు తెలుస్తోంది.

# నా పేరిట సొంత ఇల్లు లేదు..

## లక్షలాది ఆడబిడ్డలను సొంతింటి యజమానులను చేసిన కేంద్రప్రభుత్వం: ప్రధాని మోడీ



**బొడేలీ, సెప్టెంబరు 27:** తన పేరిట ఓ ఇల్లు లేదని, అయితే దేశంలోని లక్షలాది ఆడబిడ్డలను కేంద్రంలోని తమ ప్రభుత్వం సొంత ఇంటియజమానులుగా మార్చిందని ప్రధానమంత్రి నరేంద్రమోడీబుధవారం అన్నారు. గుజరాత్‌లో మంగళవారం నుంచి ప్రారంభమైన రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని మోడీ వచ్చిన సందర్భంగా చొటేదేపూర్ జిల్లాలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన తర్వాత మాట్లాడారు. దాదాపు రూ. 5వేల కోట్ల విలువైన ప్రాజెక్టుల్లో రూ.4.500కోట్ల వ్యయమైన విద్యా రంగప్రాజెక్టులను ప్రధానిమోడీ ఈ జిల్లాలోని బొడేలీ పట్టణం లో ప్రారంభించారు. అయితే ఈ పట్టణంలో ఎక్కువగా గిరి జనుల ఆధిపత్యమే కొనసాగుతుంది. తాను ఈ రాష్ట్ర ముఖ్య మంత్రిగా కొనసాగిన కాలంలో మీతో ఎక్కువ సమయం గడిపే అవకాశంవచ్చిందని, పేదలు ఎదుర్కొంటున్న కష్టాలు, అంశాల గురించి తనకు అవగాహన ఉందని, వాటిని పరిష్కరించేందుకు తాను ప్రయత్నించానని ప్రధాని మోడీ అన్నారు. ప్రస్తుతం తానుఎంతో సంతృప్తిగా ఉన్నానని, కేంద్రంలోని తమ ప్రభుత్వం దేశవ్యాప్తంగా పేదలకోసం నాలుగుకోట్ల ఇళ్లను నిర్మించిందన్నారు. పేదలకోసం, వారి గూడు కోసం గత ప్రభుత్వాలు చేసిందేమీ లేదన్నారు. తాము వారు ఆత్మగౌరవంతో బతికేందుకు పేదల కోసం ఇళ్ల నిర్మించామని ప్రధాని మోడీ అన్నారు. అయితే దేశంలోని పేదలప్రజల అవసరాల మేరకు మధ్యవర్తుల ప్రమేయంలేకుండా తమ ప్రభుత్వం ఆవాసాలను నిర్మిస్తున్నదని అన్నారు.ఆక్రమంలోనే లక్షలాది ఇళ్లను నిర్మించి మహిళల పేరిట రిజిస్టర్ చేయించామన్నారు. అయితే తనకంటూ తన పేరిట ఇల్లు లేనప్పటికీ, తమ ప్రభుత్వం దేశంలోని ఆడబిడ్డలను సొంత ఇంటి యజమానులను చేయగలిందని, ఈ విషయంలో తాను చాలా సంతృప్తిలో ఉన్నానని ప్రధాని మోడీ అన్నారు. ఇదిలా ఉండగా గుజరాత్‌లోని గాంధీనగర్‌లో రాష్ట్ర ప్రభుత్వ విద్యావిభాగానికి చెందిన విద్య సమీక్ష కేంద్ర పేరిట ఏర్పాటయిన కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌పట్ల ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా చాలా ఆకర్షితుదయ్యారని ప్రధాని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇటువంటి విద్య సమీక్ష కేంద్రాలను దేశవ్యాప్తంగా నెలకొల్పాలని తనను ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా కోరినట్లు ప్రధాని మోడీ తెలిపారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఏర్పాటైన విద్య సమీక్ష కేంద్రాన్ని ఇటీవల ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా సందర్శించారు. అయితే కార్యక్రమం తర్వాత దేశంలోని అన్నిజిల్లాల్లోనూ ఇటువంటి విద్యా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఈ ప్రాజెక్టుకు తమ వంతు సహకరించేందుకు ప్రపంచ బ్యాంకు సిద్ధంగాఉందని అన్నట్లు ప్రధాని నరేంద్రమోడీ తెలిపారు.మూడుదశాబ్దాల నుంచి సందిగ్ధంలో ఉన్న నూతన జాతీయ విద్యావిధానాన్ని ఎట్టకేలకు తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ప్రధానిమోడీ అన్నారు. ఈ సందర్భంగా పేర్లేవీ ప్రస్తావించకుండానే విపక్షాలపైధ్వజమెత్తారు. రిజర్వేషన్లపై కూడా వారు రాజకీయాలు చేస్తున్నారన్నారు.తానుగుజరాత్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యేవరకు గిరిజన ప్రాంతాల్లో ఓ సైన్సు పాఠశాల లేదని, ఇటువంటి స్థితిలో, సైన్సు స్కూళ్లు లేని స్థితిలో మీరు ప్రతిష్ఠాత్మకమైన మెడికల్, ఇంజినీరింగ్ కాలేజీల్లో ప్రవేశాలు పొందడం ఎలా సాధ్యమవుతుందని ప్రధాని అన్నారు.

# మణిపూర్ వెళ్లేందుకు మోడీకి ఒక్కరోజు కూడా వీలు కాలేదా?: కాంగ్రెస్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** మణిపూర్ పర్యటించేందుకు ప్రధాని నరేంద్ర మోడీకి సమయం లేదంటూ కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు. మణిపూర్‌లో కల్లోలిత పరిస్థితులను పరిశీలించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఒక్క రోజు సమయం కూడా ఎందుకు దొరకడం లేదో అర్థం కావడం లేదు. అన్ని రాష్ట్రాల్లో పర్యటిస్తున్న ఆయనకు మణిపూర్‌ను సందర్శించే సమయం లేకపోవడం ఎంతో బాధాకరం. దేశంలో ఏం జరుగుతున్నా మోడీకి పట్టింపులేదు. మణిపూర్ రాష్ట్రాన్ని విడిచిపెట్టారు. ప్రధానమంత్రి అధికారంలోకి రావాలని మాత్రమే ఆరాటపడుతున్నారు' అని ఆయన ఎక్స్ వేదికగా మండిపడ్డారు. మరోవైపు ఇదే అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా మోడీపై విమర్శలు గుప్పించారు. ' 147 రోజులుగా మణిపూర్ ప్రజలు బాధపడుతున్నారు. కానీ ప్రధానికి మణిపూర్ రాష్ట్రాన్ని సందర్శించడానికి సమయం లేదు. మణిపూర్ హింసలో విద్యార్థులను లక్ష్యంగా చేసుకున్న భయానక ఫోటోలు మరోసారి యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేశాయి. ఈ గొడవలో మహిళలు, పిల్లలను హింసించడం ఆయుధంగా మారిందని ఇప్పుడు స్పష్టమవుతోంది. అందమైన మణిపూర్ రణరంగంగా మారడానికి కారణం బిజెపి. ప్రధాని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్‌ను తొల గిస్తేనే అక్కడి హింసాకాండను ఆపేందుకు మొదటి అడుగువేసినట్లు అవుతుంది'అని ఖర్గే పేర్కొన్నారు. జాతుల మధ్యవైరంతో అట్టుడికి పోయిన ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో జులైలో అదృశ్యమైన ఇద్దరు విద్యార్థులు, సాయుధ మూకల చేతిలో హతకు గురైన విషయం విదితమే. వారి మృతదేహాల ఫోటోలు ఇంటర్నెట్‌పై ఆంక్షలు ఎత్తివేయడంతో వెలుగులోకి వచ్చాయి. సోమవారం రాత్రి నుంచి సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో మళ్లీ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.

# పన్నూపై నిషేధం విధించండి

## కెనడా హిందూ గ్రూపుల విజ్ఞప్తి



**ఒట్టావా, సెప్టెంబరు 27:** ఖలిస్థానీ టెర్రరిస్టు గురుపత్వంత్ సింగ్ పన్నూపై కెనడాలో నిరసన పెరుగుతోంది. అతడు హిందువులపై విద్వేషపూరిత ప్రసంగాలు చేయడంతో ది హిందూ ఫోరం కెనడా (హెచ్‌ఎఫ్‌సి) ఆగ్రహం వ్యక్తం చేసింది. అతడు కెనడాలో అడుగుపెట్టకుండా నిషేధం విధించాలని ప్రభుత్వాన్ని కోరింది. అతడు భారతీయుల్లో భయాన్ని పెంచుతున్నాడని ఆరోపిం చింది. హెచ్‌ఎఫ్‌సికి చెందిన లీగల్ కౌన్సిల్ పీటల్ థ్రోనింగ్ మంగళవారం దేశ ఇమ్మిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్‌ను కలిశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎఫ్‌సి ఆందోళనను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఇమ్మిగ్రేషన్ శాఖ తగిన దర్యాప్తు జరిపి పన్నూపై చర్యలు తీసుకోవాలని కోరారు.' గురుపత్వంత్‌సింగ్ పన్నూ అమెరికాకు చెందిన సిఖ్స్ ఫర్ జస్టిస్‌కు ప్రతినిధిగా ఉన్నారు. అతడు సిక్కులకు ప్రత్యేక దేశం కావాలని కోరుతున్నారు. ఈ క్రమంలో అతడు హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యపై ప్రకటన విడుదల చేశాడు. ఇప్పటికే పన్నూ,అతడి గ్రూపుపై భారత ప్రభుత్వం ఉగ్రవాదులుగా ప్రకటించింది.అతడు హింసాత్మక వేర్పాటు వాదాన్ని ప్రోత్సహిస్తున్నాడు. అతడు ఇటీవల ప్రకటన చేసిన సమయంలో కెనడాలో ఉన్నాడా అనే విషయంపై దర్యాప్తు చేయాలి. ఆ సమయంలో ఇక్కడ ఉంటే తగిన చర్యలు తీసుకోవాలి.అతడిని కెనడాలోకి రాకుండా నిషేధించాలి' అని హెచ్‌ఎఫ్‌సి తరపు పీటర్ కోరారు. సిఖ్స్‌ఫర్ జస్టిస్ (ఎస్జేఎఫ్) నేత గురు పత్వంత్ సింగ్‌పన్నూపై ఇప్పటికే భారత్ కన్నెర్ర చేసింది. పంజాబ్‌లోని ఆ వేర్పాటువాద నేత ఆస్తులను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) శనివారం జప్తు చేసింది. ఖలిస్థాన్ మద్దతుదారుడు హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్య అంశంపై కెనడాతో వివాదంరగులుతున్నవేళ, సామాజిక మాధ్యమాల్లో హిందువులపై పన్నూ తీవ్రస్థాయిలో రెచ్చిపోయాడు.కెనడా విడచి వెళ్లాల్సిందిగా హెచ్చరికలు జారీ చేశాడు.

# నిజ్జర్ హత్య వెనుక పాక్ ఐఎస్ఐ!



**ఇస్లామాబాద్, సెప్టెంబరు 27:** ఖలిస్థానీ సానుభూతిపరుడు హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యపై జస్టిస్ ట్రూడో చేసిన వ్యాఖ్యలతో భారత్, కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ క్రమం లో నిజ్జర్ హత్యకు సంబంధించి కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ ఘటనలో పాకిస్థాన్ గూఢచర్య సంస్థ ఐఎస్ఐ హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు నిఘా వర్గాల సమాచారాన్ని వెల్లడించాయి. భారత్–కెనడా మధ్య సంబంధాలను దెబ్బతీసేందుకే ఐఎస్ఐ. నిజ్జర్‌ను అంతమొందించి ఉంటుందని నిఘా వర్గాలు చెబుతున్నాయి. ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ చీఫ్ నిజ్జర్‌కు కెనడాలో ఉంటున్న పాక్ ఐఎస్ఐ నిఘా ఏజెంట్లలో సంబంధాలున్నాయి. కెనడాకు వచ్చే తమ గ్యాంగ్ స్టర్లకు పూర్తి మద్దతు ఇవ్వాలని ఐఎస్ఐ గత కొన్నేళ్లుగా నిజ్జర్‌పై ఒత్తిడి పెం చుతోంది. కానీ అతడు మాత్రం ఖలిస్థానీ నేతలకు అనుకూలంగా పని చేస్తున్నాడు. ఇక స్థానికంగా పాపులారిటీ పెంచుకున్న అతడు, డ్రగ్స్ అక్రమ దందాను నియంత్రిస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలోనే అతడిపై కోపం పెంచుకున్న ఐఎస్ఐ నిజ్జర్‌ను హత్య చేసేందుకు కుట్ర పన్నినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఇద్దరు ఏజెంట్లకు ఈ బాధ్యతను అప్పగించినట్లు నిఘా వర్గాల సమాచారం. ఇక కెనడాలో నిజ్జర్ ఉంటున్న ప్రాంతానికి చుట్టుపక్కల ఐఎస్ఐ మాజీ అధికారులు నివసిస్తున్నట్లు తెలిసింది. వీరిలో మేజర్ జనరల్స్ నుంచి హావల్దార్ స్థాయి అధికారులు ఉన్నారు. వీరి ద్వారానే నిజ్జర్ కదలికలను తెలుసుకున్నట్లు తెలిసింది. ఈ యేడాది జూన్‌లో హర్‌దీప్ సింగ్ నిజ్జర్ కెనడాలో హత్యకు గురయ్యాడు. బ్రిటిష్ కొలంబియాలోని సర్రే ప్రాంతంలో ఓ గురుద్వారా సాహిజ్ ప్రాంగణంలో గుర్తుతెలియని వ్యక్తులు అతడిని కాల్చి చంపారు. నిషేధిత ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ చీఫ్,' గురునానక్ సిక్ గురుద్వారా సాహిబ్' అధిపతి అయిన హర్‌దీప్, భారత్‌లో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల జాబితాలో ఒకడు. అతడి తలపై రూ.10లక్షల రికార్డు ఉంది. ఈ హత్య వెనుక భారత ఏజెంట్ల హస్తం ఉండొచ్చంటూ కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో చేసిన వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు రాజుకున్నాయి.

## ఇ-మెయిల్ చూడని వైనం..

# 'బెయిల్' వచ్చినా 3యేళ్లు జైల్లోనే!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** ఓ కేసులో శిక్ష అనుభవిస్తోన్న వ్యక్తి, బెయిల్ కోసం ప్రయత్నించినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం అతడికి శాపంగా మారింది. న్యాయస్థానం బెయిల్ ఇచ్చినప్పటికీ, అందుకు సంబంధించి ఇ-మెయిల్‌లో వచ్చిన ఆర్డరు కాపీని అధికారులు తెరవకపోవడంతో అతడు మూడేళ్లపాటు జైల్లోనే ఉండాల్సి వచ్చింది. దీని తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం నిందితుడికి రూ.లక్ష పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ఉదంతం గుజరాత్‌లో వెలుగు చూసింది. గుజరాత్‌కు చెందిన చందన్‌జీ ఠాకూర్ (27) ఓ హత్య కేసులో దోషి. దీంతో అతడు జీవితఖైదు అనుభవిస్తున్నాడు. అయితే సెప్టెంబరు 29, 2020న అతడి శిక్షను గుజరాత్ హైకోర్టు నిలిపివేసింది. ఇందుకు సంబంధించి హైకోర్టు రిజిస్ట్రీ జైలు అధికారులకు ఆర్డరు కాపీని ఇ-మెయిల్‌లో పంపించింది. కానీ జైలు అధికారులు మాత్రం మెయిల్‌లో ఉన్న అటాచ్‌మెంట్‌ను తెరిచి చూడలేదు. దాంతో ఇప్పటివరకు జైల్లోనే ఉండాల్సి వచ్చింది. తాజాగా అతడు బెయిల్ కోసం మళ్లీ హైకోర్టును ఆశ్రయించడంతో అధికారుల నిర్వాకం వెలుగులోకి వచ్చింది. ఈ అంశాన్ని గుజరాత్ హైకోర్టు తీవ్రంగా పరిగణించింది.' బెయిల్ ఆర్డరు కాపీలు కోర్టు రిజిస్ట్రీ నుంచి జైలు అధికారులకు చేరినప్పటికీ అందులోని అటాచ్‌మెంట్‌ను మాత్రం ఓపెన్ చేయలేకపోయారు.అంతేకాకుండా ఆ ఇ-మెయిల్‌ను జిల్లా సెషన్స్ కోర్టుకు పంపినప్పటికీ, అక్కడకూడా సరైన పర్యవేక్షణ కనిపించలేదు. దరఖాస్తుదారుడికి బెయిల్ వచ్చినప్పటికీ ఆ స్వేచ్ఛను అతడు ఆస్వాదిం చలేక పోయాడు' అని హైకోర్టుధర్మాసనం పేర్కొంది.బాధితుడి దీనస్థితిని పరిగణనలోకి తీసుకొన్న ధర్మాసనం,అధికారులు నిర్లక్ష్యం వహించినందుకుగాను అతడికి రూ.లక్ష పరిహారాన్ని అందించాలని గుజరాత్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అంతేకాకుండా కొవిడ్ సమయంలో ఇలా మెయిల్‌లో ఇచ్చిన ఆదేశాలన్నీ అమలయ్యాయా? లేదా అనే విషయాన్ని తెలియచేయాలని జిల్లా లీగల్ సెల్ అథారిటీకి సూచించింది.

# రోడ్డుపై అత్యాచార బాధితురాలు, సాయం కోరినా కనికరించని వైనం



**భోపాల్, సెప్టెంబరు 27:** సమాజంలో మహిళలకు రక్షణ లేకుండా పోతోంది. ఇంటా, బయటా నిత్యం ఏదో ఒకచోట వేధింపులు ఎదరవుతూనే ఉన్నాయి. చిన్నారుల నుంచి పండు ముసలి వరకు ఎవరిని వదిలిపెట్టడం లేదు. దాడులు, వేధింపులు, అఘాయిత్యాలు, అత్యాచారాలతో మృగాళ్లు రెచ్చిపోతున్నారు. ఎన్ని కఠిన చట్టాలు తీసుకొచ్చినా మహిళలపై నేరాలు తగ్గడం లేదు. దుర్మార్గుల ప్రవర్తనలో ఎలాంటి మార్పు రావడంలేదు. తాజాగా మధ్యప్రదేశ్‌లో సభ్యసమాజం తలదించుకునే ఘటన ఒకటి వెలుగు చూసింది. మైనర్ (12) కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అత్యంత పాశవికంగా అఘాయిత్యానికి ఒడిగట్టారు. అత్యాచార బాధితురాలు ఒంటిపై గాయాలతో, ప్రతి ఇంటికి వెళ్తూ సాయం కోసం అర్థించే దృశ్యాలు సోషల్ మీడియాలో కలవరం రేపుతున్నాయి. అర్ధనగ్నంగా, రక్తస్రావంతో బాలిక బాధపడుతూ కనిపిస్తుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ దారుణ ఘటన ఉజ్జయిని సమీపంలోని బాద్‌నగర్ రహదారిపై చోటుచేసుకుంది. ఈ దిగ్భ్రాంతికర దృశ్యాలు రోడ్డుపై ఉన్న సిసికెమెరాల్లో రికార్డయ్యాయి. షాక్‌కు గురిచేస్తోన్న ఈ వీడియో 12 ఏళ్ల వయసున్న ఓ బాలిక ఇంటిపై ఓ క్లాత్‌తో వీధుల్లో తిరుగుతూ కనిపిస్తుంది. రోడ్డు మీద ప్రజలు ఆమెను చూస్తూ ఉన్నారే తప్ప సాయం చేసేందుకు మాత్రం ముందుకు రాకపోవడం మరింత సిగ్గుచేటు. సహాయం కోసం ఓ వ్యక్తిని సంప్రదించగా అతను బాలికను వెళ్లిపొమ్మంటూ నెట్టేయడం వీడియోలో స్పష్టంగా తెలుస్తోంది. చివరికి బాధితురాలు ఓ ఆశ్రమానికి చేరుకుంది. అక్కడ ఓ పూజారి ఆమెను చూశారు. ఆమెపై టవల్ కప్పి జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు జరిపిన పరీక్షల్లో బాలికపై అత్యాచారం జరిగినట్లు నిర్ధారించారు. బాలిక ఒంటిపై తీవ్ర గాయాలుండటంతో మెరుగైన చికిత్స కోసం ఇండోర్ తరలించారు. ప్రస్తుతం చిన్నారి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు దీనిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను వీలైనంత త్వరగా గుర్తించి చర్యలు తీసుకుంటామని ఉజ్జయిని పోలీస్ చీఫ్ సచిన్ శర్మ తెలిపారు. బాలికపై ఎక్కడ అఘాయిత్యం జరిగిందో ఇంకా తెలియరాలేదని, దీనిపై విచారణ జరిపి త్వరలోనే వివరాలు వెల్లడిస్తామన్నారు. ప్రస్తుతానికి బాధితురాలి వివరాలు కూడా తెలియలేదని అయితే ఆమె మాటలు చూస్తుంటే ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కి చెందినట్లు తెలుస్తుందన్నారు. ఈ భయానక సంఘటన మధ్యప్రదేశ్‌లో మహిళలపై జరుగుతున్న ఘోరాలను మరోసారి వెలుగులోకి తెచ్చింది. 2019 నుంచి 2021 మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలో అత్యధికంగా మహిళలు, బాలికల అదృశ్యం కేసులు నమోదయ్యాయి. ఎక్కువ అత్యాచారాల ఘటనలు నమోదయ్యాయి. వాటిలో 50 శాతానికి పైగా నేరాలు మైనర్లపైనే జరిగాయి.

# విద్యార్థుల హత్యతో మణిపూర్‌లో మళ్లీ కలకలం

## అఫ్‌స్పా చట్టం మరో 6 నెలలు పొడిగింపు



**ఇంఫాల్, సెప్టెంబరు 27:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో మళ్లీ కల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. తాజాగా వెలుగులోకి వచ్చిన విద్యార్థుల హత్య దృశ్యాలతో రాష్ట్రంలో మరోసారి నిరసనలు పెల్లుబికాయి. పలు చోట్ల హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో దాదాపు రాష్ట్రమంతటా అఫ్‌స్పా చట్టం పరిధిని విస్తరించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. జాతుల మధ్య వైరంతో అట్టుడికిపోయిన ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో అల్లర్ల సమయంలో మైతేయ్ వర్గానికి చెందిన ఇద్దరు విద్యార్థులు దారుణ హత్యకు గురయ్యారు. వారి మృతదేహాల ఫోటోలు తాజాగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో మరోసారి నిరసనలు చోటుచేసుకున్నాయి. ఈ హత్యలను ఖండిస్తూ విద్యార్థులు కూడా బుధవారం పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. సిఎం నివాసానికి సమీపంలో నిరసనకు దిగారు. ఈ క్రమంలోనే పోలీసులు, ఆందోళనకారుల మధ్య ఘర్షణ చెలరేగింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు నిరసనకారులపై లాఠీచార్జ్ చేశారు. భాష్పవాయువు ప్రయోగించి వారిని చెదరగొట్టారు. ఈ ఘర్షణల్లో పలువురు గాయపడ్డారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రం మొత్తం కల్లోలంగా ఉందని ప్రకటించిన సర్కార్ సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం పరిధిని విస్తరించింది. 19 పోలీస్ స్టేషన్ల పరిధులు మినహా రాష్ట్రవ్యాప్తంగా ఈ చట్టం అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. అక్టోబరు 1వ తేదీ నుంచి ఆరు నెలల పాటు ఈ ఉత్తర్వులు అమల్లో ఉంటాయని వెల్లడించింది. అఫ్‌స్పా చట్టం అమల్లో ఉన్న ప్రాంతాల్లో భద్రతా బలగాలకు విశేషాధికారాలు లభిస్తాయి. వారంట్ లేకుండా వారు ఎక్కడైనా సోదాలు నిర్వహించవచ్చు. ఎవరినైనా అరెస్ట్ చేయవచ్చు. ఈ క్రమంలో సైనికులు ఎవరిని కాల్చి చంపినా వారిపై ఎలాంటి విచారణ జరగదు. ఈశాన్య రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో కొన్నేళ్లుగా ఈ చట్టం అమల్లో ఉండగా గతేడాది మణిపుర్‌లో ఈ చట్ట పరిధిని కుదించారు.

# కావేరీ జలాలపై సుప్రీం కోర్టులో సవాల్ చేస్తాం

## కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య



**బెంగళూరు, సెప్టెంబరు 27:** తమిళనాడుకు కావేరీ జలాలు విడుదల చేయాలంటూ కావేరీ జల నియంత్రణ కమిటీ జారీ చేసిన ఆదేశాలను సుప్రీంకోర్టులో సవాల్ చేస్తామన్నారు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య. బుధవారం మాలె మహదేశ్వర హిల్స్ లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడిన సిఎం సిద్ధరామయ్య తమ వద్ద తగినంత నీరు లేదని జల నియంత్రణ కమిటీకి నివేదిక సమర్పించామని సెప్టెంబరు 25 నాటికి కావేరీ బేసిన్‌లోని నాలుగు రిజర్వాయర్ల ఇన్‌ఫ్లో చాలా తక్కువగా ఉందని వాటి సామర్థ్యంలో 53.04 మాత్రమే ఉందన్నారు. ఈ ఆగస్టు సెప్టెంబరు నెలల్లో గత 123 ఏళ్లలో ఎన్నడూ లేనంత తక్కువ వర్షపాతం నమోదైందని అన్నారు. 12000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలంటూ తమిళనాడు కావేరీ జల నియంత్రణ కమిటీని కోరగా సెప్టెంబరు 28 నుంచి అక్టోబర్ 15 వరకు రోజుకు 3000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాల్సిందిగా కమిటీ కర్ణాటక ప్రభుత్వాన్ని ఆదేశించింది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు చాలా తక్కువ వర్షపాతం నమోదైందని ఇప్పటికీ తాగునీటి సమస్య ఉన్నా వ్యవసాయానికి మాత్రమే నీటిని సమకూర్చగలుగుతున్నామన్నారు. ఇదిలా ఉండగా తమిళనాడు ప్రభుత్వం మొత్తం 12000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని కోరగా 3000 క్యూసెక్కుల నీటి ని విడుదల చేస్తే సరిపోతుందన్న సిడబ్ల్యూఆర్‌సి ఆదేశాలపై కర్ణాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ సంతృప్తిని వ్యక్తం చేశారు.

# ఎంపిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన రమేశ్ బిధూరీకి కీలక బాధ్యతలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** పార్లమెంట్‌లో బిఎస్పీ ఎంపి డానిష్ అలీపై మతానికి సంబంధించి వ్యతిరేక వ్యాఖ్యలు చేసిన బిజెపి ఎంపి రమేష్ బిధూరికీ ఆ పార్టీ కీలక బాధ్యతలు అప్పగించింది. రానున్న రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన సేవల్ని వినియోగించుకునేందుకు ఓ నియోజకవర్గ ఇంఛార్జిగా పార్టీ నియమించింది. రాజస్థాన్ ఉపముఖ్యమంత్రి సచిన్‌పైలట్ టోంక్ నియోజకవర్గం నుంచి పోటీలో దిగనున్నారన్న ఊహాగానాల నేపథ్యంలో అక్కడ ఎలాగైనా గెలిచి తీరాలన్న పట్టుతో ఉన్న బిజెపి రమేహ్ బిధూరికీ పార్టీ నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జిగా బాధ్యతలు అప్పగించింది. ఇటీవల ఆయన ఎంపిపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై స్పీకర్‌తో సహా ప్రతిపక్షాలు విరుచుకుపడ్డాయి. స్పీకర్‌కు కాంగ్రెస్ పార్టీ రాసిన లేఖలో పార్లమెంట్ చరిత్రలో ఎన్నడూ మైనారిటీ వర్గానికి చెందిన సభ్యుడిపై ఇలాంటి పదాలు ఉపయోగించలేదు అని పేర్కొన్నారు. ఆ వ్యాఖ్యలు రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణించారు. వివాదం నేపథ్యంలో బిధురి చేసిన వ్యాఖ్యలపై బిజెపి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. బిజెపి సైతం ఆయన కామెం ట్స్‌ని సీరియస్‌గా తీసు కుంది. ఇంతలో ఎన్నికల బాధ్యతలు అప్పగించడం చర్చనీయాంశం అయింది.

# అమెరికాలో టెక్ సిఇఒ దారుణ హత్య



**వాషింగ్టన్, సెప్టెంబరు 27:** అమెరికాలో ఓ యువ టెక్ సిఇఒ దారుణ హత్యకు గురయ్యారు. బాల్టిమోర్ ప్రాంతంలో ఎకోమ్యాప్ టెక్నాలజీస్ కంపెనీ వ్యవస్థాపకురాలు, సిఇఒ పావాలాపెరి గత సోమవారం తన అపార్ట్‌మెంట్‌లోనే విగత జీవిగా కనిపించారు. ఓ నేరగాడు ఆమెను హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. బాల్టిమోర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లాపెరి ఉంటున్న అపార్ట్‌మెంట్ నుంచి సోమవారం ఉదయం పోలీసులకు ఓ ఎమర్జెన్సీ కాల్ వచ్చింది. ఆమె ఫ్లాట్ నుంచి ఎంతకీ బయటకు రావడం లేదని దాని సారాంశం. దీంతో పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని అపార్ట్‌మెంట్ తలుపు తెరిచి చూడగా లాపెరి విగతజీవిగా కనిపించారు. ఆమె తలకు బలమైన గాయ మైనట్లు గుర్తించారు. దీని కారణంగానే ఆమె మరణించినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈమె హత్యకు 32 ఏళ్ల జేసన్ డీన్ బిల్లింగ్స్లే అనేవ్యక్తి కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. లైంగిక నేరం కేసులో గతం లో శిక్ష అనుభవించిన అతడు గతేడాది అక్టోబరులో జైలు నుంచి విడుదల య్యాడు. అతడు అత్యంత ప్రమాకరమైన వ్యక్తి అని, అతడివల్ల హానీ జరగొ చ్చని బాల్టిమోర్ పోలీసులు ప్రజలను హెచ్చరించారు. అతడి కోసం ముమ్మర గాలింపు చేపట్టారు. అయితే లాపెరితో జేసన్‌కు ఎలాంటి పరిచయంలేదని పోలీసుల దర్యాప్తులో తేలింది. నేరప్రవృత్తిలో భాగంగానే అతడు ఆమెపై దాడిచేసి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తు న్నారు. 26 యేళ్ల లాపెరి 2018లో ఎకోమ్యాప్ టెక్నాలజీస్ పేరుతో స్టార్టప్ కంపెనీని ప్రారంభించారు. తక్కువ కాలంలో ఈ కంపెనీకి మంచి పేరొచ్చింది. మెటా వంటి దిగ్గజసంస్థలకు ఈకంపెనీ సేవలందిస్తోంది.దీంతో ఈ యేడాదిప్రఖ్యాత ఫోర్బ్స్ మ్యాగజైన్ విడుదల చేసిన 30అండర్ 30జాబితాలో చోటు దక్కించుకున్నారు.



బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మధుయాష్కి

## హైకోర్టు తీర్పుచరిత్రాత్మకం

### రాష్ట్రంలో 12సార్లు ప్రశ్నపత్రాలు లీకు

### రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ హైకోర్టు గ్రూప్ 1 పరీక్ష రద్దు చేస్తూ ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకం అని తెలంగాణ ఎన్నికల ప్రచాకమిటీ చైర్మన్ మాజీ ఎంపి మధుయాష్కి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ కెసిఆర్ కెటిఆర్ యువత జీవితాలతో ఆడుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికి 12 సార్లు పరీక్షా పత్రాలు లీక్ చేశారని ఆరోపించారు. యువతను ఉద్యోగాల పేరుతో మోసం చేస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగులకు ఆర్థిక సహాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. వయోపరిమితి సడలించాలని ఆయన కోరారు. కెసిఆర్ కెటిఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు బల్మూరీ వెంకట్ మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సి పై సిబిఐ దర్యాప్తుకు ప్రభుత్వం ఎందుకు వెనకాడుతుందని ప్రశ్నించారు. అక్రమాలు నిగ్గుతేల్చాలంటే వెంటనే సిబిఐతో విచారణ జరిపించాలి. టిఎస్‌పిఎస్ స్వతంత్రప్రతిపత్తి కలిగిన సంస్థను జేబు సంస్థగా కెసిఆర్ మార్చినాడని ఆరోపించారు.

## విభజన హామీలపై పిఎం మోడీని ఎందుకు ప్రశ్నించడం లేదు?

### పిఎం వచ్చిన ప్రతిసారి మొహాలు ఎందుకు చాటేశారు?

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రధానికి అడుగు పెట్టే అర్హత లేదంటున్న ఈ బందిపోట్లకు ఎదురెల్లి మోడీని నిలదీసే దమ్ముమాత్రం లేదంటూ వైస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎద్దేవాచేశారు. ఈయన అడుగడు, ఆయన ఇవ్వడు 10 సంవత్సరాలుగా ఇదే తంతు అన్నారు. నిజంగా దొరకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమైతే, ఐదు సంవత్సరాలలో మోడి వచ్చిన ప్రతిసారి మొహాలు ఎందుకు చాటేశారన్నారు. విభజన హామీల సంగతి ఏంటని ఎందుకు ప్రశ్నించారు. తెలంగాణ దక్కాల్సిన నిధులపై ఎందుకు నిలదీయలేదన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు అనుమతులపై చేసిన పోరాటలు ఎక్కడ అన్నారు. కేంద్రం ఇస్తామన్న రెండు కోట్ల ఉద్యోగాల్లో రాష్ట్రవాటా ఏదని అడిగారా? బయ్యారం స్టీల్ ప్యాక్టరీ, ములుగు గిరిజన విశ్వవిద్యాలయం, ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీల సంగతిపై పోరాటం చేశారా అంటూ ప్రశ్నించారు. యేటా బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండిచేయి ఇస్తుంటే, మీ ఎంపిలు చేతకాని దద్దమ్మలు కాలేదా అన్నారు. గల్లీలో కుస్తీ, ఢిల్లీలో దోస్తీ ఇదే బిజెపి రాష్ట్ర సమతి దోస్తానా అన్నారు. దొరకు కుటంబ క్షేమంపై ఆరాటం తప్ప రాష్ట్ర ప్రజల సంక్షేమంపై సోయి రాదన్నారు. కేసుల నుంచి తప్పించుకునేందుకు మోడి వద్ద మోకరిల్లి, రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టిన ఈ కెసిఆర్ అండ్ కోకు రాష్ట్రంలో ఉండే అర్హత లేదన్నారు.



## ఎస్టీలకు జనరల్ సీట్లలో 8 నియోజకవర్గాలు కేటాయించాలి

### మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్ డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** గిరిజనలకు రాజకీయాధికారం లభించాలంటే జనరల్ స్థానాల్లో 8 సీట్లు కేటాయించాలని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, నల్లగొండ డిసిసి అధ్యక్షుడు శంకర్‌నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ఢిల్లీకి వెళ్ళి ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేను సోనియాగాంధీని కలుస్తామని తెలిపారు.కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే 53 నియోజకవర్గాల్లో గిరిజన ఓట్లు కూడా కీలకమని ఆయన తెలిపారు. లంబాడా సామాజిక వర్గంకు జనరల్ స్థానాల్లో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలు కేటాయించాలని కోరారు. మిర్యాలగూడలో శంకర్‌నాయక్ ఇస్తే సులభంగా గెలవడం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు.మిర్యాలగూడ మమబూబ్‌బాద్, డోర్నకల్, ఇల్లందు, వైరా, ఖనాపూర్, దేవరకొండ, బోథ్, ఆసిఫాబాద్, ములుగు, భద్రాచలం, అశ్వారావుపేట, పినపాక వైరా డోర్నకల్ దేవరకొండ లంబాడాలకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. శంకర్‌నాయక్ మాట్లాడుతూ 50వేల ఓట్లు లంబాడ సామాజిక వర్గం ఓట్లు మిర్యాలగూడలో వున్నాయని తెలిపారు.

# హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కెసిఆరే

### గవర్నర్‌ను అడ్డంపెట్టుకొని బిజెపి గలీజ్ రాజకీయాలు

### కేంద్రీయ విద్యాలయాల కేటాయింపులో తెలంగాణకు మొండి చెయ్యి

### తాండూరులో రెండోసారి ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డినే

### వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు

### రూ.50 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

**తాండూరు, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలో హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కేసీఆరే అని వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా తాం డూరులో ఎమ్మెల్యే ఫైలట్ రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో రూ.50 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా మంత్రులు హరీశ్‌రావు, పట్నం మహేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. విలియమూన్ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కేసీఆరే అని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బ్రహ్మాండంగా పనిచేస్తున్నదని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభు త్వం రాష్ట్రంలో గవర్నర్‌ను అడ్డం పెట్టుకొని గలీజ్ రాజకీయాలు చేస్తున్నదని విమర్శిం చారు. దేశాన్ని కాంగ్రెస్ పార్టీ 6 యేళ్లు, బిజెపి 15ఏళ్లు పాలించిందని.. కానీ ఈరోజు దేశంలోనే తెలంగాణ పాలన అద్భుతంగా ఉందన్నారు. ఈరోజు దేశం మొత్తం కేసీఆర్ పాలన కావాలని రైతులు, ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపుతుందన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి 8కేంద్రీయ విద్యాలయాలను కేటాయించి తెలంగాణ మెండిచేయి చూపించిందని మండిపడ్డారు. ఈ విషయంపె బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు.



బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

తెలంగాణలో బీజేపీ లేచేది లేదు... కాంగ్రెస్ వచ్చేదీ లేదని మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఎవరు ఔనన్నా.. కాదన్నా హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కేసీఆరే అని అన్నారు. కేసీఆరే తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తారని తెలిపారు. తాండూరులో రోహిత్ రెడ్డిని రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని తెలిపారు. మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపి రంజిత్‌రెడ్డి సహకారంతో మరోసారి రోహిత్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని అన్నారు. మరోవైపు రూ. 40కోట్లు కోట్‌పల్లి ఆధునీకరణకు సంబంధించిన ఫైల్ ఫైనాన్స్‌లో ఉందని ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే తప్పకుండా ఫైలను క్లీయర్ చేపిస్తానని మంత్రి హామి ఇచ్చారు. అంతకుముందు మంత్రి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. 9ఏళ్ల టీఆర్ఎస్ పాలనలో తాండూరుకు రూ. కోట్లాది నిధులు తీసుకురావడం జరిగిందని గుర్తుచేశారు. ఎంపి రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ.. అన్ని రాష్ట్రాలలో తెలంగాణ ముందంజలో ఉందన్నారు. కేంద్రం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో అడ్డువేస్తుందని విమర్శించారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. తాండూరు ప్రాంతానికి అడగగానే కోట్లాది నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు, మంత్రులు కటీఆర్, హరీష్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఎదురుదాడులు

### తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క గ్రూప్-1 పరీక్ష నిర్వహించడం చేతకాదు

### బిజెపి రాజ్యసభ సభ్యుడు డా.లక్ష్మణ్

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఒక్క గ్రూప్ 1 పరీక్ష నిర్వహించడం చేతకావడం లేదని బిజెపి రాజ్యసభ సభ్యులు డా.లక్ష్మణ్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కెసిఆర్ కుటుంబం ఫ్రస్టేషన్ ఒకరిని మించి ఒకరు ఏది పడితే అది మాట్లాడుతున్నారన్నారు. ప్రధాని, బిజెపి మీద కెసిఆర్ కుటుంబం అక్కసు వెళ్లగక్కుతున్నారన్నారు. వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు బిజెపిపై ఎదురుదాడి చేస్తున్నారన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి వ్యాఖ్యలను వక్రీకరించి ప్రజల్లో బిజెపిపై వ్యతిరేక భావన కలిగించేందుకు బిఆర్ఎస్ కుట్ర చేస్తుందన్నారు. 1200 మంది ప్రాణాలు ఆ నాటి ప్రభుత్వం బలి తీసుకుందన్నారు. 1200 మంది ప్రాణాలు పోవడానికి కాంగ్రెస్ కారణం కాదా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్‌తో పోటీ పడి కెటిఆర్ విమర్శిస్తున్నారన్నారు. కాంగ్రెస్‌ను విమర్శిస్తే కెటిఆర్‌కు ఎందుకు బాధ అవుతుందన్నారు. 575 టిఎంసిలు రావాల్సి ఉంటే 299 టిఎంపిసలకు కెసిఆర్ అంగీకరించింది వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు. పాలమూరు ప్రజలను మోసం చేసిన మీరు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు గురించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. ప్రాజెక్టులను అడ్డంపెట్టుకుని కెసిఆర్ కుటుంబం కోట్లు గడిస్తుందన్నారు. రాష్ట్రంలో లీకులు, లిక్కర్ ప్రభుత్వం నడుస్తుందన్నారు. బిజెపి బిసి వ్యతిరేక పార్టీ అని కవిత విమర్శిస్తే ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు.



బిజెపి బిసిని దేశానికి ప్రధానిని చేసింది, బిఆర్ఎస్ బిసిల ముఖ్యమంత్రి చేసే దమ్ముందా అంటూ ప్రశ్నించారు. రాజకీయంగా ఎదిగేందుకు ఎన్‌టిఆర్ బిసిలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే బిఆర్ఎస్ గండికొట్టిందన్నారు. 34శాతం ఉన్న రిజర్వేషన్లు 24 శాతానికి కుదించింది వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు మోడి వస్తుంటే బిఆర్ఎస్ నేతలు జీర్ణియించుకోలేకపోతున్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నందుకు ప్రధానికి క్షమాపణ చెప్పాలా? ఈ విషయాన్ని మంత్రి కెటిఆర్ సమాధానం చెప్పాలన్నారు. బిజెపినీ ఎవ్వరూ వీడరు, ఎవరైనా పోయిన పార్టీకి ఎలాంటి నష్టం లేదన్నారు.

## తొమ్మిదేళ్ల క్రితం ఇంట్లో నుంచి పారిపోయిన బాలుని గుర్తింపు

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** మిస్సింగ్ కేసులను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్న మహిళా భద్రత విభాగం ఆధ్వర్యంలోని యాంటి హ్యూమన్ ట్రాఫికిం గ్ యూనిట్ (ఎహెచ్‌టియు) తొమ్మిదేళ్ల క్రితం కనిపించకుండా పోయిన 15 ఏళ్ల బాలుడి ఆచూకిని మంగళవారం నాడు గుర్తించింది. దీనికి సంబంధించిన వివరాలను మహిళా భద్రత విభాగం అదనపు డిజి శిఖా గోయల్ బుధవారం మీడియాకు వెల్లడించారు. బెంగాల్‌లోని హౌరాకు చెందిన సబ్యసాచి దాస్ హైదరాబాద్‌లోని చార్మినార్ వద్ద ఓ నగల వ్యాపారి వద్ద పనిచేసేవాడు. 2014 జూలై నెల 26వ తేదీన 15 ఏళ్ల వయస్సులో అతను హైదరాబాద్‌లోని ఇంటి నుంచి కనిపించకుండా పోయాడు. దీనిపై అతను పనిచేసే దుకానం యజమానితో పాటు తండ్రి కలిసి చార్మినార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసు ఆ తరువాత సిఐడి ఎహెచ్‌టియు విభాగానికి బది లీ అయ్యింది. దాస్ కనిపించకుండా పోయిన కేసును సిఐడి ఎహెచ్‌టియు తొమ్మిదేళ్లుగా విచారించసాగింది. ఈ క్రమంలో అతని ఫోటోను, ఎదిగిన తరువాత ఎలా వు ంటాడనే దానిపై కంప్యూటర్ ద్వారా రూపొందించిన ఫోటోలను మ్యాచింగ్ చేశారు. అనంతరం అతని సెల్‌ఫోన్ సహా ఇతర అంశాలపై దృష్టిసారించారు. అయినప్పటికీ పెద్దగా ప్రయోజనం లేకుండా పోయింది. అయితే కొన్ని రోజుల క్రితం దాస్ తన ఆధార్‌కార్డును అప్‌డేట్ చేసుకున్నాడు. ఈ సమాచారం ఢిల్లీలోని ఆధార్‌కార్డు ప్రధాన కేంద్రానికి వెళ్లింది. దీనికి సంబంధించిన సమాచారం ఎహెచ్‌టియుకు అందింది. దీనిద్వారా రంగంలో దిగిన ఎహెచ్‌టియు ఇన్‌స్పెక్టర్ ముత్యాలు, ఎస్ఐ హరీష్ సహా వారి బృందం విచారణ చేయగా దాస్ ఒడిషా లోని కటక్‌లో ఓ లాడ్జిలో పనిచేస్తున్నట్లు తేలింది, అనంతరం ఎహెచ్‌టియు బృందం మంగళవారం అక్కడికి వెళ్లి దాస్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. తనకు చదువుకోవాలని వుందని, అయితే తన తల్లిదండ్రులు పనిచేయాలని ఒత్తిడి చేయడంతో విధిలేక పారిపోయానని, ఇప్పుడు తాను డిగ్రీ చదువుతున్నానని, ఉద్యోగం కూడా చేస్తున్నానని దాస్ చెప్పాడు. అయితే దాస్‌ను అదుపులో తీసుకున్న ఎహెచ్‌టియు బృందం అతన్ని హైద రాబాద్‌కు తర లించి అతని సోదరులకు అప్పగించారు. దీంతో తొమ్మిదేళ్ల క్రితం నమోదైన మిస్సింగ్ కేసును మూసివేశారు.



ఎహెచ్‌టియు బృందం కాపాడిన వ్యక్తి (మధ్యలో వున్న వ్యక్తి)



కొండాలక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పిస్తున్న వి.శ్రీనివాస్‌గౌడ్, వకుళాభరణం, ఎల్.రమణ, ప్రభాకర్‌రావు, కందగట్లస్వామి తదితరులు

## చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పిస్తేనే

# బడుగువర్గాలకు న్యాయం

- సాంస్కృతిక, పర్యాటక, క్రీడా శాఖల శ్రీనివాస్‌గౌడ్
- వైభవంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి మహోత్సవం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** నేటి ఆధునిక సాంకేతికయుగంలో ఏకులానికైనా విద్యతోనే అభ్యున్నతి, హక్కుల సాధన, రాజ్యాధికారం, సమస్యల పరిష్కారం సాధించగలవని స్పష్టం చేసిన తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడాశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ చట్టసభల్లో మహిళల రిజర్వేషన్లు పొందినట్లే దేశవ్యాప్తంగా జనగణన జరిపి వెనుకబడిన తరగతుల జనాభా ప్రాతిపదిక చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పించినప్పుడే అట్టడుగు వర్గాలకు న్యాయం చేకూరి సర్వతోముఖాభివృద్ధి చెందగలరని స్పష్టం చేశారు. బాపూజీ బిసిల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం, న్యాయమైన రిజరేషన్ల కోసం జీవితాంతం పోరాడారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎముకలు కొరికే చలిలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరాహారదీక్ష చేశారని, మంత్రి పదవిని త్యజించి బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడ్డారంటూ ఆయనకు ఘననివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ, చేనేత జౌళిశాఖ, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి ఆహ్వాన కమిటీ 2023 సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో జరిగిన కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి ఉత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడాశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ విశిష్ట అతిథులు తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ఆత్మీయ అతిథులు ఆహ్వాన కమిటీ గౌరవాధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఎల్.రమణ, తెలంగాణ పద్మశాలి సంఘం ఛైర్మన్ మచ్చ ప్రభాకర్‌రావు, కందగట్ల స్వామి, గూడూరు ప్రవీణ్, శివశంకర్, ఎ.భాస్కర్, బి.తిరుపతి, జి.యాదగిరి, వనం దుశ్యంతల, ప్రత్యేక ఆహ్వానితులు టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గెల్లి శ్రీనివాసయాదవ్, బిసి కమిషన్ సభ్యులు సిహెచ్.ఉపేంద్ర, శుభప్రద పటేల్, కె.కిషోర్‌గౌడ్, మార్కండేయులు తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి కొండాలక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించి ప్రసంగించారు.

డా. వకుళాభరణం కృష్ణమోహన్ మాట్లాడుతూ ఆచార్య కొండాలక్ష్మణ్ బాపూజీ జీవించినంతకాలం బిసిలకు విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయరంగాల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు, ప్రయోజనాలు కల్పించాలని పోరాటం చేసిన మహనీయుడని, ఆయన జీవితమే ఆదర్శసందేశమని పేర్కొన్నారు. బిసిల న్యాయపరమైన సమస్యలు పరిష్కరింపబడేలా కృషిచేసి బిసి రిజర్వేషన్లను అమలుకు కృషి అనితరసాధ్యమన్నారు. చేనేతవర్గాల అభ్యున్నతికి విశేషంగా పనిచేశారని, ఆయన జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షదాయకమని, ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## అక్టోబరు 28న సింగరేణి ఎన్నికలు

### 6, 7 తేదీల్లో నామినేషన్ల స్వీకరణ

### ఎట్టకేలకు నోటిఫికేషన్ విడుదల

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** సింగరేణి కాలరీస్‌లో గుర్తింపు సంఘానికి ఎట్టకేలకు ఎన్నికల తేదీ ఖరారైంది. అక్టోబరు 28వ తేదీన గుర్తింపు సంఘానికి ఎన్నికలు జరగనున్నాయి.ఎన్నికలను వాయిదా వేస్తూ వస్తునన సింగరేణి యాజమాన్యం మరోసారి ఆ ప్రయత్నం చేసినా కోర్టు అందుకు అంగీకరించకపోవడంతో అనివార్య పరిస్థితుల్లో యాజమాన్యం ఎన్నికల ప్రక్రియకు సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు బుధవారం ఎన్నికల నోటిఫికేషన్‌ను కార్మిక అధికారులు విడుదల చేశారు. అక్టోబరు 6, 7 తేదీల్లో నామినేషన్ల స్వీకరణకు అవకాశం కల్పించారు. తదుపరి 9వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ, 10వ తేదీన నామినేషన్ల స్క్రూటినీ జరుగుతుంది. అనంతరం ఎన్నికల రంగంలో ఉన్న కార్మిక సంఘాలకు 10వ తేదీనే గుర్తులను కేటాయించనున్నారు. 28వ తేదీన పోలింగ్ నిర్వహించి అదే రోజు రాత్రి 7 గంటలకు కౌంటింగ్‌ను నిర్వహించనున్నారు. కాగా సింగరేణి కాలరీస్‌లోని గుర్తిపు సంఘానికి 2019 సంవత్సరంలో కాలపరిమితి ముగిసింది. అయితే సింగరేణి యాజమాన్యం ఎన్నికలు నిర్వహించకుండా ఏదో ఒక కారణంతో వాయిదా వేస్తూ వస్తోంది. ఇందుకు కరోనా వైరస్ మహమ్మారి, భారీ వర్షాలు, బొగ్గు కొరత తదితర అంశాలను చూపిస్తూ పలుమార్లు వాయిదా మీద వాయిదాలు వేస్తోంది. ఈ నేపథ్యంలో సింగరేణిలో గుర్తింపు సంఘానికి ఎన్నికలు జరపాలని హైకోర్టులో పిటీషన్ దాఖలు అయింది. ఈ విషయమై జరిగిన విచారణలో సైతం సింగరేణి యాజమాన్యం ఎన్నికలను వాయిదా వేయాలని వాదించింది. వాద ప్రతివాదనలు విన్న ధర్మాసనం అక్టోబరు నెలలో ఎన్నికలు జరపాల్సిందేనని కార్మిక శాఖ, సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కార్మిక అధికారులు ఎన్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేశారు.



## తెలంగాణ అస్తిత్వం నిలిపిన కొండా లక్ష్మణ్‌బాపూజీ

### సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ అస్థిత్వం నిలిపిన మహనీయుడు కొండా లక్ష్మన్ బాపూజి అని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క కొనియాడుతూ నివాళ్ళు అర్పించారు. బుధవారం గాంధీభవన్‌లో కొండా లక్ష్మణ్ బాపూజి 108 జయంతి సందర్భంగా గాంధీభవన్‌లో రంగరెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు రవికుమార్ నేతృత్వంలో కార్యక్రమం జరిగింది. ముస్నారవికుమార్, వంశీచందర్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సంగిశెట్టి జగదీశ్వర రావు, బలరామ్‌నాయక్, వరలక్ష్మి, అంకం శ్రీనివాస్, సంగిశెట్టి సత్య సాయి బాబు, బిక్షపతి చంద్రశేఖర్, వెంకటేశం, వంశి తదితరుల పాల్గొన్నారు. సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ లక్ష్మణ్ స్పూర్తితో చేతి వృత్తుల పనివారి ఆర్థిక స్వావలంభనకు కృషిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

## కొత్త మనోహర్‌రెడ్డి కాంగ్రెస్ నుంచి సస్పెన్షన్

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపలకు పాల్పడుతున్న కొత్త మనోహర్‌రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ ఉత్తర్వులు జారీచేశారని రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ టికెట్లు అమ్ముకుంటున్నారని నిరాధార ఆరోపణలు బహిరంగ ప్రకటనలు చేస్తూ పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించేలా మనోహర్‌రెడ్డి వ్యహరిస్తున్నారని సస్పెన్షన్ లేఖలో మహేష్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గం మనోహర్ రెడ్డి సీనియర్ నాయకుల అవినీతిపై పార్టీ ప్రతిష్ఠ దెబ్బతీసేలా బహిరంగంగా ఎవరు చేసినా కఠిన చర్యలు తప్పవని మహేష్ హెచ్చరించారు. ఏదైనా ఆరోపణలు సమస్యలు వుంటే ఏఐసిసి ఇంచార్జ్ మాణిక్‌రావుఠాక్రే దృష్టికి తీసుకొని రావాలని మీడియాలో మాట్లాడకూడదని రంగారెడ్డి డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి సూచించారు.

## కరీంనగర్ జిల్లా సహకార బ్యాంకుకు అవార్డు

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** తెలంగాణ స్టేట్ కోపరేటివ్ అపెక్స్ బ్యాంక్, కోపరేటివ్ ట్రైనింగ్ ఇన్ఫర్మేషన్ ఆఫ్ టెస్కాబ్‌లకు 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరానికి ఉత్తమ పనితీరు కనపరచినందుకు అవార్డులు అందుకున్నాయి. అలాగే కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డిసిసిబి) ఆల్ రౌండ్ పనితీరుకు గాను 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాలకు గాను నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కోపరేటివ్ బ్యాంక్స్ లిమిటెడ్ (ఎన్ఎఫ్ఎస్‌సిఒబి) మొదటి, రెండవ ఉత్తమ అవార్డులను పొందింది. జైపూర్‌లో జరిగినిన నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కోపరేటివ్ బ్యాంక్స్ లిమిటెడ్ వార్షిక సర్వసభ్య సమావేశంలో రాజస్థాన్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి లాల్‌చంద్ కటారియా కరీంనగర్ డీసీసీబీ సీఈఓ సత్యనారాయణరావుకు అవార్డులను ప్రదానం చేశారు. అంతేకాకుండా దేశంలోని 95 వేల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు ఉండగా, తెలంగాణలోని చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఉత్తమ పనితీరు కనపరచినందుకు అవార్డును సొందంత చేసుకుంది. ఈ అవార్డును చొప్పదండి సహకార సంఘం ప్రెసిడెంట్ మల్లారెడ్డి అందుకున్నారు.

## బిఆర్ఎస్‌తోనే మల్కాజిగిరి అభివృద్ధి

### కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి

**మల్కాజిగిరి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** మల్కాజిగిరి అసెంబ్లీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ దక్కించుకోవడం కోసం తన బలాన్ని నిరూపించుకునేందుకు బల ప్రదర్శనగా భారీ జన సందోహంతో నిండిన ర్యాలీతో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి మల్కాజిగిరి చౌరస్తాలో భారీబహిరంగ



విజయకేతనం చూపిస్తున్న మంత్రి మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి

సభను ఏర్పాటు చేశారు. ఆనంద్ బాగ్ చౌరస్తా నుంచి మల్కాజిగిరి చౌరస్తావరకు బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మల్కాజిగిరి చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. పార్టీలో క్రమశిక్షణ లోపించిన వ్యక్తులను పార్టీ వేటు వేస్తుందని ఎంతోమందికి పార్టీ వేటు వేసిందన్నారు మల్కాజిగిరి ఎంపీ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యక్తి ఒక రోజు కూడా మల్కాజిగిరి ప్రజలకు ముఖం చూపలేదన్నారు. బిఆర్ఎస్ పార్టీలో క్రమశిక్షణ లేకుంటే ఊరుకునేది లేదని నాటి పొంగులేటి వివేక్ వెంకటస్వామి, ఎంపీ జితేందర్‌రెడ్డి లాంటి వారిపైనే పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుందని ఆయన తెలిపారు. నవంబర్ 16న ఆసరా పెన్షన్లను దళిత బంధు, గృహలక్ష్మి లాంటి పథకాలకు అమలు చేస్తున్నాయని ఆయన తెలిపారు.



సచివాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

# యాసంగిలో 80 లక్షల ఎకరాల్లో సాగు

## వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** రానున్న యాసంగి సీజనులో తెలంగాణలో 75 నుండి 80 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి చెప్పారు. సచివాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గత యాసంగి కన్నా ఈ సారి భారీగా పెరిగే అవకాశం ఉందని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని రకాల ఎరువులు కలిపి 18.64 లక్షల టన్నులు కేటాయింపు జరిగిందన్నారు. యూరియా విషయంలో 9.8 లక్షల టన్నుల యూరియా అవసరమని కేంద్ర ప్రభుత్వానికి నివేదించినట్లు చెప్పారు. దీంతో 9.2 లక్షల టన్నుల యూరియాను కేంద్రం కేటాయించిందన్నారు. మరోపక్క ఇప్పటి వరకూ 21,34,949 మంది రైతులకు చెందిన 11,812 కోట్ల రూపాయల మేర రుణ మాఫీ చేసినట్లు పేర్కొన్నారు. అర్హులైన రైతు లందరికీ రుణ మాఫీని పూర్తి చేస్తామని తెలియచేశారు. కాగా పెండింగ్‌లో ఉన్న రైతు బీమా క్లైములన్నీ వేగంగా క్లియర్ చేయాలన్నారు. మరోపక్క ఈ వానాకాలంలో 65 లక్షల ఎకరాల్లో వరి సాగైందని, తెలంగాణ చరిత్రలో ఇది ఒక రికార్డ్ అని వెల్లడించారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్యదర్శి రఘునందన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# 17వ రోజుకు అంగన్వాడీల సమ్మె

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణలో అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె 17వ రోజుకు చేరింది. ఈ నేపథ్యంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు సమ్మెలో ఉండగా, బుధవారం హైదరాబాద్‌లోని చందానగర్ తదితర ప్రాంతాల్లో సమగ్ర శిశు అభివృద్ధి సంస్థకు (ఐసిడిఎస్) చెందిన కొందరు సూపర్‌వైజర్లు గుట్టు చప్పుడు కాకుండా అంగన్వాడీ సెంటర్లకు సామాగ్రిని తరలించే ప్రయత్నం చేశారు. దీంతో ఇది తెలిసిన అంగన్వాడీ టీచర్లు, ఆయాలు హాఫీజ్‌పేట్ మహిళా భవన్ వద్ద వారిని అడ్డుకున్నారు. వారికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అలాగే రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ ఉద్యోగులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వంటా వార్పు కార్యక్రమాన్ని నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ నేతలు మాట్లాడుతూ గత 17 రోజులుగా తాము న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తుంటే, కొంద మంది పై అధికారులు దాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం తమ సమస్యలపై చర్చించి వాటిని పరిష్కరించేలా చేయాలని డిమాండ్ చేశారు. కాగా కొందరు అధికారులు బలవంతంగా విధుల్లో చేరాలని ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు విమర్శించారు.

# సింగరేణిని ప్రైవేటీకరించాలన్న కేంద్రం కుట్రలను అడ్డుకున్న కెసిఆర్: ఎమ్మెల్సీ కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 27:** ప్రతిష్ఠాత్మక సింగరేణి సంస్థను ప్రైవేట్ పరం చేయాలన్న కేంద్రంలోని బిజెపి సర్కార్ కుట్రలను సిఎం కెసిఆర్ అడ్డుకున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. కెసిఆర్ కార్మికుల పక్షపాతి అని,అందుకే దేశంలో ఏ రాష్ట్రం ప్రకటించని విధంగా అత్యధిక బోనస్ ప్రకటించి కార్మికుల మన్ననలు పొందారని తెలిపారు. బుధవారం సింగరేణి టిబిజికేఎస్ సంఘం నేతలు కవితను ఆమె నివాసంలో కలిశారు. సింగరేణి కార్మికుల సమస్యలు,లాభాల బాట పట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అనంతరం మీడియాతో కవిత మాట్లాడారు. సింగరేణి సంస్థ లాభాల్లో 32శాతం వాటాను కార్మికులకు పంచాలని సిఎం తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమని, అందుకే సంస్థ తరఫున సిఎంతోపాటు అందుకు సహకరించిన కవితకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా వ్యవహరించిన సింగరేణి కార్మికులను బిఆర్ఎస్ ప్రభుత్వం,సిఎం కెసిఆర్ ఎప్పుడు మరచిపోబోరని చెప్పారు. అవకాశం ఉన్న ప్రతిసారి కార్మికులకు ప్రయోజనం కల్పిస్తున్నారని గుర్తు చేశారు. 2014లో కార్మికులకు 18శాతం బోనస్ ఉండగా, 2022 నాటికి 30శాతం పెంచామని,2023కి 32 శాతానికి పెంచినట్లు తెలిపారు. ఈ సమావేశంలో టిబీజేకెఎస్ ప్రధాన కార్యదర్శి మిరియాల రాజిరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ కంగర్ల మల్లయ్య,ఇతర నాయకులు పాల్గొన్నారు.




పురస్కార గ్రహీతలతో ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి తదితరులు

# అక్కినేని 'భారతరత్న'కు అర్హుడు

## ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణచారి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** దాదాసాహెబ్‌ఫాల్కే అవార్డుగ్రహీత డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు భారతరత్న' పురస్కారానికి అర్హులని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణపరిషత్ చైర్మన్ డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. అక్కినేని నాగేశ్వరరావు కారుణజన్ముడు అని అన్నారు. విఖ్యాతనటుడు, ప్రముఖ మహిళా సాంస్కృతిక సంస్థ రాగసప్తస్వరమ్, తిరుమల గ్రూప్ అధినేత నంగునూరి చంద్రశేఖర్ సహకారంతో వివిధ రంగాలలో ప్రతిభావంతులకు బుధవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో రజత పతక ప్రదానోత్సవ కార్యక్రమం నంగునూరి చంద్రశేఖర్ సంస్థ అధ్యక్షురాలు విఎస్.రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ఈ పురస్కారాలను మానేపల్లి జువెల్లర్స్ సహకారంతో రజిత పతకాలు, సినీ జర్నలిస్ట్ ఇమంది రామారావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ విజయభాస్కర్, సీనియర్ డబ్బింగ్ కళాకారిణి జానకీ, రచయిత్రి ఉషారాణి, గాయకుడు రామాచారి, వినోద్‌బాబు, శశికళ, సురేఖలకు ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కె.వి.రమణాచారి బహుకరించారు. నంగునూరి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సభలో వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు, డాక్టర్ వంశీమోహన్, మానేపల్లి మురళీకృష్ణ, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు. అక్కినేని నాగేశ్వరరావు చలనచిత్రనటజీవితంలో విప్రనారాయణ,జయదేవుడు, కాళిదాస్, వీరందరి పాత్రలను పోషించి వాటి ప్రాముఖ్యతను తెలిపారన్నారు. క్రమశిక్షణకు మారుపేరు డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు అని, ఈనాడు యువతకు అక్కినేని జీవితం ఒక పాఠ్యాంశం అని ఇది చాలా ముఖ్యం అని అన్నారు. రామాపురంలో పుట్టి విఖ్యాతనటుడిగా ఎదిగారని, అక్కినేని జీవితం యువతకు ఆదర్శం, ప్రతి ఒక్కరు అక్కినేని నాగేశ్వరరావుకు భారతరత్న ఇస్తే బాగుంటుందని, శతజయంతి ఉత్సవాల సందర్భంగా అవార్డు రావాలని కోరుకుందామని అన్నారు.

# మోసపోతే ఐదేళ్లు గోస పడతాం

- వారంటీ లేని కాంగ్రెస్ గ్యారంటీలను నమ్మొద్దు
- ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపిలు డబ్బులిస్తే తీసుకొని కెసిఆర్‌కు ఓటు వేయాలి
- మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కెటిఆర్

**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** ఇతర రాష్ట్రాల్లో దోచిన పైసలున్నాయి..కాంగ్రెస్, బీజేపీలు ఎన్నికల్లో పైసలిస్తే తీసుకోండి.. ఈమానాలు, ప్రమాణాలు చేయకండి..ఇచ్చిన పైసలు జేబులో పెట్టుకుని మీకు మంచిగా పని చేస్తోన్న ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఓటు వేయండి... మోసపోతే ఐదేండ్లు గోసపడుతాం..ఆగం కావద్దు హ్యాట్రిక్ సిఎంగా కెసిఆర్‌ను గెలిపించాలని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో డబుల్ బెడ్ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి కెటిఆర్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది రాజకీయ సభ కాదంటూనే కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ గతంలో సమైక్య రాష్ట్రంలో చెరువులు ఎడారులను తలపించేవని ఇపుడు తెలంగాణలో ఏ చెరువు చూసిన నిండు కుండలా కనిపిస్తున్నాయని తెలిపారు. గతంలో నర్మాల జలాశయంను నింపాలని ఈ ప్రాంత ప్రజలు గంభీరావుపేట నుంచి హైదరాబాద్‌లోని సిఎంను కలిసేందుకు వెళ్లిన రోజులను గుర్తుకు తెచ్చుకోవాలని అప్పటి పాలకులు శిలాపలకం వేసి చేతులు దులుపుకున్నారని తెలిపారు. ఇపుడు నర్మాల డ్యాం 365 రోజులు నిండు కుండలా ఉంటుందన్నారు. స్వరాష్ట్రంలో సిఎం కెసిఆర్ గ్రామీణ స్థితిగతులను అర్థం చేసుకుని రైతుల కోసం అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. 9 ఏండ్లలో రైతులకు సంబంధించి జరిగిన పనులు దేశంలో ఎక్కడ జరగలేదన్నారు. రైతుల ఖాతాల్లో రైతుబంధు పేరిట 73 వేల కోట్ల జమ చేయడం జరిగిందని, 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబీమా తదితర అనేక పథకాలు అమలు చేస్తున్నామన్నారు. 65 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఇపుడు వచ్చి 200 పింఛన్ ఇస్తున్నోళ్లు 4 వేలు ఇస్తామంటూ అడ్డగోలుగు నరుకుతుండంటూ మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు అంటున్నారని ఆ పార్టీకే వారంటీ అయిపోయిందని మాటలకు గ్యారంటీ ఎక్కడదని మంత్రి ప్రశ్నించారు. వారంటీ లేని కాంగ్రెస్ పార్టీ ఇచ్చే గ్యారంటీలను నమ్మి మరోసారి మన మెడ వారి చేతిలో పెట్టవద్దని అన్నారు. 65 ఏండ్లు అధికారం ఇస్తే కరెంట్ ఇవ్వలేదని, మంచినీళ్లు తాగిపించ చాతగాలేదని, సాగునీరు ఇచ్చే తెలివి లేదని, పింఛన్ ఇచ్చే ముఖం లేదని, ఆడబిడ్డల లగ్గంకు సాయం చేసే గుణం లేదని ఇపుడు వచ్చి ఆరు గ్యారంటీలంటే ఎవరు నమ్ముతారని కెటిఆర్ ప్రశ్నించారు. కెసిఆర్ చేసిన పనులు మర్చిపోవద్దని ఆ దిక్కుమాలిన పరిస్థితులు మళ్లీ వస్తాయని పొరపాటున కూడా మోసపోయి చెయ్యికి ఓటు వేస్తే రైతులకు కరెంట్ కష్టాలు వస్తాయన్నారు. మిషన్ భగీరథ ద్వారా రాష్ట్రంలో ఇంటింటికి తాగునీరు అందిస్తున్నామని దిక్కుమాలిన పార్టీకి ఓటు వేస్తే గతంలో పరిస్థితి వస్తుందన్నారు. ఎరువుల విత్తనాలకు రోడ్లు ఎక్కాల్సిన పరిస్థితి వస్తాదని, ఆ పార్టీ అధికారంలోకి వస్తే సంవత్సరానికి ఒక ముఖ్యమంత్రి చొప్పున ఐదేండ్లలో ఐదుగురు కృష్ణులు మారుతారని డిల్లీ నుంచి వచ్చిన షీల్డ్ కవర్‌లో ఎవడో దిగుతాడో తెలువదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు వెనుకకుడ పోతాయని ప్రజలు ఆలోచించాలని కోరారు. పక్కనున్న చత్తీస్‌ఘడ్, కర్నాటక రాష్ట్రాల్లో 4 వేల పింఛన్ చేయలేని వారు ఇక్కడ మాత్రం ఇస్తామని నమ్మబలికి డబ్బాలో ఓట్లు వేయించుకోవాలనుకుంటున్నారని విమర్శించారు. ఎన్నికలనగానే కర్నాటక, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుంచి అడ్డగోలుగా పైసలు తెచ్చి పంచుతూ ఆగమాగం చేస్తారని చెప్పారు. కాంగ్రెస్, బిజెపిలు పైసలిస్తే తీసుకుని కెసిఆర్ ఓటు వేయాలన్నారు. ప్రజలు ఆలోచించి పని చేసే ముఖ్యమంత్రి కెసిఆర్‌ను గెలిపించి హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలను మంత్రి కెటిఆర్ కోరారు. తాను ఎన్నికల్లో మందు, పనులు పంచనని ఇక్కడి ప్రజలపై తనకు నమ్మకం ఉందని తనపై కూడ ప్రజలు అంతే నమ్మకం ఉంచని తనను మళ్లీ గెలిపిస్తే ఇక్కడి ప్రజల జీవితాలను రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తదితరులు పాల్గొన్నారు.



డబుల్‌బెడ్ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

# హైదరాబాద్ ఉమ్మడి రాజధాని నిరసన వద్దనడం అర్థరహితం

**మాజీ సిఎం కోసం ఐటి ఉద్యోగుల నిరసనల్లో తప్పేముంది?**

**మైనంపల్లి కుటుంబానికి రెండు టికెట్లు, నేడు కాంగ్రెస్‌లో చేరిక**

**టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్ చాట్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన అంశం పై ఇక్కడ నిరసన జరపొద్దని మంత్రి కెటిఆర్ అనడం ఏంటని హైదరాబాద్ పదేళ్ల పాటు తెలుగు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధాని అని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అరెస్టుపై మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కెటిఆర్‌కు గట్టిగా కౌంటర్ ఇచ్చారు. బుధవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ మంత్రి కెటిఆర్‌కు చంద్రబాబుకి మద్దతుగా నిరసన తెలిపే వాళ్ళ ఓట్లుకావాలి కానీ వాళ్ళ హక్కులు లేకుండా చేస్తారు. నిరసన తెలియజేసేవాళ్ళను అడ్డుకుంటే ప్రజలు చెంపలు వాయిస్తారు. అవసరమైతే వినతిపత్రం తీసుకొని అనుమతి ఇవ్వాలి తప్ప తిరస్కరించడం తప్పు. హైదరాబాద్ వేదికగా నిరసనలు చేయవద్దన కెటిఆర్ వ్యాఖ్యలు అర్థరంహితం అని ఆయన అన్నారు. ఎన్నికల్లో సెటిలర్స్ బిఆర్ఎస్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెడుతారు పన్నులు కట్టించుకొని ఓటువేయించుకొని మా రాష్ట్రం సమస్య కాదని అంటే ప్రజలు మూతి పండ్లు రాలగొడుతారు అని రేవంత్ హెచ్చరించారు ఐటి రంగం వాళ్ళ ప్రొటెస్ట్ చేస్తా అంటే ఒప్పుకోక పోవడానికి హైదరాబాద్ కెటిఆర్ జాగిరా ? ఐటి ఉద్యోగుల నిరసనలో తప్పేముంది . నీవు తెలంగాణ ఉద్యమం సమయంలో అమెరికాలోనూ నిరసనలు చేశావుఏం హక్కు ఉందని అమెరికాలో నిరసనలు చేశారు? అని రేవంత్ నిలదీశారు.

ప్రతి సమస్యకు ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ఢిల్లీ జంతర్‌మంత్ వద్ద ఆందోళన చేస్తున్నారు ?ఏం హక్కు ఉందని ఢిల్లీలో నిరసనలు చేశారు. చంద్రబాబు జాతీయస్థాయి వ్యక్తి, చంద్రబాబు అంత అనుభవం కలిగిన వ్యక్తులు వేళ్ళపై లెక్కబెట్టవచ్చు అని రేవంత్‌రెడ్డి మంత్రి కెటిఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు . గురువారం సాయంత్రం మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ పార్టీలో చేరుతారు. మైనంపల్లి ఫ్యామిలీకి రెండు టికెట్లు ఇవ్వాలని కాంగ్రెస్ డిసైడ్ అయింది. వేముల వీరేశం కూడా చేరుతారు. కెటిఆర్ గవర్నర్‌ను విమర్శించడం తగదు. ఎమ్మెల్సీ ఎంపిక చాలా కేటగిరిలో జరుగుతుంది చట్టం ఆయనకు తెలియదు. విజయభేరి విజయవంతం కావడంతో చంద్రశేఖర్‌రావు కు చలిజ్వరంవచ్చింది. ప్రగతి భవన్ ఖాళీచేయాల్సి వస్తుందని భయం కెసిఆర్‌కు పట్టుకొంది. కెసిఆర్‌పై నమ్మకంలేకనే కవిత కోర్టుకు పోయారు, కవిత అరెస్టు కోర్టు జోక్యంతో ఆగిపోయింది.

తొమ్మిదేళ్లలో లక్షల కోట్ల అప్పులు చేసి తెలంగాణను కెసిఆర్ దివాళాతీయించారు. ఎంఐఎం బిఆర్ఎస్ లేని చోట బిజెపికి ఓటు వేయాలని అసద్ చెబుతున్నారని రేవంత్ నిందించారు. కెటిఆర్‌కు ఆయన పార్టీపేరు మీద క్లారిటీ లేదు ఆయన ఓ సారి బిఆర్ఎస్ అంటడు మరోసారి టిఆర్ఎస్అంటరు అని చమత్కరించారు.

# చింతల్‌బస్తీలోని నాలాలో మొసలి పిల్ల ప్రత్యక్షం

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభావార్త:** నగరంలో బుధవారం కురిసిన వర్షాలకు పలు ప్రాంతాల్లో నాలాలు పొంగిపొర్లాయి. కొన్నిచోట్ల నీళ్లు నిలిచాయి. ఈ క్రమంలోనే ఖైరతాబాద్ చింతల్ బస్తీలోని నాలాలో మొసలిపిల్ల ప్రత్యక్షమైంది. దీంతో దాన్ని చూసి స్థానికులు భయంతో పరుగులు తీశారు. బస్తీలో నాలా వంతెన నిర్మాణం



జరుగుతున్న ప్రాంతంలో ఈమొసలిపిల్ల కనిపించింది. దీంతో స్థానికులు వెంటనే జిహెచ్ఎంసి అధికారులకు సమాచారం ఇచ్చారు.అప్పటికే కొందరు మొసలి బయటకు రాకుండా కర్రలతో నాలాలోకి నెట్టే ప్రయత్నం చేశారు. ఒడ్డుకు వచ్చిన మొసలిపిల్ల జనాన్ని చూసి అరవడంతో జనం కంగారుపడ్డారు.

# రెవెన్యూ డివిజన్‌గా చండూరు, మరో 3 మండలాల ఏర్పాటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు 27:** తెలంగాణలో కొత్తగా మరో రెవెన్యూ డివిజన్ ఏర్పాటైంది. నల్లగొండ జిల్లా చండూరు డివిజన్‌ను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తుది నోటిఫికేషన్ జారీ చేసింది. కొత్త రెవెన్యూ డివిజన్లు బుధవారం నుంచే అమల్లోకి వస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. నల్లగొండ జిల్లాలోని చండూరు, మునుగోడు, గట్టుప్పల్,నాంపల్లి,మర్రిగూడ మండలాలతో చండూరు డివిజన్ ఏర్పాటైంది. కామారెడ్డి జిల్లాలో కొత్తగా మహమ్మద్‌నగర్ మండలం ఏర్పాటైంది. గతంలో నిజాంసాగర్ మండలంలో ఉన్న 18 గ్రామాలతో కొత్త మండలాన్ని ఏర్పాటు చేశారు. మహమ్మద్‌నగర్ మండలం కూడా బుధవారం నుంచే అమల్లోకి వస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. నల్లగొండ జిల్లాలో అమ్మనబోలు పేరిట మరో మండలం ఏర్పాటుకూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. నల్లగొండ జిల్లాలోని అమ్మనబోలు,ఉప్పలంచ,యాదాద్రి భువనగిరి జిల్లాలోని సూరారం,భీతుర్కపల్లి,కుంకుడు పాముల గ్రామాలతో కొత్త మండలాన్ని ప్రతిపాదించారు. జగిత్యాల జిల్లాలోని తిర్మలాపురం, ఇబ్రహీం నగర్ గ్రామాల పేర్లను మల్లన్నపేట, శ్రీరాములపల్లిగా మార్పు చేశారు. రెండు గ్రామాల పేర్ల మార్పు కూడా బుధవారం నుంచే అమల్లోకి వచ్చింది.

# జిహెచ్‌ఎంసిలో బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు 27:** జిహెచ్ఎంసీలో భారత రాష్ట్ర సమితి ఫ్లోర్ లీడర్‌ను పార్టీ నియమించింది. మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్‌ని ఫ్లోర్ లీడర్‌గా నియమిస్తూ భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు నిర్ణయం తీసుకున్నారు. జిహెచ్ఎంసీలో ఫ్లోర్ లీడర్‌గా తనను నియమించినందుకు జగదీశ్వర్‌గౌడ్ పార్టీ అధిష్ఠానానికి,భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన బాధ్యతను నెరవేరుస్తూ నగర ప్రజలకు అవసరమైన అంశాలను జిహెచ్ఎంసీ దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు.

# మిర్యాలగూడలో బంద్ ప్రశాంతం

## సకలజనుల సంపూర్ణ మద్దతు.. భారీ ర్యాలీలు

**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** మిర్యాలగూడ జిల్లా ఏర్పాటే లక్ష్యంగా బుధవారం చేపట్టిన మిర్యాలగూడ పట్టణ బంద్ కార్యక్రమం సంపూర్ణంగా ప్రశాంతంగా జరిగింది. మిర్యాలగూడ జిల్లా సాధన సమితి అధ్వర్యంలో జరిగిన బంద్ కార్యక్రమంలో భాగంగా ఉదయం 6గంటల నుండి సాధ సమితి నాయకులు ప్రధాన వీధులగుండా తిరుగుతూ దుకాణాలను, వాణిజ్య సముదాయాలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత జిల్లాల విభజనలో మిర్యాలగూడకు అన్యాయం జరిగిందన్నారు. అన్ని అర్హతలు ఉన్న మిర్యాలగూడను జిల్లా చేయాలని, పాలక పక్షాలు ఇప్పటికైనా స్పందించాలని డిమాండ్ చేశారు. జిల్లా ఏర్పాటు కోసమే అన్ని అర్హతలు, సహజవనరులు, రైల్వేమార్గం, జాతీయ రహదారులు, రైస్‌మిల్లులు,దర్మల్ విద్యుత్ కేంద్రం ఉన్నందున తక్షణమే జిల్లా చేయాలని పేర్కొన్నారు. మిర్యాలగూడలోని బస్టాండ్,హనుమాన్‌పేట, ఈదులగూడ, నల్లగొండ రోడ్డు వరకు ద్విచక్రవాహనాల ర్యాలీ, ఆటో ర్యాలీ నిర్వహించారు. జిల్లా సాధన సమితి న్యాయవాది జెఏసి అధ్వర్యంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎం.కోటిరెడ్డి ఆర్డీఓ చెన్నయ్యకు మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నాయకులు డాక్టర్ జాడి రాజు, మాలహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, బంజార ఉద్యోగుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథనాయక్, మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అన్నభీమోజు నాగార్జునాచారి, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, మాడ్గుల శ్రీనివాస్, రవినాయక్, నాగేశ్వర్‌రావు, బెజ్జం సాయి, సిద్దునాయక్, న్యాయవాది శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**బంద్‌కు పలు సంఘాల మద్దతు సంఘీభావం**

మిర్యాలగూడను జిల్లాగా చేయాలని కోరుతూ జిల్లా సాధన సమితి అధ్వర్యంలో బుధవారం చేపట్టిన మిర్యాలగూడ పట్టణ బంద్ విజయవంతమైంది. బంద్‌కు పలు సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి, ఉద్యోగ సంఘాలు మద్దతు పలికాయి. మిర్యాలగూడను జిల్లాగా చేయాలని కోరుతూ మిర్యాలగూడ యోగా సభ్యుల అధ్వర్యంలో అమరవీరుల స్థూపం నుండి రాజీవ్‌చౌక్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఏర్పాటు ఉద్యమానికి పూర్తి సంఘీభావం మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. మిర్యాలగూడ పట్టణంలో బుధవారం తిరునగరు నాగలక్ష్మిభార్గవ్ ఫౌండేషన్ అధ్వర్యంలో మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు ఉద్యమానికి మద్దతుగా బంద్‌లో పాల్గొన్నారు.

**న్యాయవాదుల ఆధ్వర్యంలో..**

మిర్యాలగూడ బంద్‌కు సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో పాటు బంద్‌లో భాగంగా మిర్యాలగూడ బార్‌అసోసియేషన్ అధ్వర్యంలో విధులను బహిష్కరించి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అన్ని వనరుల ఉన్న మిర్యాలగూడను జిల్లా చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ మిర్యాలగూడ ఆర్డీఓ చెన్నయ్యకు స్థానిక ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్,పవన్‌కుమార్, ప్రసాద్,మల్లేష్, బట్టు వెంకట్‌యాదవ్, సైదులు, శ్రీదేవి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటకకు రండి.. పథకాల అమలు చూపిస్తాం

**కెసిఆర్, కెటిఆర్, హారీశ్, కవితలకు భట్టి ఆహ్వానం**

**రాహుల్‌పై అసదుద్దీన్ వ్యాఖ్య బిజెపికి లబ్ధి కలిగించడానికే**

**తెలంగాణ వార్ రూమ్ ప్రారంభించిన మాణిక్, భట్టి**



**హైదరాబాద్, సెప్టెంబరు 27,ప్రభాతవార్త :** కర్ణాటకలో అమలు చేసే సంక్షేమపథకాల అమలు చూడటానికి ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రులు కెటిఆర్,హరీష్‌రావు,ఎమ్మెల్సీ కవిత నలుగురికి వోల్వో బస్సు కానీ ఫ్లైట్ టికెట్లు బుక్‌చేస్తాం మాతో రండి అంటూ సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క ఆహ్వానించారు. హైదరాబాద్ గాంధీభవన్ ఆవరణలోని ఇందిరాభవన్ లో "అభయహస్తం తెలంగాణ కాంగ్రెస్ వార్ రూమ్"ను ఏఐసిసి జనరల్ సెక్రటరీ కాంగ్రెస్ ఇంచార్జీ మాణిక్‌రావ్ ఠాక్రేతో కలిసి సిఎల్‌పి నేత భట్టి విక్రమార్కతో కలిసి ప్రారంభించారు.అనంతరం విక్రమార్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు,ఆయన కుటుంబ సభ్యులు కర్నాటక ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని మాతో వచ్చి అక్కడ అమలు చేస్తున్న పథకాలు చూసి వద్దామా అని సవాల్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు! కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి ఆగం కాకండని ప్రజలకు పిలుపు ఇవ్వడం మానుకో ముందు మీరు ఆగం కాకండని అని భట్టీ ఛలోక్తి విసిరారు. బిఆర్ఎస్ పార్టీ హామిలు ఇచ్చి ఆచరించదని ఆయన ఎద్దేవా చేశారు. దళిత ముఖ్యమంత్రి,కెజిటు పిజి, ఇటికో ఉద్యోగం, లక్ష ఎకరాలకు సాగునీరు, దళితులకు మూడెకరాల భూమి వంటి పథకాలు ప్రకటించి మోసం చేసిన చరిత్రమీది అని బిఆర్ఎస్ ప్రభుత్వంను నిందించారు. మీలాగా కాంగ్రెస్ ప్రజలను మోసం చేయదని ఆయన తెలిపారు. ఎంపి అసదుద్దీన్ ఓవైసి కాంగ్రెస్ అగ్రనేత రాహూల్‌గాంధీపై చేసిన వ్యాఖ్య బిజెపికి లబ్ధి కలిగించాలనే ఉద్దేశ్యంతో చేసినవని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ అధినేత రాహూల్‌గాంధీ లౌకికవాది, దేశనాయకుడు లౌకికత్వం కాపాడటానికి కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసినగొప్ప నాయకులు. అలాంటి రాహూల్‌పై ఓవైసి వ్యాఖ్యలు చేయడం ఆయన ఆలోచన రీతికి దర్పం పడుతుందని ఆవేదన చెందారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు కర్నాటకలో అమలు చేస్తూ ఉన్నాం రేపు తెలంగాణలో కూడా అధికారంలోకి రాగానే అమలు చేస్తాం అని ఆయన అన్నారు.

కాంగ్రెస్‌కు ఈ దేశాన్ని ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన అపారమైన అనుభవం బడ్జెట్‌పై అవగాహన ఆలోచన మేధోసంపత్తి కలిగిన కాంగ్రెస్ నాయకత్వానికి వీటిని అమలు చేయడానికి అవసరమైన ప్రణాళికలు తెలుసు. ఒకటికి రెండు సార్లు ఆలోచనచేసి లోతుగా అధ్యయనం చేసి ఆ తరువాతనే గ్యారెంటీ కార్డులు ప్రకటన చేస్తాం అని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గ్యారెంటీ కార్డు తీసుకొని వచ్చి మీ హామిలు నెరవేర్చుకోండి అని అన్నారు. కొందరు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన డిక్లరేషన్స్ అమలు చేయరని తప్పుడు ప్రచారం చేస్తున్నారని వరంగల్‌లో ప్రకటించిన రైతు డిక్లరేషన్ హైదరాబాద్ సభలో ప్రకటించిన యూత్ డిక్లరేషన్ అన్ని కూడా అమలు చేస్తామని అవి మేనిఫెస్టోలో పెడుతామని భట్టి విక్రమార్క తెలిపారు. టిపిసిసి ఇంచార్జీ మాణిక్‌రావ్ ఠాక్రే మాట్లాడుతూ వార్‌రూమ్ కనెక్ట్‌సెంటర్ ద్వారా రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో కార్యకర్తల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించి పార్టీక్యాడర్‌కు సూచనలు ఇస్తాము, కాంగ్రెస్ ఆరు డిక్లరేషన్లపై మంచి స్పందన వస్తున్నది.

# పరిహారమా.. పరిహాసమా?

## రూ.2లక్షల పరిహారానికి భూ సేకరణ సాధ్యమేనా.?

**బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా వట్టెం రిజర్వాయర్ భూ నిర్వాసితుడైన అల్లాజీ కుటుంబానికి ఎకరాకు రూ.2లక్షల 4వేల పరిహారాన్ని నిర్ణయించడం దారుణమని, రూ.2లక్షలకు ఎక్కడైన ఎకర పొలం దొరకడం సాధ్యమేనా అని బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ అధ్యక్షులు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ బీఆర్ఎస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం మండల పరిధిలోని కుమ్మెర గ్రామంలో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన అల్లోజి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుల నిర్మాణానికి భూ సేకరణ అవసరమే కానీ వాటికి ఆర్భాటాలు చేసేందుకు భూమిని సేకరించడం న్యాయం కాదని, స్థానిక ఎమ్మెల్యే అధికారులు న్యాయ స్థానాన్ని కూడా మోసం చేశారని ఆరోపించారు. జంగయ్య కుటుంబానికి సంబంధించి 19 ఎకరాల వ్యవసాయ భూమి మొత్తం ముంపుకు గురి కావడం లేదని, క్యాంపుల ఏర్పాటుకు, ఇతర పనులకు భూములను ఉపయోగించడం వల్ల ఆ కుటుంబంలోని ఇద్దరు వ్యక్తులకు ఆత్మహత్య శరణ్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని పక్క వ్యవసాయ భూమికి రూ.10లక్షల పరిహారం చెల్లించి ఇతనికి తక్కువ చెల్లించడం వల్ల కోర్టును ఆశ్రయించారని, ఇక్కడి అధికారులు న్యాయ స్థానాన్ని కూడా మోసం చేసి ఎకరాకు రూ.2లక్షల పరిహారం తీర్పు ఇవ్వడం వల్లే ఈ సంఘటన చోటు చేసుకుందని, ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని ఆయన ఆరోపించారు. ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా తల్లోజు అంత్యక్రియలు దౌర్జన్యాలతో పూర్తి చేశారని, భూమి కేటాయించిన ధరపై స్థానిక ఎమ్మెల్యే స్పందించాలని, మృతదేహాన్ని 3 రోజుల పాటు గ్రామంలో ఉంచిన జిల్లా అధికారులు, సాగునీటి ప్రాజెక్టు అధికారులు, అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడం వారి చిత్తశుద్ధికే నిదర్శనమని ఆయన అన్నారు.

# 'టైగర్ నాగేశ్వరరావు' ట్రైలర్ డేట్ ఫిక్స్

మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు వంశీ, అభిషేక్ అగర్వాల్ క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రం 'టైగర్‌నాగేశ్వరరావు' పాన్‌ఇండియా ప్రాజెక్టుగా అక్టోబర్ 20న విడుదల కానుంది. రిలీజ్ డేట్‌దగ్గర పడటంతో అక్టోబర్ 3న ఈచిత్రం ట్రైలర్‌ను రిలీజ్ చేస్తున్నట్టు మేకర్స్ బుధవారం ప్రకటించారు. అడవిలోపులిని వేటాడే విధంగా రవితేజ తన ప్రత్యర్థులపై దాడిచేస్తున్నట్టు ప్రజెంట్ చేసిన మాస్ అప్పీలింగ్ పోస్టర్ ద్వారా ట్రైలర్ రిలీజ్ డేట్‌ను



అనౌన్స్ చేశారు.. పోస్టర్‌లో బీడీ తాగుతూ డాషింగ్‌లా కన్పిస్తున్నారు రవితేజజ జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం ఇప్పటి దాకా రెండు పాటలను విడుదల చేశారు. నుపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.

# 'జాతిరత్నాలు' కంటే బాగుంటుంది

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ క్రేజీ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'మ్యాడ్' మూవీతో అలరించటానికి అక్టోబర్ 6న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. రామ్ నితిన్, సంగీత్ శోభన్, నార్నే నితిష్, శ్రీగౌరీ ప్రియారెడ్డి, అవంతిక సునీల్‌కుమార్ తదితరులు నటిస్తున్నారు. ఈసినిమాతో హారిక సూర్య దేవర నిర్మాతగా పరిచయం అవుతున్నారు.. ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్‌పై సాయి సౌజన్య నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ సమర్పిస్తున్నారు.. నూతన దర్శకుడు కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహి స్తున్నారు. ఈసందర్భంగా మ్యాడ్‌గ్యాంగ్ ను పరిచయం చేస్తూ తాజాగా ప్రత్యేక కార్యక్రమా న్ని నిర్వహించారు.. జాతిరత్నాలు ఫేం అనుదీప్‌తోపాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. అనుదీప్ ఈసినిమాలో నటిం చటం విశేషం. అనుదీప్ మాట్లాడుతూ, కల్యాణ్ పద ేళ్లుగా తెలుసు అని అన్నారు. చాలా ఎనర్జీ ఉంటుందన్నారు. మంచి కథలు రాస్తుంటారని అనారు. కొత్తవాళ్లను ప్రోత్సహిస్తూ నాగవంశీ గారు మరిన్ని సినిమాలు తీయాలని కోరుకుంటు న్నానని




అన్నారు.. అందరూ ఈసినిమాను చూసి ఎంజాయ్ చేస్తారని భావిస్తున్నానని అన్నారు. నాగవంశీ మాట్లాడుతూ, జాతిరత్నాలు కంటే ఒక్కసారైనా తక్కువ నవ్వానని ఎవరైనా వస్తే. టిక్కెట్ డబ్బులు వెనక్కిఇచ్చేస్తామన్నారు.. సినిమా పట్ల అంత నమ్మకం ఉందన్నారు.ఇది యూత్ ఫుల్‌సినిమా అయినప్పటికీ కుటుంబం మొత్తం కలిసి చూసేలా ఉంటుందన్నారు. నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్‌నితినన, అవంతిక సనీల్‌కుమార్, గోపికా ఉద్యన్, శ్రీగౌరీ ప్రియారెడ్డి, చిత్ర దర్శకుడు కళ్యాణ్‌శంకర్ తదితరులు ప్రసంగించారు.






న్యూ ఫొటోషూట్ ప్రియాంక చోప్రా

**కోట్లాది మంది అభిమానాన్ని సొంతంచేసుకున్న లెజండరీ క్రికెటర్ ముత్తయ్య మురళీధరన్..ఆయన జీవితం ఆధారంగా రూపొందిన చినరతం '800'. టెస్టు క్రికెట్‌లో 800 వికెట్లు తీసుకున్న ఘనత ఆయనిదే.. ఆ రికార్డును గుర్తుచేసేలా ఆ టైటిల్‌ను పెట్టారు .ఈచిత్రం అక్టోబర్ 6న విడుదల కానుంది. ఈనేపథ్యంలో ముత్తయ్య మురళీధరన్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

## నేను పెట్టిన కండిషన్ అదే...



నా జీవితాన్ని సినిమా తీయాలని ఎపుడూ అనుకోలేదు. యాదృశ్చికంగా జరిగింది. శ్రీలంక ప్రజలకు సహాయం చేయటం కోసం 20ఏళ్ల క్రితం నేను ఫౌండేషన్‌ను స్థాపిం చాను.. దాని ద్వారా ఎంతోమందికి సాయం అందించాం.. దర్శకుడు వెంకట్ ప్రభు 2008లో తమిళ ప్రజల కు సాయం చేయటానికి వచ్చారు. అపుడు ఆయనతో పాటు శ్రీపతి, మరో ఇద్దరు ఉన్నారు. నా వైఫ్ మదిమలర్, వెంకట్ ప్రభు చైల్డ్ హుడ్ ఫ్రెండ్స్ కావటం తో వారు మమ్మల్ని కలిశారు. నా బయోపిక్ తీద్దామని ప్రతిపాదన తెచ్చారు.. నేను వద్దనిచెప్పా.. ఫౌండేషన్‌కోసం ఏదైనా చేయొచ్చని మనేజర్ ఒప్పించాడు. దీంతో సరేనని చెప్పా. సినిమాపూర్తయ్యాక శ్రీదేవి మూవీస్ శివలెంక కృష్ణప్రసాద్ ముందు కు వచ్చారు. ఈసినిమాను అక్టోబర్6న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్ణయించారు. నేను బయోపిక్ తీయానికి రైట్స్ ఇచ్చాను.. స్క్రిప్టును చదివాను.. ఇందులో ఎటువంటి మసాలా ఉండకూడదని బలంగా నిర్ణయించు కున్నా. ఆ విషయం దర్శక, నిర్మాతలకుచెప్పా.. సినిమాలో నిజంగా జరిగిన కథ మాత్రమే ఉండాలని షరతు విధించా..నిజమైన కథ లేకపోతే అది బయోపిక్ కాదు. నా జీవితమే సినిమాలాగా ఉంటుంది. మంచి చెడుతోపాటు చాలా విషయాలు జరిగాయి.. మంచి స్క్రిప్టు రైటర్ కూడ ఇంత మంచి కథ రాయ గలడని అనుకోను. ఈసినిమాలో20శాతం మాత్రమే క్రికెట్ ఉంటుంది. మిగిలిన 80శాతం నా లైఫ్ ఉంటుంది. నా ప్రయాణం, నేను ఇన్ని ఘనతలు, సాధించి క్రమంలో నా కుటుంబం, దేశం ఎదుర్కొన్న పరిస్థితులు '800'లో చూపిం చాం.. నా బాల్యం, సెలక్టర్లు నన్ను ఎందుకు సెలక్ట్‌చేశారు? వంటివి ఎవరికీ తెలియవు.. అటు వంటి విషయాలు ఎక్కువ ఉంటాయి. ఈచిత్రాన్ని శ్రీలంకలోకూడ విడుదల చేస్తున్నారు. శ్రీలంక ప్రజల్లోచాలా మంది విదేశాల్లో ఉంటు న్నారు. వారి కోసం మేం సింహాళీ భాషలో కూడ విడుదల చేస్తున్నాం శ్రీలంకలో తెలుగు సినిమాలువిడుదల కావు.. తమిళ,. హిందీ సినిమాలు విడుదల అవుతాయి.. ఆ భాషల్లో డబ్బింగ్ చేసిన తెలుగు సినిమాలు చూస్తాం.

# 'విధి' ఫస్ట్‌లుక్ రిలీజ్

రోహిత్ నందా, ఆనంది జంటగా నో ఐడియా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ మీదుగా రంజిత్ ఎస్ నిర్మించిన చిత్రం నిధి...శ్రీకాంత్ రంగనాధన్, శ్రీనాధ్ రంగనాధన్ రచన దర్శకత్వంలో ఈమూవీ రాబోతోంది.శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు. శ్రీనాథ్ రంగనాధన్ కెమెరామెన్‌గా పనిచేశారు. తాజాగా ఈచిత్రం నుంచి ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఈసందర్భంగా నిర్మాత మాట్లాడుతూ, విధి ఓ డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రాబోతోందని అన్నారు.. ప్రేక్షకులను ఈ సినిమా ఆకట్టుకుంటుందని



అన్నారు. హీరో రోహిత్ మాట్లాడుతూ, నిధి షూటింగ్ ..ఆ జర్నీ ఎంతో స్పెషల్ అన్నారు.. ఆడియో డిస్క్రిప్షన్ టెక్నాలజీతో ఈసినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నామని అన్నారు.. కంటి చూపులేని వారు కూడ ఈ సినిమా అనుభూతి చెందగలరని అన్నారు. శ్రీచరణ్ పాకాల అద్భుతమైన సంగీతం అందించారని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 10 లక్షల మంది చూపులేని వారున్నారని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు, కెమెరామెన్ శ్రీనాథ్, దర్శకుడు ఆనంది , శ్రీచరణ్ పాకాల, రంగస్థలం మహేష్ తదితరులు మాట్లాడారు.

**విరాట్ కర్ణ హీరోగా శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో రాబోతున్న చిత్రం పెదకాపు-1. ద్వారకా క్రియేషన్స్ పతాకంపై మిర్యాల రవీందర్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ఈనెల 29న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈనేపథ్యంలో హీరో విరాట్‌కర్ణ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

## మంచికథతో పరిచయం ఆనందంగా ఉంది:

మొదటి నుంచి సినిమాలపై ఆసక్తి ఉంది.. కాలేజ్ పూర్తయిన తర్వాత జయ జానకి నాయక చిత్రానికి ప్రొడక్షన్‌సైడ్ పనిచేశాను.. అయితే నాకు నటన అంటే ఆసక్తి.. ఒక ఏడాది తర్వాత ఒక షార్ట్ వీడియో చేసి మా బావగారికి చూపించాను.. అది ఆయనకి చాలా నచ్చింది... డైరెక్టర్‌గారికి కూడ బాగా నచ్చింది.. కొత్త కుర్రాడు అయితే ఈ కథకు బాగా నచ్చుతాడని అన్నారు. అలా ఈసినిమా చేయటం జరిగింది.. సత్యానంద్‌గారి దగ్గర నాలుగు నెలలు శిక్షణ తీసుకున్నాను. మొదటి రోజు షూటింగ్‌కు వెళ్లినపు డు కొంచెం భయపడ్డాను.. ఊరి నిండా జనాలు, సినిమా యూనిట్ అంతా ఉన్నారు. ఈశ్వరీ రావుగారు మొదటి రోజు నుంచి నెక్స్ట్‌లెవల్ పెర్ఫార్మ్ చేసుకుం టూ వెళ్తున్నా రు.. నేను సెట్‌కి వెళ్లినపుడు చోటాగారు వచ్చిన ట్విలైట్ షాట్ అరగంటలో అయి పోవాలి..అని అన్నారు. దీంతో కాస్త కంగారు పడ్డాను. కొంచెం సమయం తీసుకు న్నాను.. ఒక రిహార్సల్



చేశాను.. ఫైనల్‌గా షాట్‌చేసిన తర్వాత ఒకే అన్నారు.దీంతోకాస్త రిలాక్స్ అన్పించింది.. ఆ రోజు మొతనతం యాక్షన్ సీనే జరిగింది.. మొదటి రోజుపూర్తిగా ఓపెన్ అయి చేయా ల్సి న సీన్.. మొదటి రోజే షర్ట్ అంతాచిరిగిపోయి, కాళ్లుచేతులు వాపులు, వాచ్చేశాయి. (నవ్వుతూ). సినిమా అంతే ఇష్టకష్టమా అని అన్పించింది. పెదకాపులోయాక్షన్ అంతా నాచురల్‌గా కావాలి.. వీధిలోఒక గొడవ జరిగితే ఎలా, ఉంటుందో అంతా సహజంగా ఉండాలి.. ట్రైలర్‌లోచూస్తే కూడ రా అండ్ రస్టిక్‌గా ఉంటుంది. నేను చేసినషార్ట్ వీడియోకూడ యాక్షన్‌తరహానే.. అది చూసిన తర్వాత నేను మాస్‌యాక్షన్ బాగా చేయగలనని శ్రీకాంత్ గారు భావించారు. ఆయన ఒక ప్రేమకథతోపాటు పెదకాపు కథ చెప్పారు.. అందులో ఈ యాక్షన్ కథ అయితే బాగుంటుందని అనుకున్నారు.. ఒక సామాన్యుడు అనేక సవాల్లను ఎదుర్కొని బలవంతుడితో పోరాడి ఎలా ఎదిగాడనేది కథ.. ఈ సిని మా కోసం చాలా వర్క్‌షాప్ చేశాం..రూరల్‌లో ఎలా ఉంటారు. ఎలా ప్రవర్తిస్తారు.. వీటన్నింటిపై ప్రత్యేక దృష్టిపెట్టాం.. రెండు రోజుల్లో సినిమా విడుదల కానుండటంతో చాలా ఎక్సయిటింగ్‌గా ఉంది.. అవుట్‌పుట్‌పై చాలా నమ్మకంగా ఉన్నాం.. నిర్మాత ఆనందంగా ఉన్నారు. అందరినీ నచ్చు తుందని కోరుకుంటున్నాను. మా మదర్, సిస్టర్ చాలా హ్యాపీగా ఉన్నారు. సినిమా అంటే ఎంత ఇష్టమో అర్థమైందని అన్నారు.. వాళ్లకూ చాలా నచ్చింది.

# 'మామా మశ్చీంద్ర' ట్రైలర్

నైట్రో స్టార్ సుధీర్‌బాబు, యాక్టర్, ఫిల్మ్ మేకర్ హర్షవర్ధన్ దర్శకత్వంలో చేస్తున్న యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ 'మామ మశ్చీంద్ర' . శ్రీవెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి పై నిర్మాతలు సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహనరావు నిర్మించారు. ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను సూపర్‌స్టార్ మహేష్‌బాబు లాంచ్ చేశారు.. ట్రైలర్‌ను లాంచ్ చేయటం ఆనందంగా ఉందని, ఇది బ్లాస్ట్‌గా





ఉందని అన్నారు. సుధీర్‌బాబు, టీమ్‌కి ఆల్‌ది బెస్ట్ అని మహేష్ తెలిపారు. సుధీర్‌బాబు పాత్రను పరిచయంచేస్తూ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌తో ట్రైలర్ ప్రారంభం అవుతుంది.. ఈచిత్రంలో సుధీర్‌బాబు మూడు పాత్రల్లో విలక్షణంగా కన్పించనున్నారు. సుధీర్‌బాబు మాట్లాడుతూ, తనకు సినిమా జీవి తాన్ని ఇచ్చిన సూపర్‌స్టార్ కృష్ణగారికి పాదాభిందనాలు అని అన్నారు.. ఈచిత్రం అక్టోబర్ 6న విడుదల అవుతుందని తెలిపారు. నిర్మాతలకు ధన్యవాదాలు అని పేర్కొన్నారు,. దర్శకుడు హర్ష వర్ధన్, నిర్మాత పుస్కూర్ రామ్మోహన్ తదితరులు మాట్లాడారు.

**బ్లాక్‌బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను, రామ్ పోతినేని కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం 'స్కంద'. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంద. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ పతకంపై శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. జీస్టూడియోస్‌సాత్ పవన్ కుమార్ సమర్పిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈనెల 28న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. హీరోయిన్ శ్రీలీల ముచ్చటించారు.**

చాలా ఎక్సయిటెడ్‌గా ఉంది.. ప్రేక్షకులు చాలా ప్రేమ అభిమానాన్ని ఇస్తున్నారు. నేను కూడ సినిమా ద్వారా వారికి ప్రేమ, అభిమానాన్ని ఇవ్వాలనేది నా ప్రయత్నం.. ఇందులో చాలా రూల్స్ నియమాలు పాటించే అమ్మాయిగా కన్పిస్తాను.. నా పాత్రలో మాస్, క్లాస్ రెండూ మిక్స్ అయి ఉంటాయి.. ఇందులోని కొన్ని సీన్స్ నా రియల్‌లైఫ్ నుంచి వచ్చాయి(నవ్వుతూ),. స్కంద చాలా మంచి అనుభవం.. మా కెమిస్ట్రీ అద్భుతంగా కుదిరింది.. బోయపాటిగారు చాలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు..

## క్లాస్,మాస్ రెండూ చేశా



డబ్బింగ్ సమయంలో చాలా ఎంజాయ్ చేశాను.. ఇందులో ఎమోషన్స్ సీన్స్ ఉంటాయి.,. దీనితోపాటు సరదా గా ఉండే సన్నివేశాలు ఉంటా యి.. కాలేజీ డ్రామా కూడ ఉంటుంది. రామ్‌గారికి నాకు మధ్య క్యూట్ కెమిస్ట్రీ ఉం టుంది.. ఈ సినిమాను చాలా ఎంజాయ్ చేశాను.. స్కంద చేస్తున్నపుడు యాక్షన్ సిని మాలపై మరింత గౌరవం పెరిగింది.. మాస్ ఎలిమెంట్స్ ను అద్భుతంగా చూపిచంటం బోయ పాటి గారి మార్క్.. ఇలాంటి స్టయిల్‌లో చేయటం నాకు కూడ కొత్త.. స్కంద చాలా గ్రాండ్‌గా ఉంటండది.. ఈచిత్రం తర్వాత మరింత రీచ్ రావాలని కోరు కుంటున్నాను.. రామ్‌గారితో పనిచేయటం వండర్‌ఫుల్ ఎక్స్ పీరియన్స్.. ఇలాంటి పాత్ర చేయటం నాకు కొత్త.. ఈ విపయంలో రామ్‌గారు చాలా గైడ్ చేశారు.. ఆయనతో పనిచేసే అవకాశం ఇంత త్వరగా రావటం నా అదృష్టం. యాక్షన్‌తోపాటు మంచి ఫ్యామిలీ ఎమోషన్స్ ఉన్న సినిమా ఇది.. చాలా పెద్ద ఆర్టిస్టులు అంతా ఉన్నారు. క్లైమాక్స్ షూట్‌లో రోడ్డుమొత్తం కార్వాన్‌లు ఉండేవి. నిర్మాత గారు ఎక్కడా రాజీపడకుండా చాలాగ్రాండ్‌గా నిర్మించారు.

# ఆమె కాన్సెప్ట్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది..



**పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో పర్యావరణహితం కోరుకుంటోంది నేటి యువత. ఈ ఆలోచనతోనే మట్టి గణపతులకు ప్రాధాన్య మివ్వడం పరిపాటిగా మారిపోయింది. అయితే ఈ మట్టిని కూడా వృథా చేయకూడదనుకున్నారు ముంబయికి చెందిన రింటూ రాథోడ్. అందుకే తినే పదార్థాలైన చాక్లెట్, చిరుధాన్యాలతో రెండడుగుల ఎడిబుల్ వినాయకుడిని తయారుచేశారామె. వృత్తిరీత్యా కేక్ ఆర్టిస్ట్ అయిన ఆమె.** చాక్లెట్‌తో అందమైన కళాకృతుల్ని రూపొందించడంలోనూ దిట్ట. అయితే దీతూ ఇలా ఎడిబుల్ గణపతి ప్రతిమను తయారు చేయడం ఇది తొలిసారి కాదు. గత 13 ఏళ్లుగా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ న్నారామె. ఏటా 'రింటూస్ చాక్లెట్ గణేశా' పేరుతో వివిధ రకాల డిజైన్లలో గణపతి ప్రతిమల్ని తయారు చేస్తోన్న ఈ బేకర్.. ఈ ఏడాది తాను తయారుచేసిన చాక్లెట్ మిల్లెట్ గణపతి ప్రతిమ ఫొటోల్ని తాజాగా సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఎప్పటిలాగే ఈసారీ ఆమె కాన్సెప్ట్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఈ నేపథ్యంలో రింటూ గురించి, ఆమె తయారు చేసిన మిల్లెట్ గణపతి గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు మీకోసం...

గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో పుట్టి పెరిగిన రింటూ కల్యాణి రాథోడ్ ప్రస్తుతం ముంబయిలో స్థిరపడ్డారు. ఆమెకు చిన్నతనం నుంచి కళలపై మక్కువ ఎక్కువ. ఈ ఇష్టంతోనే బరోడాలోని ఎంఎస్ యూనిర్సిటీలో 'ఫ్యాకల్టీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్'లో ఉన్నత విద్యనభ్యసించారు. కమర్షియల్ డిజైనింగ్‌లో డిగ్రీ పూర్తిచేసిన ఆమె.. జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్స్‌లో మాస్టర్స్ పట్టా అందుకున్నారు. రింటూ పిజిలో గోల్డ్ మెడలిస్ట్ కూడా.

**టీ పెట్టడమే రాదు !....** చిన్నతనం నుంచి కళలపై మక్కువ ఉన్న రింటూ భరతనాట్యం డ్యాన్సర్‌గా, పెయింటర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే పాకశాస్త్రంలో ముక్కువ పెరిగింది మాత్రం పెళ్లి తర్వాతే అంటున్నారామె.

పెళ్లికి ముందు వరకు నాకు టీ పెట్టడమే రాదు. పెళ్లయ్యాకే వంట నాకు పరిచయమైంది. క్రమంగా నాలో ఉన్న పాకశాస్త్ర ప్రావీణ్యం, కొత్త వంటకాలు చేయడంలో ఆసక్తి.. వంటివన్నీ ఒక్కొక్కటిగా బయటపడ్డాయి. అలా బేకింగ్‌పైనా మక్కువ పెరిగింది. చాక్లెట్‌తో వివిధ కళాకృతులు తయారుచేయడమూ నేర్చుకున్నా.. అంటోన్న రింటూ వినియోగదారుల అభిరుచులకు తగినట్లుగా కస్టమైజ్డ్ కేక్స్, సందర్భాన్ని బట్టి త్రీడీ కేక్స్, చాక్లెట్ స్కల్ప్చర్స్ తయారుచేస్తూ ప్రపంచవ్యాప్తి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇక ప్రతి వినాయక చవితికి చాక్లెట్, ఇతర పదార్థాలతో ఎడిబుల్ గణపతి ప్రతిమల్ని తయారుచేస్తూ మరింత పావులారిటీ సంపాదించుకున్నారామె. రింటూస్ చాక్లెట్ గణేశా పేరుతో గత 13 ఏళ్లుగా వివిధ ఆకృతుల్లో ఆమె తయారుచేస్తోన్న ఈ ప్రతిమలు, ఆమె కాన్సెప్ట్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది.



**చాక్లెట్-మిల్లెట్స్‌తో...** వైట్ చాక్లెట్, డార్క్ చాక్లెట్, రోజ్‌మిల్క్, ఖీర్.. ఇలా వివిధ రకాల పదార్థాలతో వేర్వేరు రూపాల్లో గణపతి ప్రతిమల్ని తయారుచేస్తోన్న రింటూ.. గతేడాది పంచముఖ గణపతి విగ్రహంతో ఆకట్టుకున్నారు. ఇక ఈసారి చాక్లెట్-మిల్లెట్స్ తో ఆరోగ్యకరమైన గణపతిని తయారుచేశారామె.

'నా ఆలోచనలన్నీ పర్యావరణహితం కోరుకుంటాయి. ఏటికేడు నేను తయారుచేసే గణపతి విగ్రహాల్లోనూ ఇదే సూత్రం పాటిస్తున్నా. పర్యావరణానికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఇంట్లోనే సులభంగా నిమజ్జనం చేసుకునేలా ఈ ప్రతిమల్ని రూపొందిస్తున్నా. అలా ఈ ఏడాది తొమ్మిది రకాల చిరుధాన్యాలు, డార్క్, చాక్లెట్, డ్రైఫ్రూట్స్, నట్స్, గింజలు బెల్లం సత్తు, యాలకులు, మొదలైన పదార్థాలతో ఎడిబుల్ చాక్లెట్-మిల్లెట్ గణపతి విగ్రహాన్ని తయారుచేశా. ఇక ఈ విగ్రహం దృఢంగా ఉండడానికి గోంధ్ (ఎడిబుల్ గమ్) వాడాను. భారత ప్రభుత్వం ఈ ఏడాదిని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే ఈ సారి మిల్లెట్ కాన్సెప్ట్‌తో వినాయకుడిని తీర్చిదిద్దాను. ఇక ఇటీవలే న్యాచురోపతి కోర్సు పూర్తిచేసిన నేను.. కాస్త క్రియేటివ్‌గా ఆలోచించి.. వృశ్చికాసనం వేసినట్లుగా ఉన్న ఈ ప్రతిమను రూపొందించాను ఈ ఏడాది గణపతి విగ్రహ ఆర్డర్లన్నీ పూర్తయ్యాకే దీన్ని తయారుచేశా. రెండుడుగుల ఎత్తు, 40 కిలోల బరువున్న ఈ విగ్రహాన్ని తయారు చేయడానికి నాకు 30 గంటల సమయం పట్టింది. ఆరోగ్యం, ఆనందం, పర్యావరణహితం.. వంటివన్నీ ఈ విగ్రహంలో ప్రతిబింబిస్తున్నాయి. అంటోన్న రింటూ ఈ గణపతి ప్రతి ఫొటోల్ని తాజాగా సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారాయి. ప్రతి ఏడాదిలాగే ఈసారీ ఈ విగ్రహాన్ని 11వ రోజు ఈ రోజు పాలతో నిమజ్జనం చేసి.. ఆ మిశ్రమాన్ని పేద చిన్నారులకు ప్రసాదంగా పంచిపెట్టనున్నట్లు చెబుతున్నారామె.

**సమాజ సేవలోనూ...** బేకింగ్, చాక్లెట్‌తో వివిధ కళాకృతులు తయారుచేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న రింటూ.. తనలో ఉన్న ఈ నైపుణ్యాల్ని నలుగురికీ పంచుతూ వారికీ బేకింగ్ మెలకువలు నేర్పుతున్నారు. ఈ క్రమంలో వర్క్‌షాప్స్ కూడా నిర్వహిస్తూ చాక్లెట్‌తో గణపతి విగ్రహాల తయారీపై ఔత్సాహికులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. రింటూకు సామాజిక స్పృహ కూడా ఎక్కువే. ఈ క్రమంలోనే వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం, నిర్వహించడం.. వంటివి చేస్తుంటారామె. 'ది ఫుడ్ ఆర్మీ' పేరుతో ఓ వేదికను ఏర్పాటుచేసిన ఆమె. పేదలు, ఆకలితో అలమటించే వారికి ఆహారం అందిస్తున్నారు. ఇక వరదలు, ఇతర ప్రకృతి వైపరీత్యాల బాధితులకు ఆహార పొట్లాలు, తగు నీరు పంపిణీ చేస్తున్నారు. తన డిజైనింగ్ నైపుణ్యాలకు గుర్తింపుగా పలు అవార్డులు రివార్డులు అందుకున్న రింటూ.. ఖాళీ సమయాల్లో ప్రయాణాలు చేయడానికి సాహసోపేతమైన క్రీడల్లో పాల్గొనడానికి ఆసక్తి చూపుతానంటున్నారు. ❑



# మధ్యాహ్నం నిద్ర ఆరోగ్యానికి మంచిది కాదా?

**శరీరానికి నిద్ర చాలా అవసరం. సాధారణంగా మనిషికి కనీసం 7 గంటలు పాటు నిద్ర అవసరం. అయితే మనలో చాలామందికి మధ్యాహ్నం పూట నిద్రపోయే అలవాటు ఉంటుంది. మధ్యాహ్నం భోజనం చేశాక కాసేపయినా కునుకు తీయాలను కుంటారు. అయితే ఇదంత మంచిది కాదంటున్నారు నిపుణులు. 20 నిమిషాల నుంచి అరగంట వరకు నిద్రపోతే పర్వాలేదుగానీ. గంటల తరబడి నిద్రపోతే తీవ్ర అనారోగ్య సమస్యలకు దారితీస్తాయట.**

కునుకు తీస్తున్నారా? ఇక అంతే సంగతి...

- పగటిపూట తరచుగా నిద్రపోయే వారిలో అధిక బరువు పెరిగే అవకాశం ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి.
- మధ్యాహ్న ఎక్కువసేపు నిద్రపోయే వారిలో కార్డియోవాస్కులర్ వ్యాధి 34 శాతం పెరిగినట్లు నిపుణులు గుర్తించారు.
- గంటల తరబడి నిద్రపోవడం వల్ల రాత్రినిద్రకు భంగం కలుగుతుందని, దీనివల్ల ఉదయం పూట అలసటగా ఉంటుందట.
- తరచూ మధ్యాహ్నం నిద్రపోవడం వల్ల నిద్రలేమి సమస్య తలెత్తుందని, అది తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని అధ్యయనంలో వెల్లడైంది.
- మరీ ముఖ్యంగా 20 ఏళ్ల పైబడిన వారు మధ్యాహ్నం అస్సలు నిద్రపోకూడదట. ఇది అనారోగ్య సమస్యలకు దారితీస్తుందట.
- మధ్యాహ్నం 90 నిమిషాల కంటే ఎక్కువసేపు నిద్రపోయే వారికి పక్షవాతం వచ్చే ప్రమాదం 25 శాతం ఉంటుందని మెడికల్ జర్నల్ ఆఫ్ అమెరికన్ అకాడమీ ఆఫ్ న్యూరాలజీ నిపుణులు తెలిపారు.
- మధ్యాహ్న నిద్ర వల్ల రాత్రి సమయాల్లో సరిగా నిద్రపోరు, దీనివల్ల రక్తపోటు, గుండె జబ్బులు, ఊబకాయం, డిప్రెషన్ వంటి సమస్యలకు దారితీస్తాయి.

**.. ఏ సమయంలో నిద్రపోతే మంచిది.....**

మధ్యాహ్నం నిద్రపోయేవారిలో చాలామందికి ఏ సమయంలో ఎప్పటినుంచి నిద్రపోతే మంచిది అన్న సందేహం ఉంటుంది. అయితే మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల మధ్యలోనే చిన్న కునుకు తీస్తే మంచిదట. అది కూడా 10 నుంచి గరిష్టంగా 30 నిమిషాల వరకు మధ్యాహ్నం నిద్రపోతే ఆరోగ్యానికి కూడా మంచిదే. ❑






# అందానికి లక్ష్మీ జుంకాలు..

ఆభరణాలంటే ఇష్టం లేని ఆడవారుండరు. ఒంటి మీద నగలెన్ని ఉన్నా ముఖంలో కళ ఉట్టిపడాలంటే ఈ లక్ష్మీ కమ్మలను పెట్టుకుని చూడండి. సాక్షాత్తు అమ్మవారి రూపం పీఠం వేసుకుని కూర్చున్నట్లే అనిపిస్తాయి. ఈ బుట్టలు. బాగున్నాయి కదూ! ఓసారి ప్రయత్నించేయండి.









# పాలకూరతో పొంగనాలు..



కావల్సినవి : పాలకూర-2 కప్పులు (పేస్ట్ చెయ్యాలి), అటుకులు-పావు కప్పు (ఒకసారి కడిగేసుకుని, 2 లేదా 3 నిమిషాల పాటు.. కొద్దిగా మంచినీటిలో నానబెట్టి, గుజ్జులా చేసుకోవాలి). ఉప్మారవ్వ-ముప్పావుకప్పు, బియ్యప్పిండి-పావుకప్పు, మజ్జిగ-పావు కప్పుపైనే, శనగపప్పు-1 టేబుల్ స్పూన్, ఉప్పు, నూనె-సరిపడా.

**తయారీ విధానమిలా...** ముందుగా ఒక బౌల్ తీసుకుని అందులో..పాలకూర గుజ్జు, ఉప్మారవ్వ, బియ్యపిండి, ఉప్పు, నానబెట్టిన అటుకులు గుజ్జు వేసుకుని..కొద్ది కొద్దిగా మజ్జిగ వేసుకుంటూ బాగా కలిపి.. 10 నిమిషాల పాటు పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఆ మిశ్రమంలో రవ్వ, తగినంత ఉప్పు వేసుకుని.. మజ్జిగతో కాస్త జారుగా చేసుకోవాలి. ఇప్పుడు పొంగనాల పాన్‌లో ప్రతి గుంత లోనూ కొద్ది కొద్దిగా నూనె వేసుకుని.. అందులో రవ్వ మిశ్రమాన్ని వేసుకుని ఇరువైపు లా దోరగా వేయించు కోవాలి. టమోటో సాస్‌తో తింటే ఇవి భలే రుచిగా ఉంటాయి. ❑

# శాపంకాదు, ప్రవర్తనాలోపం




డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు


**ప్రశ్న** : నాదొక విచిత్ర పరిస్థితి. తెలిసిన విషయాలు కొన్ని గంటలు కూడ దాచుకోలేనిది. ఎంత పెద్ద రహస్యమైనా ఎవరో ఒకరికి చెప్పక పోతే మానసు అల్లకల్లోలమై పోతుంది. శరీరంఅంతా చమటపడుతుంది .గుండె వేగంగా కొట్టుకుంటుంది.కడుపులో నొప్పి ప్రారంభం అవుతుంది. వాంతులు విరేచనాలను ఆపడం ఎంత కష్టమో రహస్యాలు దాచడం నాకు అంత కష్టంగా ఉంది. ఇది అలవాటో లేక ఏదైనా మానసిక రుగ్మతో తెలియడంలేదు.దీనికి నా స్నేహితులు కూడా ఒక కారణం అనిపిస్తుంది. నేను చెప్పకూడదు అని భావించినా వారు ఒత్తిడి చేయడంలేదా అలగిపోవడం వల్ల చెప్పవలసి వస్తోంది. నేను చిన్న పిల్లలను కాదు. బాగాచదువుకుని మంచి ఉద్యోగం చేస్తున్నాను. నా వయస్సు 26 సంవత్సరాలు. విద్య, వివేకం, జ్ఞానం, సంస్కారం ఉన్న నేను ఈ బలహీనతలను జయించలేకపోవడం అశ్చర్యంగా ఉంది. ఈ సమస్య నుంచి బయటపడటానికి పలు ప్రయత్నాలు చేస్తున్నాను. రోజు కొద్ది సేపు దేవుని ప్రార్థిస్తున్నాను. క్రమం తప్పకుండా ధ్యానసాధన చేస్తున్నాను. అయినా నన్ను నేను నియంత్రించు కోలేకపోతున్నాను. దీనివల్ల కొన్ని సమస్యలు, కొందరికి నష్టాలు తలెత్తాయి.

నా స్నేహితురాలు ఒక అమ్మాయి తన బాయ్‌ఫ్రెండ్‌తో పాటు మరొక అబ్బాయితో సన్నిహితంగా ఉంటుంది. ఇద్దరిని కొద్దిరోజుల పాటు పరిశీలించి ఒకరిని ఎంపిక చేసుకుంటానని చెప్పింది. ఆ విషయం దాచుకోలేక ఇద్దరికి చెప్పేసాను. ఇది పెద్ద గొడవకు దారితీసింది. నా స్నేహితులు అందరూ నన్ను తప్పు పట్టారు. అలాగే ఆఫీసులో ఒకరి విషయాలు ఒకరికి చెప్పడం వల్ల తరచు సమస్యలు వస్తున్నాయి. దీంతో నాతో మాట్లాడాలంటే కొందరు భయపడుతున్నారు. నేను చిన్నప్పుడు విన్నమాటలు నా విషయంలో జరుగుతున్నది అనిపిస్తోంది. కుంతీదేవి కురుక్షేత్ర యుద్ధంలో పాండవులను చంపవద్దని ప్రాధేయపడటానికి తన రహస్య పుత్రుడు అయిన కర్ణుని వద్దకు వెళ్లింది. ఆ సందర్భంలో ఆయన ఆడవారినోటిలో రహస్యాలు దాగవని శాపం పెట్టాడు.రామాయణంలో బట్టలు ఉతికే వారి మాటలు విన్న గూడచారి ఆ విషయం దాచుకోలేక రామునికి చెప్పాడు. దీంతో ప్రజలు అనుమానిస్తున్నందున శ్రీరాముడు సీతాదేవిని అడవులకు పంపారు. ఇలాగే నాకు కూడా ఏదైనా శాపాలు ఎదురయ్యాయో అనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ సమస్య నుంచి బయట పడటానికి నాకు సరైన సలహా చెప్పండి.

**- ఒక సోదరి, నెల్లూరు.**



**జవాబు :** అమ్మా మీది శాపంకాదు ప్రవర్తనా లోపం. పూర్వం విజ్ఞానలేమి వల్ల ప్రతివిషయాన్ని పాపం పుణ్యం, శాపం, వరం అనేవారు. అప్పటిల్లో కథలు చెప్పేవారు కూడ గత జన్మ శాపం లేదా పుణ్యం అంటూ వృత్తాంతాలు రాసేవారు. ప్రకృతి సహజంగా జరిగే అంశాలకు, మానసిక ధోరణులు, ప్రవర్తనలకు కర్మ సిద్ధాంతాలు ఆపాదించి చెప్పేవారు. అయితే ఇప్పుడు వివిధ కోణాలలో శాస్త్రీయత విస్తరించింది. మనిషి వ్యక్తిత్వ నిర్మాణం, అలవాట్లు ఆలోచనలు, ప్రవర్తన తదితర అంశాలపై లోతుగా అధ్యయనాలు, పరిశోధనలు జరిగాయి. అలవాట్లు, భయాలు, వ్యసనాలు, ఫోబియాలు మనిషినిఎలా ఆవహిస్తాయో అర్థం చేసుకుంటున్నాము. అలాగే మానసిక రుగ్మతలు తలెత్తడానికి కారణాలు, పరిష్కారమార్గాలు తెలుసుకుంటున్నాము. కొన్ని సందర్భాలలో మాటలకు తగ్గని సమస్యలను మందులతో తగ్గించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ కోణంలో చాలా వరకు సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులు సఫలీకృతులు అవుతున్నారు. అత్యంత సంక్లిష్టమైన రుగ్మతలను పూర్తిగా తగ్గించలేక పోయినా నియంత్రించగలుగుతున్నారు. ఇవన్నీ చదివి మీరు భయపడవలసిన పనిలేదు. మీతోపాటు పాఠకులకు అవగాహనకోసం రాయవలసివచ్చింది. ఇక మీ విషయానికి వస్తే అలవాటుగా ఉన్న అంశం మీ ప్రవర్తనలో భాగమయ్యింది. సహజంగా ప్రతివారికి ఇతరుల విషయం తెలుసుకోవాలన్న ఆసక్తి ఉంటుంది. దీంతో ఇతరుల విషయాలు, సమస్యలు శ్రద్ధగా వింటుంటారు. దానిని మరికొందరితో పంచుకుంటుంటారు. ఈ నేపథ్యంలో ఇలా విషయాలు, తెలుసుకుని, సమాచారం అందించే వారికి ఎక్కువ సమయం కేటాయిస్తుంటారు. దీనితో తమకు తెలిసిన విషయం అందరికంటే ముందుగా చెప్పి, విలువ పెంచుకోవాలని కొందరికి అనిపిస్తుంది. నెమ్మదిగా అలవాటు చేసుకుంటారు. అది ప్రవర్తనలో భాగమవుతుంది. ఇప్పుడు సోషియల్ మీడియా, మీడియా వార్తా పత్రికలు కూడా సమాచారం సేకరించడం, అందించడంలో పోటీ పడుతున్న విషయం తెలిసిందే. రేటింగ్ కోసం విలువలు మరచి సంచనాలు సృష్టించేవారు ఉన్నారు. అలాగే రహస్యాలు లేదా ఇతరుల విషయాలు తెలుసుకుని అందరికి చెప్పడం కొందరికి అలవాటుగా మారుతుంది. రాజకీయాలలో కూడా ఇలాంటి వారు ఎక్కువగా ఉంటారు. మీలో ఈ అలవాటు తప్పన్న భావన కలగడంతో సంఘర్షణ ప్రారంభమయ్యింది. తప్పనితెలిసినా చెప్పకుండా ఉండలేక పోతున్నారు. ఈ నేపథ్యంలో మానసిక ఆందోళన, ఒత్తిడి తలెత్తి చెమట పట్టడం కడుపునొప్పి రావడం జరుగుతున్నది. కాబట్టి స్వీయనియంత్రణ కోసం ప్రయత్నించండి. ఆలోచన తలెత్తినప్పుడు మనసును మరొక దానిపై మళ్లించేందుకు కృషి చేయండి. ఖాళీగా లేకుండా అభిరుచులపై దృషి పెట్టండి. వీలుకాకపోతే కౌన్సెలింగ్ తీసుకోండి. ❑




# కలయో! వైష్ణవ మాయయో !



**ఒకరోజు షిరిడీ సంస్థానం** అధికారి పాఠక్ గారికి ఉన్నట్లుండి 600 మంది భక్తులు వస్తున్నారని వర్తమానం అందింది. కనీసం రూ.1,200/- కావాలి. ఉన్న డబ్బును అప్పటికే ట్రెజరీలో కట్టేశారు. ఏం చేయాలా అని అంతా ఆలోచిస్తున్నారు. అంతలోనే ఇద్దరు వ్యక్తులు పాఠక్ దగ్గరకు వచ్చి, మాది షిరిడి, ఈ పైకం రేపు వినియోగించండి అని ఇచ్చి గబ గబా వెళ్లిపోయారు. విచారిస్తే, ఆ వ్యక్తులు షిరిడీ వాసులు కానేకారు. సొమ్ము సమయానికి అందింది. మూడవ రోజున ఒక భక్తుడు పాఠక్‌తో సాయి అబ్దుల్ వచ్చి మీకు డబ్బు ఇచ్చినట్లు మూడు రోజుల క్రితం కల వచ్చింది అన్నాడు. మల్కీగ్రామ నివాసి వెంకటరావు. ఒకసారి ఆయన కూతురు ఆపదలో ఉంటే షిరిడీ పోదాము అనుకున్నాడు. కానీ వెళ్లటం కుదరలేదు. సరిగ్గా అప్పుడే ఆయనకు సాయిబాబా ఫొటో, ఊది వచ్చాయి షిరిడీ నుంచి. ఊది పెట్టుకుని సాయిబాబా ఫొటోకు నమస్కారం చేసుకున్నాడు వెంటరావు. ఇక వెంటకరావు కుమార్తెకు అదే సమయంలో బలమైన ప్రేరణ కలిగి, ఫలానా రోజున. ఫలానా సమయంలో సాయిబాబాకు పూజ చేసి, ఆశీస్సులు కోరావా? అని ఉత్తరం రాసింది. సరి చూసుకున్నాడు. అదే సమయంలో ఊది, సాయిబాబా ఫొటో రావటం, తాను ప్రార్థించటం జరిగింది. ఇక వెంకటరావుకు సాయిబాబాపై నమ్మకం



ఎక్కువ కాసాగింది. ఒకసారి ఆయనకు ఉండె నొప్పి వచ్చింది. స్పృహతప్పి పడిపోయాడు కూడా. ఆ సమయంలో ఆయనకు సాయినాథుని దర్శనమైంది. సాయిబాబాయే కాదు మరిద్దరు సాయి సేవకులు కూడా కనిపించారు. ఆ ఇద్దరు సాయి సేవకులు వెంకటరావు కాళ్ళు పట్టసాగారు. వెంకటరావు వద్దంటే వద్దని ఆ ఇరువుని వారించసాగాడు. కానీ వారు అంగీకరించలేదు. కొంత సమయం తరువాత ఆ ముగ్గురు అదృశ్యు ల యారు. ఆయన 1918 ఈస్టర్ సెలవు లకు (సుమారు ఇవి మార్చి చివరలో వస్తాయి) షిరిడీకి వెళ్లి సాయిబాబా దర్శనం చేసుకున్నాడు. అతని ఆశ్చర్యానికి అంతులేదు. కారణం ఆయన కాళ్ళను పట్టిన ఇద్దరు సేవకులు అక్కడ ఉన్నారు. కలయో? వైష్ణమాయయో! అన్నట్లుంటాయి సాయీశనితో సంఘటనలు.

**- యం.పి.సాయినాథ్**

ఆధ్యాత్మికం

ఆట



# ఆసీస్ చేతిలో భారత్ చిత్తు!

## రీఎంట్రీలో మ్యాక్సీ మాయ, తేలిపోయిన మిడిలార్డర్

**రాజ్‌కోట్:** ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో భారత బ్యాటింగ్ విభాగం తేలిపోయింది. రాజ్‌కోట్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఏకంగా 66 పరుగుల తేడాతో టీమిండియా ఓటమిపాలైంది. గాయం నుంచి తిరిగొచ్చి తొలి మ్యాచ్ ఆడుతున్న ఆసీస్ ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్ బ్యాటుతో తేలిపోయినా, బంతితో చెలరేగాడు. ఏకంగా నాలుగు వికెట్లు తీసుకున్నాడు. స్పెషలిస్ట్ ఓపెనర్ లేని టీంలో వాషింగ్టన్ సుందర్‌తో కలిసి రోహిత‌శర్మ ఇన్నింగ్స్ ఆరంభించాడు. అయితే వాషింగ్టన్ పెద్దగా ఆకట్టుకోలేదు. మొత్తం 30 బంతుల్లో కేవలం 18 పరుగులే చేసి మ్యాక్స్‌వెల్ బౌలింగ్‌లో అవుటయ్యాడు. రోహిత్ 81 పరుగులతో ఆకట్టుకున్నాడు. ఆ తర్వాత వచ్చిన కోహ్లి కూడా చూడచక్కని షాట్లతో రాణించాడు. రోహిత్‌పై ఒత్తిడి తగ్గించేందుకు తను బౌండరీల కోసం ప్రయత్నించాడు. అయితే మాక్స్‌వెల్ బౌలింగ్‌లో స్ట్రెయిట్ షాట్ ఆడబోయిన రోహిత్ అవుటయ్యాడు. మాక్స్‌వెల్ అందుకున్న షాకింగ్ క్యాచ్‌తో అతను పెవిలియన్ చేరాడు. దీంతో ఇన్నింగ్స్ ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత విరాట్ కోహ్లిపై పడింది. అప్పటికే భారత్ చేయాల్సిన రన్‌రేట్ పెరిగిపోతోంది. దీంతో ఇన్నింగ్స్ వేగం పెంచేందుకు ప్రయత్నించిన కోహ్లి మ్యాక్స్‌వెల్ బౌలింగ్‌లో బౌండరీలకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో మ్యాక్సీ వేసిన బంతిని పుల్ చేయబోగా ఎడ్జ్ తీసుకున్న బంతిని స్టీవ్ స్మిత్ పట్టేశాడు. దీంతో కోహ్లి కూడా అవుటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లలో ఎవరూ కూడా పెద్దగా రాణించలేదు. శ్రేయాస్ అయ్యర్ ఫర్వాలేదనిపించగా కెఎల్‌రాహుల్ పెద్దగా ఆకట్టుకోలేదు. సూర్యకుమార్ యాదవ్ కీలకమైన సమయంలో విఫలమయ్యాడు. చివర్లో రవీంద్రజడేజా పెద్దగా ప్రభావం చూపలేదు. ఇక చివర్లో ఆసీస్ బౌలర్లు పుంజుకోవడంతో భారత బ్యాటర్లు తేలిపోయారు. మ్యాక్స్‌వెల్ ఏకంగా నాలుగు వికెట్లతో చెలరేగాడు. జోష్ హాజిల్‌వుడ్ రెండు వికెట్లు తీయగా, ప్యాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్, కామెరూన్ గ్రీన్, తన్వీర్ సంఘా తలో వికెట్ తీసుకున్నారు. దీంతో భారత జట్టు 49.4 ఓవర్లలో కేవలం 286 పరుగులే చేయగలిగింది. భారత్‌ను 66 పరుగులతో ఆసీస్ ఓడించింది. అయితే ఇప్పటికే రెండు మ్యాచ్‌లు గెలిచిన భారత్ ఈ సిరీస్‌ను తమ ఖాతాలో వేసుకుంది.

## అఫ్ఘానిస్థాన్ పేసర్ నవీన్ ఉల్ హక్ సంచలన నిర్ణయం



**కాబూల్:** అఫ్ఘనిస్తాన్ పేసర్ నవీన్ ఉల్ హక్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. 2023 వరల్డ్‌కప్ తర్వాత వన్డే ఫార్మాట్ నుంచి వైదొలుగుతానని తెలిపాడు. గాయాల బారిన పడకుండా కెరీర్‌ను ప్రొలాంగ్ చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఇన్‌స్టా వేదికగా వెల్లడించాడు. వన్డేలకు గుడ్‌బై చెప్పినా పొట్టి క్రికెట్‌కు అందుబాటులో ఉంటానని అన్నాడు. 2016లో అఫ్ఘనిస్తాన్ తరఫున వన్డేల్లో ఆరంగేట్రం చేసిన నవీన్ 2021లో తన చివరి వన్డే ఆడాడు. కెరీర్‌లో కేవలం 7 వన్డేలు మాత్రమే ఆడిన నవీన్ 24 ఏళ్ల వయసులోనే రిటైర్మెంట్ నిర్ణయం తీసుకుని అందరినీ ఆశ్చర్యపరిచాడు. నవీన్ తన వన్డే కెరీర్‌లో 14 వికెట్లు పడగొట్టాడు. అతని అత్యుత్తమ గణాంకాలు 4,42గా ఉన్నాయి. నవీన్ ఐపిఎల్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా జరిగే వివిధ ఫ్రాంచైజీ లీగ్‌ల్లో పాల్గొంటున్నాడు. ఐపిఎల్ 2023లో కోహ్లితో గొడవతో నవీన్ ఒక్కసారిగా పాపులర్ అయ్యాడు. అఫ్ఘనిస్తాన్ జట్టులో రషీద్‌ఖాన్ తర్వాత అంతటి పాపులారిటీ ఉన్న నవీన్ ఫ్రాంచైజీ క్రికెట్ కోసం తన అంతర్జాతీయ కెరీర్‌ను వదులుకున్నాడు. ఇదిలా ఉంటే అఫ్ఘనిస్తాన్ జట్టు తమ రెండో వరల్డ్‌కప్ ఆడేందుకు నిన్ననే భారత్‌కు వచ్చింది. వార్మప్‌గేమ్ కోసం అఫ్ఘన్‌క్రికెటర్లు త్రివేండ్రంలో ల్యాండయ్యారు. తమ తొలి వరల్డ్‌కప్‌లో లీగ్‌స్టేజ్ దాటలేని అఫ్ఘన్ టీమ్ ఈసారి అగ్రశ్రేణి జట్లకు షాక్ ఇచ్చి సంచనాలు క్రియేట్ చేయాలని భావిస్తుంది. అఫ్ఘన్ జట్టులో నవీన్, రషీద్‌ఖాన్, మొహ్మద్ నబీ, రహ్మానుల్లా గుర్బాజ్, ముజీబ్ ఉర్ రెహ్మాన్ లాంటి స్టార్ క్రికెటర్లు ఉన్నారు.

## ఎవర్ని సెలెక్ట్ చేయాలో మీరు చెప్తారా?

### జర్నలిస్టులపై మండిపడిన బాబర్ ఆజమ్!

**ఇస్లామాబాద్:** భారత్‌లో జరిగే వరల్డ్‌కప్ కోసం అన్ని జట్లు వరుసగా ఇక్కడకు చేరుకుంటున్నాయి. ఈ క్రమంలో పాకిస్తాన్ కూడా భారత్‌కు బయల్దేరింది. దీని కన్నా ముందు మీడియాతో ఆ టీం కెప్టెన్ బాబర్ ఆజమ్ మాట్లాడాడు. ఈ ప్రెస్ మీట్‌లో విలేకరుల ప్రశ్నలకు బాబర్ వెటకారంగా సమాధానాలు చెప్పడం వైరల్ అవుతోంది. ఇటీవలే పాకిస్తాన్ వరల్డ్ కప్ టీంను ఆ దేశ క్రికెట్ బోర్డు ప్రకటించింది. ఈ జట్టులో యువ పేస్ సంచలనం నసీంషాకు చోటు దక్కలేదు. గాయంతో ఇబ్బంది పడుతున్న అతను వరల్డ్ కప్ మిస్సయ్యాడు. అయితే పాక్ జట్టులో సరైన క్వాలిటీ స్పిన్నర్ లేదని వైస్ కెప్టెన్ షాదాబ్‌ఖాన్, మహ్మద్ నవాజ్, ఉసామా మిర్‌ను స్పిన్ బౌలింగ్ ఆప్షన్లుగా తీసుకున్నారు. ఈ క్రమంలో పాకిస్తాన్ దగ్గర సరైన స్పిన్నర్ లేదని, సెలెక్ట్ చేసిన స్పిన్నర్లు అంత గొప్పగా లేరని విలేకరులు ప్రశ్నించారు. ఈ క్వశ్చన్ ఏ మాత్రం నచ్చని బాబర్ సదరు విలేకరిని ఏకిపారేశాడు. సెలెక్ట్ చేసిన వాళ్లు బాగాలేకపోతే ఎవరు మంచి స్పిన్నరో మీరే చెప్పండి అంటూ నిలదీశాడు. ఈ టీంను విలేకరులు తమ పాయింట్ ఆఫ్ వ్యూ నుంచి చూస్తున్నారని, అందుకే వాళ్లు అంత గొప్పగా లేరని అంటున్నారని బాబర్ చెప్పాడు.

## అమ్మాయిలు అదరగొట్టారు

### సింగపూర్‌ను చిత్తు చేసిన భారత్ మహిళల హాకీ టీం!

**హాంగ్‌ఝూ:** చైనా వేదికగా జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత క్రీడాకారులు సత్తా చాటారు. 22 ఏళ్ల భారత షూటర్ సిఫ్ట్ కౌర్ సమ్రా వరల్డ్ రికార్డు నమోదు చేసింది. 469.6 స్కోర్‌తో టాప్‌లో నిలిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఆ తర్వాత జరిగిన క్రీడల్లో భారత పురుషుల స్కీట్ బృందం కాంస్యం సాధించారు. గుర్జోత్ ఖంగూర, అంగద్ వీర్‌సింగ్ బజ్వా, అనంత్ జీత్‌సింగ్‌తో కూడిన బృందం కాంస్యం నెగ్గింది. అలాగే 24 ఏళ్ల భారత సెయిలర్ విష్ణు శరవణన్ కూడా పతకంతో మెరిశాడు. పురుషుల డింగీ విభాగంలో తలపడిన అతను కాంస్యంతో ఆకట్టుకున్నాడు. ఇది సెయిలింగ్‌లో భారత్ సాధించిన మూడో పతకం కావడం గమనార్హం. షూటింగ్‌లో 18 యేళ్ల ఇషాసింగ్ చెలరేగింది. టీం ఈవెంట్‌లో కూడా స్వర్ణ పతకంతో మెరిసిన ఆమె 25 మీటర్ల మహిళల ఈవెంట్‌లో సిల్వర్ మెడల్‌సాధించింది. పురుషుల స్కీట్ ఈవెంట్‌లో 24 ఏళ్ల షూటర్ అనంత్‌జీత్‌సింగ్ నారుక సిల్వర్ పతకంతో మెరిశాడు. ఈ ఈవెంట్‌లో 58,60 పాయింట్లు సాధించిన అతను రెండో స్థానంలో నిలిచాడు. ఈ పోటీలో కువైట్‌కు చెందిన 60 ఏళ్ల అబ్దుల్లా అల్ రషీద్ స్వర్ణం సాధించాడు. ఇక భారత మహిళల హాకీ జట్టు తమ ఓపెనింగ్ మ్యాచ్‌లో చెలరేగింది. సింగపూర్‌ను ఏకంగా 13,0తో ఓడించింది. భారత అమ్మాయిల్లో 10 మంది గోల్స్ చేయడం గమనార్హం. పురుషుల టెన్నిస్‌లో భారత నెంబర్ వన్ ప్లేయర్ అయిన సుమిత్ నగాల్‌కు అదృష్టం కలిసి రాలేదు. పురుషుల సింగిల్స్ విభాగంలో క్వార్టర్ ఫైనల్స్ చేరిన అతను తడబడ్డాడు. చైనాకు చెందిన ఝూంగ్ జిజెన్ చేతిలో ఓడిన అతను వెనుతిరిగాడు. అలాగే ఆరుసార్లు ఆసియా ఛాంపియన్‌గా నిలిచిన బాక్సర్ శివ థాపా ఏకంగా 5,0 తేడాతో ఓడి ఇంటి ముఖం పట్టాడు. టేబుల్ టెన్నిస్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో సాథియాన్ జ్ఞానశేఖరన్, మనికా బాత్రా జోడీ ముందడుగు వేసింది. థాయ్‌లాండ్ జోడీపై విజయంతో రౌండ్ 16లో7 అడుగుపెట్టింది జంట. ఈ స్పోర్ట్స్ విభాగంలో భారత బృందం అయిదో స్థానంలో నిలిచింది. ఇక భారత వుషూ ప్లేయర్ నారెమ్ రోషిబినా దేవి ఫైనల్ చేరింది. 2018లో కాంస్యం సాధించిన ఆమె ఈ సారి స్వర్ణం కోసం పోటీ పడనుంది. వరుసగా టెన్నిస్ ప్లేయర్లు ఇంటి దారి పడుతున్న సమయంలో డబుల్స్ ప్లేయర్లు రామ్‌కుమార్ రామనాథన్, సాకేత్ మైనేని జోడీ సెమీఫైనల్ చేరింది. దీంతో టెన్నిస్‌లో కూడా భారత్‌కు ఒక పతకం ఖాయమైనట్లే. ఇక ఆసియా గేమ్స్‌లో ఇప్పటి వరకు పాకిస్తాన్ చేతిలో ఓడని భారత పురుషుల స్క్వాష్ బృందం ఈసారి ఓటమిపాలైంది. పూల్ ఎ లో భాగంగా జరిగిన ఈ మ్యాచ్‌లో పాక్‌చేతిలో 2,1 తేడాతో భారత్ ఓడింది.





## ఆసియా క్రీడల్లో ఈషాసింగ్‌కు స్వర్ణం

### హర్షం వ్యక్తం చేసిన తెలంగాణ సిఎం కెసిఆర్

**హాంగ్జౌ:** చైనాలోని హాంగ్ ఝూ నగరంలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత్ పతకాల జోరు కొనసాగుతోంది. భారత్ ఖాతాలో మరో స్వర్ణం చేరింది. ఈషాసింగ్, మనుబాకర్, రిథిమ్ సంగ్వాన్‌లతో కూడిన భారత మహిళల జట్టు షూటింగ్‌లో పసిడి ప్రదర్శన కనబరిచింది. మహిళల 25 మీటర్ల పిస్టల్ టీమ్ ఈవెంట్‌లో భారత మహిళల జట్టు ప్రథమస్థానంలో నిలిచింది. ఈ జట్టులో తెలంగాణ అమ్మాయి ఈషాసింగ్ కూడా సభ్యురాలు కావడంతో బిఆర్ఎస్ ప్రభుత్వం హర్షం వ్యక్తం చేసింది. దీనిపై తెలంగాణ సిఎం కెసిఆర్ స్పందించారు. తెలంగాణ బిడ్డ ఈషాసింగ్ టీం స్వర్ణం సాధించిందంటూ సంతోషం వెలిబుచ్చారు. ఆసియా క్రీడల షూటింగ్ ఈవెంట్లో ఈషాసింగ్ టీమ్ 1759 పాయింట్లతో స్వర్ణం చేజిక్కించుకుందని వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అమలు చేస్తున్న పటిష్ట కార్యాచరణే జాతీయ అంతర్జాతీయ వేదికల్లో తెలంగాణ క్రీడాకారులు కనబరుస్తున్న ప్రతిభకు నిదర్శనమని సిఎం కెసిఆర్ పేర్కొన్నారు. తెలంగాణ క్రీడాకారులు రానున్న రోజుల్లో మరెన్నో పతకాలు సాధించడం ద్వారా తెలంగాణ ఖ్యాతిని జగద్విదితం చేయాలని ఆకాంక్షించారు.

# వాణిజ్యం


## ఎయిర్‌బ్యాగ్‌ల కేసుపై మహీంద్రా వివరణ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** మహీంద్రా అండ్ మహీంద్రా సంస్థ తయారు చేసిన వాహనాల్లో ఎయిర్‌బ్యాగ్‌ల పనితీరులో ఎలాంటి లోపం లేదని కంపెనీ స్పష్టం చేసింది. ఉత్తరప్రదేశ్‌లో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతికి మహీంద్రా వాహనం కారణమంటూ నమోదైన కేసుపై సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి ఉపయోగిస్తున్న కారులోని ఎయిర్‌బ్యాగ్‌లలో ఎలాంటి లోపం లేదని స్పష్టం చేసింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన డాక్టర్ అపూర్వ్ మిశ్రా గతేడాది జనవరి14న కాన్పూర్ నుంచి లక్నోకు మహీంద్రా ఎస్‌యుపి వాహనంలో ప్రయాణిస్తున్నారు. మార్గమధ్యంలో ఎస్‌యుపి వాహనం రోడ్డు ప్రమాదానికి గురైంది. ప్రమాద సమయంలో అపూర్వ్ సీటు బెల్ట్ పెట్టుకున్నా, కారులోని ఎయిర్‌బ్యాగ్‌లు తెరుచుకోలేదని ఆయన తండ్రి ఆరోపించారు. తన కుమారుడికి మృతికి మహీంద్రా సంస్థ చైర్మన్ ఆనంద్ మహీంద్రా సహా మరో 12 మంది కారణమని ఆరోపిస్తూ కోర్టులో అపూర్వ తండ్రి కేసు వేశారు. ఈ నేపథ్యంలో మహీంద్రా వాహనాల్లో భద్రతా ప్రమాణాలపై పలువురు సందేహాలు వ్యక్తంచేశారు. దీంతో మహీంద్రా సంస్థ ఈ కేసు గురించి ఒక ప్రకటన విడుదల చేసింది. అలానే ప్రమాద సమయంలో ఎయిర్ బ్యాగ్‌లు తెరుచుకోకపోవడానికి గల కారణాలు వివరించింది. అపూర్వ్ ఎస్‌యుపిలో ప్రయాణిస్తున్న సమయంలో సీటు బెల్టు పెట్టుకున్నప్పటికీ, ప్రమాద సమయంలో కారు పల్టీలు కొట్టిన కారణంగా ఎయిర్ బ్యాగ్‌లు తెరుచుకోలేదని వెల్లడించింది. కొంతమంది ఆరోపిస్తున్నట్లు తమ వాహనంలో ఎయిర్‌బ్యాగ్‌లు లేవనే వాదనలో వాస్తవం లేదని స్పష్టం చేసింది. ప్రయాణికుల భద్రత విషయంలో తమ సంస్థ ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తుందని వెల్లడించింది. ప్రస్తుతం ఈ కేసు కోర్టు పరిధిలో ఉందని, దర్యాప్తు బృందాలు పూర్తి సహకారం అందిస్తున్నామని తెలిపింది. అలాగే బాధితుడిని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నామని ప్రకటనలో పేర్కొంది.




## టెక్ సిఇఒ దారుణ హత్య..

**వాషింగ్టన్, సెప్టెంబరు 27:** ఫోర్బ్స్ అండర్-30 జాబితాలో స్థానం సంపాదించుకున్న టెక్ కంపెనీ సిఇఒ, 26యేళ్ల పావ లాపెరే దారుణ హత్యకు గురయ్యారు. ఆమె నివసిస్తున్న అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో చనిపోయి ఉండడాన్ని పోలీసులు గుర్తించినట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. డేటా క్యూరేటింగ్ కంపెనీ ఎకోమ్యాప్ టెక్నాలజీస్ కో-ఫౌండర్ లాపెరే అమెరికాలోని బాల్టిమోర్ సిటీ కౌంటీలోని ప్రముఖ అపార్ట్‌మెంట్ మౌంటన వెర్నాన్‌లో నివసిస్తున్నారు. అయితే ఆ అపార్ట్‌మెంట్ సర్వీస్ విభాగం నుంచి సమాచారం అందుకున్న బాల్టిమోర్ పోలీస్ డిపార్ట్‌మెంటన (బిపిడి) అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. తలమీద తీవ్రగాయమై మరణించినట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం ఆమె మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు ప్రారంభించారు. సిఇఒ హత్యలో ప్రమేయం ఉందని అనుమానిస్తున్న జాసన్ డీన్ బిల్లింగ్స్‌ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అధికారుల ప్రకారం జాసన్ డీన్ అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి. హత్య చేస్తాడు. అఘాయిత్యాలకు పాల్పడతాడు. ఇతరులకు హాని కలిగించేలా అతను చేయాల్సినందతా చేస్తాడని' తాత్కాలిక పోలీసు కమిషనర్ రిచర్డ్ వర్లీ తెలిపారు. లాపెరే మరణంపై ఈ-కోమ్యాప్ టెక్నాలజీ సిబ్బంది విచారం వ్యక్తంచేస్తున్నారు. ఊహించలేని విషాదం. ఆమె మరణానికి కారణమైన పరిస్థితులు తీవ్ర బాధని కలిగిస్తున్నాయని ట్వీట్ చేసింది. ఈ-కోమ్యాప్ వృద్ధిలో లాపెరే దూరదృష్టి, అంకిత భావం కలిగిన గొప్ప లీడర్' అంటూ కొనియాడింది. వెలుగులోకి వచ్చిన నివేదిక ప్రకారం, లాపెరే స్టార్టప్ కంపెనీ ఇ-కోమ్యాప్ టెక్నాలజీ సిఇఒగా బాధ్యతలు నిర్వహించేవారు. ఫోర్బ్స్ అండర్ 30 ధనవంతుల జాబితాలో స్థానాన్ని దక్కించుకున్నారు. ఈ యేడాది ఆగస్టులో, ఈ-కోమ్యాప్ విలువ 8 మిలియన్లకు చేరుకుందని వెలుగులోకి వచ్చిన నివేదికలు హైలెట్ చేస్తున్నాయి.




## సిగ్నేచర్ గ్లోబల్ లిస్టింగ్ ర్యాలీ

**ముంబై, సెప్టెంబరు 27:** సిగ్నేచర్ గ్లోబల్ ఇండియా బుధవారం మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. ఇది లిస్టింగ్ సమయంలోనే 15.5 శాతం ప్రీమియం ధరతో బిఎస్ఇలో దూసుకుపోయింది. దీంతో కంపెనీ షేర్ ఒక్కొక్కటి రూ.445 వద్ద జాబితా చేయబడింది. అయితే కంపెనీ మాత్రం షేర్ ధర ప్రైస్ బ్యాండ్ రూ.366-385గా నిర్ణయించింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం ఈ ఐపిఒ సెప్టెంబరు 20 నుంచి సెప్టెంబరు 22 వరకు తెరవబడింది. సిగ్నేచర్ గ్లోబల్ ఇండియా బిఎస్ఇలో రూ.445 వద్ద జాబితా చేయబడింది. కంపెనీ ఇంట్రాడేలో గరిష్టంగా రూ.474 రేటుకు చేరింది. అంటే మొదటి రోజే ఐపిఒలో పాల్గొన్న ఇన్వెస్టర్లు దాదాపు 20శాతాని కిపైగా మంచి లాభాలను అందుకున్నారు. కంపెనీ తాజా ఐపిఒ ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి ఏకంగా రూ.730 కోట్లను సమీకరించింది. దీని కోసం రూ.1.57 కోట్ల విలువైన తాజా షేర్లు జారీఅయ్యాయి. అలాగే ఆఫర్ ఫర్ సేల్ కూడా ఉంది. రియాల్టీ రంగంలో వ్యాపారం చేస్తున్న కంపెనీ కరోనా తర్వాత మిడిల్ క్లాస్ ప్రజల అవసరాలకు గృహాలను నిర్మించే పనిలో ఉంది. ఇందులో భాగంగా ఢిల్లీ-నేషనల్ కేపిటల్ రీజియన్‌లో సరసమైన గృహాలపై ప్రధానంగా దృష్టిసారించిందని సిగ్నేచర్ గ్లోబల్ వ్యవస్థాపకుడు, చైర్మన్ ప్రదీప్ అగర్వాల్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రజత్ కతురియా వెల్లడించారు.



## టాప్ ఇండియన్ స్టార్టప్‌గా 'జెప్టో'

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** ఇటీవల యూనికార్న్‌గా అవతరించిన ప్రముఖ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ జెప్టో మరో ఘనత సాధించింది. ఎక్కువ మంది ఇష్టపడే వర్క్ ప్లేస్‌ల జాబితాలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. లింక్డిన్ తాజాగా విడుదల చేసిన టాప్ 25 అంకుర సంస్థల జాబితాలో టాప్ స్టార్టప్‌గా నిలిచింది. ఎంప్లాయిమెంట్ సోషల్ నెట్‌వర్క్ అయిన లింక్డిన్ బుధవారం 'టాప్ 25 ఇండియన్ స్టార్టప్'ల పేరిట జాబితా విడుదల చేసింది. నిపుణులు పని చేయాలనుకునే అంకుర సంస్థలకు యాన్యువల్ ర్యాంక్స్ ఇచ్చింది. అందులో జెప్టో ఫస్ట్ ర్యాంకుని సాధించింది. ఉద్యోగంలో ఎదుగుదల, ఉద్యోగార్థుల ఆసక్తి, సంస్థలో ఉద్యోగుల మధ్య సుహృద్భావ వాతావరణం వంటి కారణాలలో జెప్టో ఈస్థానంలో నిలిచింది. దీంతో గతేడాది నాలుగో స్థానంలో ఉన్న ఈ స్టార్టప్ మూడు స్థానాలు మెరుగుపరుచుకొని అగ్రగామిగా నిలిచింది. జెప్టో తర్వాత స్థానాల్లో ఈవీ క్యాబ్ అగ్రిగేటర్ బ్లూస్మార్ట్, ఫిన్‌టెక్ కంపెనీ డిట్టో ఇన్సూరెన్స్, ఆడియో ఓటిటి ప్లాట్‌ఫామ్ పాకెట్ ఎఫ్ఎం, స్కూరూట్ ఏరోస్పేస్ ఉన్నాయి. 'ఈ యేడాది జాబితాలో ఉన్న 20 అంకుర సంస్థల్లో 14 కొత్త స్టార్టప్‌లు కావడం విశేషం. ఇది దేశంలో స్టార్టప్ రంగంలో ఉన్న అపారమైన సామర్థ్యానికి అద్దంపడుతోంది' అని లింక్డిన్ ఇండియా తెలిపింది.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబరు 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలకు ఇంట్రాడే కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతు లభించింది. దీంతో మధ్యాహ్నం తర్వాత నష్టాల నుంచి లాభాల్లోకి మళ్లాయి సూచీలు. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాల మూలంగా సూచీలు ఉదయం నష్టాలు చవిచూశాయి. చివరికి సెన్సెక్స్ 173.22 పాయింట్లు పెరిగి 66,118.69 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 51.75 పాయింట్లు పెరిగి 19,716.45 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 83.22 వద్ద నిలిచింది. ఎల్‌అండ్‌టి, ఐటిసి, సన్‌ఫార్మా, మారుతి సుజుకి, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, అల్ట్రాటెక్ సిమెంట్స్, భారతీ ఎయిర్‌టెల్, విప్రో, ఇన్ఫోసిస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టైటాన్ కంపెనీ, ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, టాటా స్టీల్, నెస్లే ఇండియా, బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టిపిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. పిఎన్‌బి షేరు ఇంట్రాడేలో నాలుగేళ్ల గరిష్టానికి చేరింది. దీంతో మార్కెట్ విలువ లక్ష కోట్ల రూపాయలకు చేరువైంది. చివరకు షేరు విలువ 2.48 శాతం పెరిగి 81.30 రూపాయల వద్ద నిలిచింది.



## బైజూస్‌లో ఉద్యోగాల కోత..

**బెంగళూరు, సెప్టెంబరు 27:** దేశీయ అతిపెద్ద ఎడ్‌టెక్ సంస్థ బైజూస్ భారీ పునర్‌వ్యవస్థీకరణకు సిద్ధమవుతోంది. అందులో భాగంగా దాదాపు 3,500 మంది ఉద్యోగులను తొలగించే అవకాశం ఉందని సమాచారం. బైజూస్ ఇండియాకు ఇటీవలే కొత్త సిఇఒగా అర్జున్ మోహన్ బాధ్యతలు స్వీకరించిన విషయం విదితమే. ఇది జరిగిన కొన్ని రోజుల్లోనే భారీ మార్పులకు సంస్థ సిద్ధం కావడం విశేషం. తొలగించబోయే ఉద్యోగుల్లో సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు కూడా ఉంటారని తెలుస్తోంది. ఫలితంగా ఉద్యోగుల వేతనాల కోసం వెచ్చిస్తున్న వ్యయాన్ని తగ్గించుకోవాలన్నది ప్రణాళిక. అలాగే వివిధ విభాగాలను విలీనం చేసి అన్నింటినీ బైజూస్ కిందకే తీసుకొచ్చేందుకు అర్జున్ మోహన్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఈ విషయాన్ని ఆయన కంపెనీలోని సీనియర్ ఉద్యోగులకు తెలియచేసినట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు వెల్లడించారు. ఈ వారమే ఈ పునర్‌వ్యవస్థీకరణ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. నిధుల ప్రవాహంలో ఇప్పటికే ఆటంకాలు ఎదురవుతున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో వీలైనంత వేగంగా పునర్‌వ్యవస్థీకరణ ప్రణాళికలను అమలు చేసి వ్యయాలను నియంత్రించాలనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ రెండు విభాగాల్లో ఒకే స్టాఫ్‌ను ఉంచాలని బైజూస్ యోచిస్తున్నట్లు తెలిసింది. ఫలితంగా అదనంగా ఉన్నవారిని బయటకు పంపనున్నారు. అనుబంధ సంస్థ 'ఆకాశ్ సహా విదేశీ వ్యాపారాల్లో ఎలాంటి తొలగింపులు ఉండబోవని తెలుస్తోంది. బైజూస్‌లో 2021లో అత్యధికంగా 52వేల మంది ఉద్యోగులు పనిచేశారు. ఇప్పుడు ఆ సంఖ్య 35వేలకు చేరి ఉంటుందని అంచనా.




## మైక్రోసాఫ్ట్‌తో ఇన్ఫోసిస్ టైఅప్

**ముంబై, సెప్టెంబరు 27:** మానవ జీవితంపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తీవ్ర ప్రభావం చూపిస్తోంది. ఓపెన్‌ఏఐ రూపొందించిన చాట్‌జిపిటి రాకతో ఏఐ టెక్నాలజీ దశ, దిశ పూర్తిగా మారిపోయింది. గూగుల్ వంటి దిగ్గజాలతో పాటు పలు సంస్థలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతలో తమ మార్కు చూపించడానికి ప్రయత్నిస్తూనే ఉన్నాయి. భారతీయ సాంకేతిక ప్రపంచాన్ని మరింత ముందుకు నడిపించేందుకు మైక్రోసాఫ్ట్‌తో ఇన్ఫోసిస్ జత కట్టింది. సంయుక్తంగా జెన్‌ఏఐ సొల్యూషన్లను అభివృద్ధి చేయడానికి ఇరు దిగ్గజాలూ సిద్ధమయ్యాయి. తద్వారా ఇన్ఫోసిస్ టోపాజ్, అజూర్ ఓపెన్‌ఏఐ సర్వీసెస్, అజూర్ కాగ్నిటివ్ సేవల అభివృద్ధికి రెండూ సహకరించుకోనున్నాయి. ఇరు కంపెనీలు తమ సొల్యూషన్స్‌తో ఎంటర్‌ప్రైజ్ ఫంక్షన్స్ మెరుగుపరచేందుకు కృత్రిమ మేధస్సు సామర్థ్యాలను ఓ చోట చేర్చనున్నాయి. ఇంటిగేటెడ్ సొల్యూషన్స్ డేటా, ఏఐ కలయికతో బిజినెస్ ఉత్పాదకత పెంచడానికి, ఆదాయ వృద్ధిలో కొత్త మార్గాల అన్వేషణకు నడుం బిగించినట్లు ప్రకటన విడుదల చేశాయి. మైక్రోసాఫ్ట్ సహకారంతో ఇన్ఫోసిస్ టోపాజ్ తన సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి, డిజిటల్ నుంచి ఏఐ సొల్యూషన్‌లకు మారడానికి ప్రయత్నిస్తోంది. ఇందు కోసం అజూర్ ఓపెన్‌ఏఐ సర్వీస్ మరియు అజూర్ కాగ్నిటివ్ సేవలను ఉపయోగించనుంది. ఈ తరహా ఇంటిగ్రేటెడ్ సొల్యూషన్‌లు కస్టమర్ల ఉత్పాదకసామర్థ్యాన్నిపెంచి, టర్న్-అరౌండ్ టైం ని తగ్గిస్తాయి. తద్వారా భవిష్యత్ కొత్త వ్యాపారాల్లో పెట్టుబడులకు ద్వారాలు తెరుస్తాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.